

## మున్సిపల్ ఎన్నికలు సమర్థవంతంగా నిర్వహించాలి

ఎన్నికల ప్రక్రియపై అధికారులకు పూర్తి అవగాహన కలిగి ఉండాలి

కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి బి. సత్యప్రసాద్

2వ పేజీలో...

జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త


# కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

శనివారం 07, ఫిబ్రవరి 2026 16 పేజీలు




# బీర్పూర్ జాతరకు.. పోటెత్తిన భక్త జనం

## కన్నుల పండుగగా శ్రీ బీర్పూర్ లక్ష్మీ నరసింహ స్వామి రథోత్సవం

రథంపై భక్తులకు దర్శనమిచ్చిన లక్ష్మీ నరసింహ స్వామి....

లక్ష్మీ నరసింహస్వామి నామస్మరణతో మార్మోగిన జాతర ప్రాంగణం...

రథోత్సవానికి ప్రత్యేక ఆకర్షణగా నరసింహ స్వామి వేషధారణ, గుస్సాడి నృత్యం

ప్రభాతవార్త, బీర్పూర్:

జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలంలోని అతిపెద్ద పుణ్యక్షేత్రం శ్రీ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు జరుగుతున్న వేళ స్వామి వారిని దర్శించుకోవడానికి శుక్రవారం రోజు భక్తులు తండోపతండాలుగా తరలివచ్చారు. స్వామివారిని దర్శించుకోవడానికి భక్తులు ఉదయం నుంచి అధిక సంఖ్యలో విచ్చేయడంతో ఆలయ పరిసరాలు, గుట్ట కింద పరిసరాలు భక్తులతో కిటకిటలాడాయి. ఉదయం నుండి స్వామివారి దర్శనార్థం వచ్చే భక్తులు మొక్కులు చెల్లిస్తూ గుట్ట కింద వంట వార్పు చేసుకుంటూ మొక్కులు తీర్చుకున్నారు. సాయంత్రం వేళలో స్వామివారి రథోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. లక్ష్మీ నరసింహ స్వామి వారి విగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహించి గుట్టపై నుండి ఊరేగింపుగా తీసుకొని వచ్చి రథంపై ఉంచి వేద పండితులు మంత్రోత్సవాల నడుమ స్వామివార్లను గ్రామస్తులతోపాటు జిల్లా నలుదిక్కుల నుండి వేలాది మంది వచ్చి మొక్కులు చెల్లించుకున్నారు.

2 లో..


# ప్రజా సంక్షేమమే.. లక్ష్యం



గెలిపించిన మరుక్షణమే వాగ్దానాలన్నిటిని అమలు చేస్తా..

52వ డివిజన్ కార్పొరేటర్ అభ్యర్థి గడ్డం రవీందర్(పతంగి రవి)

నిరుపేద కుటుంబంలో అమ్మాయి పెళ్లి కోసం 51,000 ఆర్థిక సహాయం

52 డివిజన్లో ఎన్ని గణేష్ మండపాలు ఉన్న అన్ని మండపాలకు 3 ఫీట్ల నుండి 15 ఫీట్ల వరకు గణేష్ విగ్రహా లు పంపిణీ

ఆర్థిక ఇబ్బందులతో చదువు కొనసాగించలేని విద్యార్థులకు రూ.21,000 మేర ఆర్థిక సహాయం

సాంస్కృతిక సంప్రదాయాలకు ప్రాధాన్యం

గోదావరిఖని ప్రభాతవార్త :

52 డివిజన్‌లో ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగుతున్న సేవా దృక్పథంతో గడ్డం రవీందర్


2 లో..



2 లో..

# అధికారులు బాధ్యతాయుతంగా ఎన్నికల విధులు నిర్వర్తించాలి

ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్

వేములవాడలో జోనల్ ఆఫీసర్స్, ఆర్ఓలు, ఏఆర్ఓలు, పీఓలు, ఏపీఓలకు శిక్షణ

వేములవాడ టౌన్ ప్రభాతవార్త

రాష్ట్ర ఎన్నికల సంఘం నియమావళికి అనుగుణంగా అధికారులు, సిబ్బంది బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ సూచించారు. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో వేములవాడ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జోనల్ ఆఫీసర్స్, ఆర్ఓలు, ఏఆర్ఓలు, పీఓలు, ఏపీఓలకు శిక్షణ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించగా, ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఇంచార్జ్ కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల నియమ, నిబంధనల స్పష్టమైన అవగాహన ఉండాలని, ఎస్ఈసీ కరదీపిక వెంట ఉండాలని సూచించారు.

# అదుపుతప్పి పారాఫీట్ వాల్‌ను డీకొట్టిన ఆర్టీసీ బస్సు

**15మందికి గాయాలు..**

**క్షతగాత్రులను వరంగల్ ఎంజిఎంకు తరలింపు..**

**కొందరికి జమ్మికుంటలో చికిత్స..**

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:**

ఆర్టీసీ డ్రైవర్ అతివేగం వల్ల హుజురాబాద్ డిపోకు చెందిన బస్సు హుజురాబాద్ నుండి జమ్మికుంటకు వస్తు ఫ్లైఓవర్ బ్రిడ్జి ఎక్కుతున్న తరుణంలో మధ్యాహ్నం 12.15ని॥ల ప్రాంతంలో అతివేగంగా వచ్చిన బస్సు ఎదురుగా వచ్చిన వాహానాన్ని తప్పించడం కోసం అదుపుచేసేందుకు ప్రయత్నించగా, ఎడుమవైపులో ఉన్న ఓవర్ బ్రిడ్జి పారాఫీట్ వాల్‌ను బస్సు డీకొట్టడంతో బస్సులో ప్రయాణిస్తున్న 41మంది ప్రయాణికుల్లో ఇద్దరికి కాళ్లు విరిగిపోగా, మరో 13మందికి స్వల్పంగా గాయాలు అయ్యాయి. కాలు, భుజం కంటె బొక్క విరిగిన వారిని 108వాహానంలో హుటాహుటిన వరంగల్ ఎంజిఎం ఆసుత్రికి తరలించగా, మరికొందరిని ఆ పక్కనే శ్రీరామ ఆసుపత్రికి తరలించగా, మరికొందరు ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లారు. గాయాలు అయిన వారిలో హుజురాబాద్‌కు చెందిన కాతం లక్ష్మి, హన్మకొండకు చెందిన కవిత, కాల్వశ్రీరాంపూర్‌కు చెందిన సరళ, ఎస్‌డి సమీర్ అహ్మద్, యం జ్యోతి, పలువురు శ్రీరామ ఆసుపత్రిలో చికిత్స చేసుకోగా, తీవ్రగాయాలైన వారు హుటాహుటిన వరంగల్‌కు పంపించారు. ఆర్టీసీ బస్సు పారాఫీట్ గోడను డీకొట్టడంతో బస్సులో ఉన్నవారు డోర్ తీసి దిగరాకుండా బస్సు ఇరుక్కుపోవడంతో రోడ్డున వెళ్లే అనేక మంది ప్రజలు బస్సు వద్దకు వచ్చి, ఇరువైపుల అద్దాలు పగులగొట్టి, ఒక్కొక్కరిని కిటికీలో నుండి బయటకు దించారు. దీనితో హుజురాబాద్-జమ్మికుంట రహదారిపై రెండు గంటల పాటు రాకపోకలు స్పందించిపోగా, వచ్చిపోయే వాహానాలను బ్రిడ్జి కిందివైపుగా మళ్లించారు. సంఘటన స్థలానికి హుటాహుటిన



జమ్మికుంట సిఐ రామకృష్ణ గౌడ్, ఎస్సై సతీష్ పోలీస్ సిబ్బంది సకాలంలో చేరుకున్నారు. క్షతగాత్రులకు వైద్యం అందించే పనిలో ఎక్కడిక్కడ నిమగ్నమైపోయారు. బస్సు ప్రమాదం జరిగిందన్న విషయం తెలుసుకున్న బాధిత కుటుంబాలు సుదూర ప్రాంతాల నుండి హుటాహుటిన ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రులకు తరలివచ్చారు. ఎక్కడ చూసిన జమ్మికుంటలో ప్రమాద వార్త పట్టణంలో విషాదాన్ని నింపింది.

**హుజురాబాద్ డిపో మేనేజర్ వివరణ..**

శుక్రవారం జమ్మికుంట ఫ్లైఓవర్ బ్రిడ్జిపై అదుపుతప్పి తమ సంస్థకు చెందిన బస్సు టిఎస్ 23జెడ్ 0002 నెంబర్‌గల మినిబస్సు డ్రైవర్ అతివేగంగా నడపడం బ్రిడ్జి ఎక్కే ముందు పెద్ద పెద్ద గుంతలు ఉండడం, ఎదురుగా వచ్చే వాహానాన్ని తప్పించడంలో వేగం అదుపుకాగా, పారాఫీట్ వాల్‌ను డీకొట్టడం జరిగిందన్నారు. అదృష్టవశాత్తు చిన్న చిన్న గాయాలతో ప్రయాణికులు బయటపడ్డారని, ఎలాంటి ప్రాణనష్టం జరగలేదని డిఎం రవీంద్రనాథ్ ప్రభాతవార్తకు తెలిపారు. డ్రైవర్ పి రాజమౌలి ముందుగానే వేగం తగ్గించుకుంటే బాగుండేదని, ఇలాంటి సంఘటన జరగడం దురదృష్టకరమన్నారు. సంఘటనలో గాయపడిన వారికి ఎవిధమైన చికిత్స అందించడానికి ఆర్టీసీ సంస్థ సిద్దంగా ఉందని డిఎం వెల్లడించారు.

# ఆశీర్వదించండి.. వార్డును అత్యంత అభివృద్ధి చేస్తా

**-సమస్యలు లేని వార్డుగా నిలుపుతా**

**-23వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి వెలమల సౌజన్య రెడ్డి నిఖిల్ రెడ్డి**

**జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:**

23 వ వార్డు కౌన్సిలర్ గా గెలిపిస్తే వార్డును అత్యంత ఆదర్శవంతంగా అభివృద్ధి చేస్తానని 23 వార్డ్ కౌన్సిలర్ అభ్యర్థి వెలమల సౌజన్య రెడ్డి ని ఖిల్ రెడ్డి పేర్కొన్నారుపట్టణంలోని 23వ వార్డు అభ్యర్థి వెలమల సౌజన్య రెడ్డి నిఖిల్ రెడ్డి ల కోసం కాంగ్రెస్ సీనియర్ నేత,మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి శుక్రవారం పట్టణంలోని ,23వ వార్డులలో మజీద్ వద్ద జరిగిన ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దశాబ్దాలుగా పార్టీని నమ్ముకున్న వారికి టికెట్ల కేటాయింపులో తీవ్ర అన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు.గత 20 ఏళ్లుగా కాంగ్రెస్ జెండా మోస్తూ పార్టీని నమ్ముకున్న వారికి టికెట్ నిరాకరించడంపై జీవన్ రెడ్డి తీవ్రంగా స్పందించారు. ,పార్టీతో సంబంధం లేని వారికి ప్రాధాన్యత ఇచ్చారని ఆయన ఆరోపించారు.ఈ అన్యాయాన్ని ఓటర్లు గమనించాలని, ప్రజాస్వామ్యబద్ధంగా బుద్ధి చెప్పాలని కోరారు.ఈ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థులుగా బరిలో ఉన్న వారిని గెలిపించాలని కోరారు 23వ వార్డులో



ఆపిల్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.,సౌజన్య నిఖిల్ రెడ్డిలను భారీ మెజారిటీతో గెలిపించడం ద్వారా నిబద్ధత గల కార్యకర్తలకు న్యాయం చేయాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు.సౌజన్య నిఖిల్ రెడ్డి మాట్లాడుతూ 23 వ వార్డులో రోడ్లు డ్రైనేజీ మంచినీరు విద్యుత్తు తదితర సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానని, అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం అందించే సంక్షేమ ఫలాలు అందిస్తానని వార్డు అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని పేర్కొన్నారు.ప్రచారంలో పలువురు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొని జీవన్ రెడ్డికి మద్దతు పలికారు.

# జగిత్యాల అభివృద్ధి బీజేపీతోనే సాధ్యం

**బిజెపి అభ్యర్థుల గెలుపు కోసం విస్తృత ప్రచారం**

**బీజేపీ నాయకులు భోగ శ్రావణి ప్రవీణ్, కొండా లక్ష్మణ్**

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**

రాష్ట్రంలో అభివృద్ధి పూర్తిగా కుంటుపడిందని, కేవలం కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం అందిస్తున్న నిధులతోనే పట్టణాలు అభివృద్ధి చెందుతున్నాయని బీజేపీ నాయకుడు కొండా లక్ష్మణ్ పేర్కొన్నారు. జగిత్యాల మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం ఆయన పట్టణంలోని 48 వార్డు అభ్యర్థి కొండ అరుణ లక్ష్మణ్,1 వార్డ్ అభ్యర్థి పుప్పాల రాజేష్,12 వార్డ్ అభ్యర్థి గడ్డల లక్ష్మీ హరి కృష్ణ, 20 వార్డ్ అభ్యర్థి జున్ను సంతోష్,27 వార్డ్ అభ్యర్థి చిట్యాల మానస,28 వార్డ్ అభ్యర్థి కొక్కుల అరుణ బిజెపి అభ్యర్థుల తరఫున వార్డులలో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో కొండా లక్ష్మణ్ మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల అభివృద్ధిని పూర్తిగా విస్మరించిందని ఆయన ఆరోపించారు. రాష్ట్రం ఒక్క రూపాయి నిధులు ఖర్చు చేయడం లేదు. ఏమైనా అంతో ఇంతో అభివృద్ధి జరుగుతుందంటే అది కేంద్రం ఇస్తున్న నిధుల వల్లే అన్నారు.జగిత్యాలను అభివృద్ధి పథంలో తీసుకెళ్లాలంటే బీజేపీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలి అని ఓటర్లను కోరారు.తమ అభ్యర్థులు ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉండి వార్డు సమస్యలను పరిష్కరిస్తారని హామీ ఇచ్చారు.బీజేపీ మహిళా పక్షపాతి అని కొండా



లక్ష్మణ్ పేర్కొన్నారు. జగిత్యాలలోని 50 వార్డుల్లో 29 వార్డులను బీజేపీ మహిళలకే కేటాయించిందని గుర్తు చేశారు. బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు భోగ శ్రావణి ప్రవీణ్ మాట్లాడుతూ మహిళా అభ్యర్థుల గెలుపు కోసం మహిళలందరూ కమలం గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించాలని పిలుపునిచ్చారు.వార్డుల అభివృద్ధి,నిరంతర అందుబాటు అనే నినాదంతో బీజేపీ ముందుకు వెళ్తోందని,ఈ నెల 11న జరిగే పోలింగ్‌లో ఓటర్లు ఆలోచించి నిర్ణయం తీసుకోనీ బిజెపికి ఓటేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ అభ్యర్థులు, నాయకులు,పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

# ఆలయ దొంగతనం కేసులో దంపతుల అరెస్ట్ -సొత్తు రికవరీ

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**

జగిత్యాల పట్టణ పరిధిలోని ధరూర్ క్యాంప్‌లో గల కోదండ రామాలయంలో జరిగిన చోరీ కేసును పోలీసులు ఛేదించారు.ఈ నేరానికి పాల్పడిన భార్యాభర్తలను అరెస్ట్ చేసి, వారి వద్ద నుండి దొంగిలించిన బంగారు, వెండి ఆభరణాలతో పాటు నగదును స్వాధీనం చేసుకున్నట్లు జగిత్యాల డీఎస్పీ రఘు చందర్ వెల్లడించారు. వివరాలు ఇలా ఉన్నాయిఈ నెల 3వ తేదీ అర్ధరాత్రి సమయంలో దుండగులు ఆలయ తాళాలు పగలగొట్టి లోపలికి ప్రవేశించి దేవుడికి సంబంధించిన బంగారు,వెండి ఆభరణాలతో పాటు హుండీలోని నగదును ఎత్తుకెళ్లారు.ఆలయ పూజారి సముద్రాల జగన్మోహన్ చారి ఫిర్యాదు తో పట్టణ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి ఎస్సై ఎం. సుప్రియ నేతృత్వంలోని ప్రత్యేక బృందం నిందితుల కోసం గాలింపు చేపట్టగా,శుక్రవారం జగిత్యాలకరీంనగర్ రోడ్డులోని రిజిస్ట్రేషన్ కార్యాలయం సమీపంలో పోలీసులు పెట్రోలింగ్ నిర్వహిస్తున్న సమయంలో అనుమానాస్పదంగా తిరుగుతున్న ధరూర్ క్యాంప్‌కు చెందిన వడ్లూరి నాగరాజు అతని భార్య వడ్లూరి రజితని అదుపులోకి తీసుకొని విచారించగా ఆలయంలో చోరీ చేసింది తామేనని అంగీకరించడంతో పోలీసులు వారిని అరెస్ట్ చేశారు.నిందితుల వద్ద నుండి దొంగిలించిన బంగారు,వెండి ఆభరణాలు 4,357 నగదును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.ఈ సందర్భంగా డిఎస్పి రఘు చందర్ మాట్లాడుతూ ప్రజల ఆస్తులకు భద్రత కల్పించడమే పోలీసుల ప్రాధాన్యత అని నేరాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.స్థానికంగా ఎవరైనా అనుమానాస్పదంగా కనిపిస్తే వెంటనే 100 నంబర్‌కు లేదా సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని ఆయన ప్రజలను కోరారు.

# ధరూర్‌లో వృద్ధురాలు ఆత్మహత్య

**జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:**

జగిత్యాల మండలం రూరల్ ధరూర్ గ్రామంలో ఒగులాపురం లింగమ్మ 60 అనే వృద్ధురాలు ఆత్మహత్య చేసుకుని మరణించింది. వివరాలు ఇలా ఉన్నాయి ధరూర్ గ్రామానికి చెందిన ఒగులాపురం లక్ష్మి ్మ రాజం భార్య అయిన లింగమ్మ, గత కొన్ని నెలలుగా అనారోగ్య సమస్యతో పాటు వయోభారం వలన సరిగ్గా నడవలేక జీవితంపై విరక్తి చెంది తన ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఫ్యానుకు ఉరి వేసుకొని మరణించగా గమనించిన కుటుంబ సభ్యులు పోలీసులకు సమాచారం అందించారు. మృతురాలి మనవడు ఓబులాపురం రఘు ఇచ్చిన ఫిర్యాదు తో జగిత్యాల రూరల్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించినట్లు తెలిపారు.

# ఆదరించండి ..అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తా

**40వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి**

**అడువాల జ్యోతి లక్ష్మణ్ విస్తృత ప్రచారం**

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**

జగిత్యాల మున్సిపల్ ఎన్నికల సమరంలో భాగంగా పట్టణంలోని 40వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి అడువాల జ్యోతి లక్ష్మణ్ శుక్రవారం తన ప్రచారాన్ని వేగవంతం చేశారు. వార్డులోని పలు కాలనీల్లో ఇంటింటికీ తిరుగుతూ,తనకు మద్దతుగా ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ప్రచారంలో భాగంగా ఆమె స్థానికులతో ముఖాముఖి చర్చించారు. వార్డులో డ్రైనేజీ, రోడ్ల సమస్యలు,. నీటి సమస్యలు ఎలాంటి సమస్యలు ఉన్న వెంటనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు వార్డు ప్రజలందరూ పూర్తి మద్దతు ఇచ్చి హస్తం గుర్తుకు ఓటు వేసి తను గెలిపించాల్సిందిగా కోరారు.తాను గెలుపొందిన వెంటనే వార్డును ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానని, ప్రజా సమస్యల పరిష్కారమే తన ప్రథమ ప్రాధాన్యత అని హామీ ఇచ్చారు.గతంలో మున్సిపల్ చైర్మన్‌గా సేవలందించిన అనుభవం తనకు ఉందని, వార్డు అభివృద్ధికి నిధులు తీసుకురావడంలోనూ, పాలనలోనూ తనకంటూ ప్రత్యేక గుర్తింపు ఉందని ఆమె గుర్తు చేశారు.కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికీ చేరాలంటే తనను గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని జ్యోతి లక్ష్మణ్‌కు మద్దతు తెలిపారు.



## 28 ఏళ్ల ప్రవాస కష్టం.. కడతేరని కలల మధ్య మల్లేష్ అంతిమ ప్రయాణం

భీమారం, ప్రభాతవార్త:



ఎన్నో కలలతో సముద్రాలు దాటాడు. కన్నవారిని, కట్టుకున్న భార్యను, పసిపిల్లలను వదిలి.. తన వారి భవిష్యత్తు బాగుండాలని ఎడారి దేశంలో చెమటోడ్చాడు. తన ఆయుష్షులో సగానికి పైగా కాలాన్ని పరాయి గడ్డపైనే గడిపిన ఆ తండ్రి, చివరకు తన సొంత గూటికి ప్రాణం లేని దేహంగా తిరిగివచ్చాడు. 28 ఏళ్ల సుదీర్ఘ ప్రవాస జీవితం.. కన్నీటి వీడ్కోలుతో ముగిసింది. భీమారం మండలంలోని మన్నెగూడెం గ్రామానికి చెందిన హన్మాండ్ల మల్లేష్ (59) జీవనోపాధి కోసం దాదాపు మూడు దశాబ్దాల క్రితం బెహ్రెయిన్ వెళ్లారు. తన కష్టాన్ని నమ్ముకుని, అక్కడే ఉంటూ కుటుంబాన్ని పోషించారు. మరికొద్ది రోజుల్లో క్షేమంగా ఇంటికి తిరిగి వస్తాడనుకున్న తరుణంలో, ఫిబ్రవరి 1న ఆయన అకాల మరణం చెందారు. ఆ వార్త విన్న కుటుంబ సభ్యులు ఒక్కసారిగా కుప్పకూలిపోయారు. మల్లేష్ భౌతిక కాయం శుక్రవారం స్వగ్రామమైన మన్నెగూడెం చేరుకుంది. సుదీర్ఘ కాలం తర్వాత ఇంటికి తిరిగివచ్చిన మల్లేష్‌ను చూసి భార్య రాజమణి, కుమారుడు దీక్సిత్, కుమార్తె తేజల్ గుండెలవిసేలా రోధించారు. గత 28 ఏళ్లుగా కుటుంబం కోసం పడరాని పాట్లు పడ్డ మల్లేష్ అంతిమ యాత్ర శుక్రవారం సాయంత్రం అత్యంత విషాదకరంగా సాగింది. గ్రామ ప్రజల అశ్రునయనాల మధ్య ఆయన అంత్యక్రియలు నిర్వహించారు. ఒక శ్రామికుడి నిరంతర పోరాటం ఇలా అర్ధాంతరంగా ముగిసిపోవడంతో మన్నెగూడెం గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. మల్లేష్ గారి ఆత్మకు శాంతి కలగాలని కుటుంబ సభ్యులు, గ్రామస్తులు కోరుతున్నారు.

## యువత ఆరోగ్యంతోనే దేశానికి సంపూర్ణ బలం

మల్యాల/ ప్రభాతవార్త



గ్రామీణ ప్రాంతాలలో యువత చెడు వ్యసనాలకు అలవాటు పడకుండా, క్రీడలపై దృష్టి సారించాలని, యువత ఆరోగ్య వంతమైన జీవితంతోనే దేశానికి సంపూర్ణమైన బలం లభిస్తుందని నూక పల్లి గ్రామ సర్పంచ్, మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు చెవుల మద్ది శ్రీనివాస్ అన్నారు, స్వామి వివేకానంద, నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతుల పురస్కరించుకొని ఏబీవీపీ ఆధ్వర్యంలో ఆటల పోటీలను ప్రారంభించారు, యువత మాదక ద్రవ్యాలకు గంజాయికి అలవాటు కావద్దని, ఆటలకు అలవాటై రోజు రెండు గంటలు మైదానంలో గడిపితే విద్యార్థులు మానసిక దృఢత్వంతో ఆరోగ్యం ఉంటే దేశమంతా సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటుందన్నారు, ఏబీవీపీ రాష్ట్ర కార్య సమితి సభ్యులు మల్యాల రాకేష్, 16 వార్డు సభ్యురాలు గాండ్ల జ్యోతి, ప్రతిభ స్కూల్ అధినేత అమీర్ పాల్గొన్నారు,

## పశు వైద్య శిబిరాన్ని వినియోగించుకోవాలి.

### సర్పంచ్ ప్రభాకర్

ఓదెల, ప్రభాతవార్త:



ఓదెల మండలంలోని నాంసానిపల్లి గ్రామంలో సర్పంచ్ గంగిశెట్టి ప్రభాకర్ ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ క్యాంప్ జాతీయ పశు వైద్య శిబిరాన్ని ప్రారంభించినారు ఈ సందర్భంగా గ్రామంలో పశువులకు చూడి పరీక్షలు చేసి అలాగే దూడలకు నట్టల నివారణ మందులు, మినరల్ మిక్చర్ ప్యాకెట్లు ఉచితంగా పంపిణీ చేశారు అనంతరం సర్పంచ్ ప్రభాకర్ మాట్లాడుతూ పాడి గేదెలు ఉన్న రైతులు అందరూ వాటికి చికిత్సలు చేయించి నట్టల నివారణ మందులు ఉచితంగా అందజేశారు ఈ క్యాంపును పాడి గేద రైతులు అందరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో డాక్టర్ కవిత ప్రొఫెసర్ వెటర్నరీ సైన్స్ కాలేజ్, రాజేంద్రనగర్ ఓదెలమండల పశు వైద్యాధికారి టి మల్లేశం సర్పంచ్ గంగిశెట్టి ప్రభాకర్ ఉప సర్పంచ్ లావణ్య శ్రీకాంత్ పంచాయతీ కార్యదర్శి జి.శంకర్ తోపాటు పాలకవర్గ సభ్యులు పశు వైద్య సిబ్బంది అగ్నివేష్ నాగరాజ్ గోపాలమిత్ర శ్రీపతి మహేష్ నక్క శ్రీనివాస్,పాడి రైతులు పాల్గొన్నారు

## కిచెన్ గార్డెన్ నుండి మధ్యాహ్నం భోజనంకు కూరగాయలు

### పీ.ఎం.శ్రీ బీర్పూర్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు

బీర్ పూర్ ప్రభాత వార్త.




జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలం లో గురువారం రోజున పిఎం శ్రీ ఎంపీపీ ఎస్ బీర్పూర్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా విధులను నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత జూపాక సుదర్శన్ ఆధ్వర్యంలో పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన సేంద్రియ ఎరువుల ద్వారా ఏర్పాటు చేసిన కిచెన్ గార్డెన్ లో వివిధ రకాల కూరగాయలను పండిస్తున్నారు టమాటాలు ,వంకాయలు, పాలకూర,మిర్చి ,కాలిఫ్లవర్ , క్యాబేజీ,కొత్తిమీర, మెంతి, ఉల్లి గడ్డ,ఎల్లి ఆకులు , కరివేపాకు ,బంగాళదుంప ,సొరకాయలు ,బీరకాయలు , తోటకూర, గోంగూర పంటలు పండిస్తున్నారు,ఈరోజు... మధ్యాహ్న భోజనం కు టమాటలు వంకాయలు ,కాలిఫ్లవర్, కొత్తిమీర మెంతి , మిర్చి,తాజా తాజా కూరగాయలను మంట సిబ్బందికి అందజేసినట్టు తెలిపారు. విద్యార్థులు ఆరోగ్యంగా ఉండడానికి తాజా ఆకు కూరలు ,,కూరగాయలను వారి పాఠశాల నుండి ప్రతిరోజు మధ్యాహ్న భోజనముకు రుచికరమైన పౌష్టికాహారం ఇస్తున్నామని హెచ్ఎం తెలిపారు. పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా విద్యార్థులకు వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని అలాగే చురుకుగా ఉండడంతోపాటు చదవడంలో జ్ఞాపకశక్తి పెంపొందుతుందని తెలిపారు.ఈ.వీ.ఎస్ పరిసరాల విజ్ఞానం పాఠ్యాంశంలోని ఆహారం ఆరోగ్యం, వివిధ రకాల కూరగాయలు, పండ్లు, పౌష్టికాహారం గూర్చి విద్యార్థులు కిచెన్ గార్డెన్లోని కూరగాయలను ప్రత్యక్షంగా పరిశీలించి పంటల గురించి నేర్చుకుంటున్నారు అని ప్రధానోపాధ్యాయులు సుదర్శన్ తెలిపారు.ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్పర్సన్ సముద్రాల శ్రీలత, జడ్పిహెచ్ఎస్ బీర్పూర్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు చెరుకు శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యాయులు మ్యాన రమాదేవి, బోగ నాగరాణి, గంగిపల్లి మోనిక, మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## పోస్టల్ బ్యాలెట్ ను ఉద్యోగులు వినియోగించుకోవాలి

**జిల్లా ఎన్నికల అధికారి , జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జిల్లాలోని ఐదు మునిసిపాలిటీ లకి సంబంధించి 2వ సాధారణ మునిసిపల్ ఎన్నికలు-2026 నేపథ్యంలో, ఈనెల 11 న ఎన్నికలు నిర్వహించనున్నట్లు తెలియజేయడమైనది.ఈ ఎన్నికల నిర్వహణ నిమిత్తం ఎన్నికల విధులు నిర్వర్తిస్తున్న ఐదు మున్సిపాలిటీల పరిధిలోని ఉద్యోగులకు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వినియోగించుకునే అవకాశం కల్పించబడినది.అందుకు సంబంధించితేదీ: 08.02.2026 ఆదివారం రోజుఉదయం 10.30 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు సంబంధిత 5 మున్సిపాలిటీల పరిధిలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్ నందు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును వినియోగించుకోవచ్చని తెలియజేయడమైనది.పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకునే ఉద్యోగులు తప్పనిసరిగాతమకు సంబంధించిన డ్యూటీ ఉత్తర్వుల ప్రతిని,గుర్తింపు కార్డు (ఐ డి కార్డు)తో పాటు హాజరుకావలసి ఉంటుందని తెలియజేయడమైనది.ఈ అవకాశాన్ని అర్హులైన ఉద్యోగులందరూ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి మరియు జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ తెలిపారు






## కోరుట్లలో ఫ్లాగ్ మార్చ్

కోరుట్ల, ప్రభాతవార్త :



కోరుట్ల పట్టణంలో రాబోయే మున్సిపాలిటీ ఎలక్షన్స్ ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని ఉద్దేశంతో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపిఎస్ ఆదేశాల మేరకు, మెట్పల్లి డి.ఎస్.పి అడ్డూరి రాములు ఆధ్వర్యంలో శుక్రవారం కోరుట్ల పట్టణ పరిధిలోని పలు వార్డులలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. రాబోయే ఎలక్షన్స్ ని దృష్టిలో ఉంచుకొని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మరియు సామాన్య ప్రజలను ఎలాంటి ప్రలోభాలకి గురి చేయకుండా, ప్రతి పౌరుడు స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోవాలనే ఉద్దేశంతో, ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరగాలని కోరుకుంటూ ఈ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల సిఐ బి. సురేష్ బాబు, మెట్పల్లి సిఐ అనిల్ కుమార్, కోరుట్ల ఎస్సై ఎం. చిరంజీవి, ఎస్ఐ రామచంద్రం, మేడిపల్లి ఎస్ఐ శ్రీధర్ రెడ్డి, కథలాపూర్ ఎస్ఐ రవికుమార్, మెట్పల్లి ఎస్సై కిరణ్ కుమార్, మల్లాపూర్ ఎస్ఐ అనిల్, ఇబ్రహీంపట్నం ఎస్ఐ నవీన్, సబ్ డివిజనల్ ఫోర్స్ సుమారు 70 మంది పోలీసులు పాల్గొన్నారు.

## ఎల్ఓసి మంజూరు చేయించిన ప్రభుత్వ విప్

మేడిపల్లి, ప్రభాతవార్త :

మండలం కట్లకుంటలోని గ్రామానికి చెందిన బుయ్య అజయ్ కి అనారోగ్య సమస్యల వలన అత్యవసర చికిత్స అవసరం ఉన్నదని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ స్పందించి నిమ్స్ ఆసుపత్రిలోని వైద్య సిబ్బందితో చర్చలు జరిపి ప్రత్యేకమైన చికిత్స అందించవలసిందిగా ఆదేశిస్తూ, ప్రభుత్వం నుండి 1 లక్ష 50 వేల ఆర్థిక సహాయంగా వెంటనే వైద్య ఖర్చులకు డబ్బులను మంజూరు చేపించారు. కాగ ఎల్ఓసి మంజూరు చేపించడం పట్ల బాధిత కుటుంబ సభ్యుల హర్షం వ్యక్తం చేస్తున్నారు. దీనికి సహకరించిన కట్ల కుంట గ్రామ కాంగ్రెస్ నాయకులకు బాధిత కుటుంబ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు

## సీఎం కప్ పోటీలలో ద్వితీయ స్థానం సాధించిన మల్యాల బాలుర జట్టు

మల్యాల/ ప్రభాతవార్త

చొప్పదండి నియోజకవర్గం స్థాయి సీఎం కప్ ఆటల పోటీలను శుక్రవారం చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ప్రారంభించారు, ఈ పోటీలలో మల్యాల మండలం కు చెందిన ఖో ఖో జట్టు ద్వితీయ స్థానం సాధించింది, ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యం విద్యార్థులను అభినందించి జిల్లా స్థాయిలో జరిగే పోటీలలో కూడా ప్రతిభ కనబరచాలని ప్రోత్సహించారు, మండల జట్టు ద్వితీయ స్థానం సాధించడం పట్ల మండలానికి చెందిన ఎంఈఓ జయసింహారావు, ఎంపీడీవో స్వాతి, పి ఈ టి లు విశ్వప్రసాద్, బాబా లక్ష్మి ..., గంగాసాగర్ శేఖర్ ,రమేష్, అనిల్, శ్రీకాంత్ లను కూడా ఎమ్మెల్యే అభినందించారు,



# చేతి గుర్తును దొంగలు ఎత్తుక పోయింండ్రు

## కంటతడి పెట్టిన మాజీ మంత్రి జీవన్ రెడ్డి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:





నా చేతిని దొంగలు ఎత్తుకపోయినారని మాజీ మంత్రి జీవన్ రెడ్డి ప్రచారంలో కంటతడి తడిపెట్టారుజగిత్యాల పట్టణంలో శుక్రవారం అంగడి బజార్, మార్కండేయ దేవాలయం , అశోక్ నగర్ జంబిగె మహాలక్ష్మి నగర్ , చిలుకవాడ తదితర ప్రాంతాలలో తన మద్దతుదారులు స్వతంత్ర అభ్యర్థులుగా నామినేషన్ వేయడంతో వారిని బలపరిచి గెలిపించాలని కోరుతూ మాజీ మంత్రి జీవన్ రెడ్డి ప్రచారం చేశారు.. ప్రచారంలో ఆయన ఓటర్లను ఓట్లు అభ్యర్థిస్తూ, భావోద్వేగానికి లోనై కంటతడి పెట్టడం చూసి అక్కడున్న వారు కూడా కంటతడి పెట్టుకున్నారు.. ఒకప్పుడు అసెంబ్లీ టైగర్ గా పేరుగాంచిన జీవన్ రెడ్డి అలా కంటతడి పెట్టుకోవడం అక్కడ ఉన్న వారి అందరి హృదయాలను కలచివేసింది..ఫిబ్రవరి 11వ తేదీన జరగనున్న మున్సిపల్ ఎన్నికలలో మాజీ మంత్రి కాంగ్రెస్ సీనియర్ నాయకులు జీవన్ రెడ్డి ప్రచారం చేస్తూ కంటతడి పెట్టారు..గతంలో కెసిఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడే 70 కోట్లు మంజూరు చేయించా అన్నాడు.జగిత్యాల మున్సిపాలిటీ పై మన జెండా ఎగరవేస్తాం..ఆ తర్వాత యావర్ రోడ్ లో ఉన్న అక్రమాలను తొలగింపజేస్తా.. నేను చేసిన పాపం ఏంటి..?నా గొంతు కోయాలంటే ముందు నా భుజాలు తెగ నరకాలి అని నా కోసం పని చేసిన వారికి టిక్కెట్ ఇవ్వలేదు...రాహుల్ గాంధీ అన్నారు చట్టసభకు ఎవరు ఏ పార్టీ నుండి ఎన్నికైతే అదే పార్టీలో ఉండాలి అని..గత అసెంబ్లీ ఎన్నికల్లో ప్రచారంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పార్టీ మారిన వాళ్లను రాళ్లతో కొట్టాలి అన్నారు.రేవంత్ రెడ్డి అన్నట్టు మనం రాళ్లతో కాకుండా ....ఓటుతో కొడదాం ....అంటూ భావోద్వేగానికి లోనై కంటతడి పెట్టిన జీవన్ రెడ్డిని చూసి అక్కడున్న ప్రజలు కూడా కంటతడి పెట్టుకోవడం అందరిని కలిసివేసింది..

# పెద్దపల్లి పట్టణ అభివృద్ధికి కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించండి

## ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావుపిలుపు

పెద్దపల్లి, ప్రభాతవార్త:



మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో పెద్దపల్లి పట్టణంలో కాంగ్రెస్ పార్టీ ప్రచారం జోరుగా సాగుతోంది. ఇందులో భాగంగా పట్టణంలోని 13, 14, 15, 16, 17, 18, 32, 33, 34, 35 మరియు 36వ వార్డుల్లో శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు పర్యటించి కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపు కోసం ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కోట్ల రూపాయల నిధులతో పెద్దపల్లి పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దుతున్నామని, గత పాలకులు అభివృద్ధి విషయంలో తీవ్ర నిర్లక్ష్యం వహించారని విమర్శించారు. ఫిబ్రవరి 11న జరగబోయే ఎన్నికల్లో అధికార పార్టీ అభ్యర్థులనే కౌన్సిలర్లుగా గెలిపిస్తేనే మరింత అభివృద్ధి సాధ్యమవుతుందని ఆయన స్పష్టం చేశారు.నియోజకవర్గంలో ఇప్పటికే రూ. 77.50 కోట్లతో వివిధ అభివృద్ధి పనులు చేపట్టామని, ఇందులో భాగంగా సీసీ రోడ్లు, మురికి కాలువలు, ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ఆధునీకరణ మరియు ఇండోర్ స్టేడియం నిర్మాణం వంటి పనులు వేగంగా జరుగుతున్నాయని వివరించారు. ప్రజల దాహార్తిని తీర్చేందుకు కొత్త వాటర్ ట్యాంకులు నిర్మిస్తున్నామని, అలాగే ఆసుపత్రి ఆధునీకరణ ద్వారా మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, గృహజ్యోతి కింద ఉచిత విద్యుత్, రైతు రుణమాఫీ మరియు ఇందిరమ్మ ఇళ్ల వంటి సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి చేరుతున్నాయని పేర్కొన్నారు. గత ప్రభుత్వ దోపిడీలను ప్రజలు గమనిస్తున్నారని, రాబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్ మరియు బిజెపి పార్టీలకు ఓట్ల రూపంలో బుద్ధి చెబుతారని ధీమా వ్యక్తం చేశారు. పెద్దపల్లి పట్టణాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన ఓటర్లను అభ్యర్థించారు.

# ఐటీ శాఖ మంత్రివర్యులను కలిసిన తుంగూరు గ్రామ సర్పంచ్

## అధికారులను కలుస్తున్న సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు రాజగోపాల్ రావు

బీర్ పూర్ ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండలం సర్పంచుల ఫోరం అధ్యక్షుడు తుంగూరు గ్రామ సర్పంచ్ రాజగోపాల్ రావు మండలం గ్రామ అభివృద్ధి ధ్యేయంగా తెలంగాణ రాష్ట్ర మంత్రులను అధికారులను కలుస్తున్నారు. అభివృద్ధి పనుల్లో భాగంగా గురువారం రోజున రాష్ట్ర ఐటీ శాఖ మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు గారిని మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించినట్టు తెలిపారు. నూతనంగా ఎన్నికైన సర్పంచ్ రాజగోపాల్రావును ఐటీ మంత్రివర్యులు శాలువాతో సన్మానించి బీర్ పూర్ మండలాన్ని గ్రామాల్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్లాలని శుభాకాంక్షలు తెలియజేసినట్టు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ రాజగోపాల్ రావు మండల అభివృద్ధికి తుంగూరు గ్రామ అభివృద్ధికి సహాయ సహకారాలు అందించాలని కోరగా ఐటీ మంత్రివర్యులు సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. అభివృద్ధి పనుల నిమిత్తం బీర్పూర్ మండలానికి ఐటీ మంత్రివర్యులు శ్రీధర్ బాబు ని ఆహ్వానించినట్టు తెలిపారు. ఆహ్వానాన్ని మన్నించిన మంత్రివర్యులు శ్రీధర్ బాబు సానుకూలంగా స్పందించి తప్పకుండా వస్తాను అని హామీ ఇచ్చినట్టు తెలిపారు. అంతేకాకుండా బీర్పూర్ మండలంలో అభివృద్ధి పనులకు గ్రామాలలో టెక్నాలజీ పరంగా అభివృద్ధి చెందడానికి అవస రమైన సహాయ సహకారాలను ప్రభుత్వం తరఫున అందిం చడానికి నిధుల మంజూరు చేయడానికి ఎల్లప్పుడూ తన అండ దండాలు రాజగోపాల్ రావుకు బీర్పూర్ మండలానికి ఉంటాయని హామీ ఇచ్చినట్టు తెలిపారు. సర్పంచ్ గా ప్రమాణ స్వీకారం చేసిన అతి తక్కువ సమయంలోనే గ్రామ అభివృద్ధి ధ్యేయంగా అభివృద్ధి పనుల నిమిత్తం వివిధ శాఖల మంత్రులను కలుస్తూ గ్రామాన్ని ఏ విధంగా అభివృద్ధి చేయాలని నిరంతరం ఆలోచిస్తూ అహర్నిశలు కృషి చేస్తున్న రాజగోపాల్ రావు కృషిని చూసి గ్రామస్తులు మండల ప్రజలు యువకులు అభినందించారు. సర్పంచ్ గా ప్రమాణ స్వీకారం చేసిన అతి తక్కువ సమయంలో అభివృద్ధి పనులకు ప్రాధాన్యం ఇస్తూ ఇంత స్పీడుగా పనులకు శంకుస్థాపన చేస్తూ ఇంకా ఇంకా అభివృద్ధి పనులను ప్రారంభించాలని ఆలోచనతో ఉన్న రాజగోపాల్ రావు మండలంలో ఉన్న సర్పంచ్ లందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారని ప్రజలు యువకులు తెలుపుతున్నారు.

# ముత్తారం మండలంలో ఉచిత పశువైద్య శిబిరం

ముత్తారం, ప్రభాతవార్త:



ముత్తారం మండలంలోని సీతంపేట, ఖమ్మంపల్లి గ్రామాల్లో శుక్రవారం ఉచిత పశువైద్య శిబిరం నిర్వహించారు. హైదరాబాద్‌లోని పి.వి. నరసింహారావు తెలంగాణ పశువైద్య విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో జిల్లా పశువైద్య, పశుసంవర్ధక శాఖ సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టాయి. జాతీయ సేవా పథకం (ఎనఎసఎస్) 7 రోజుల ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా ఈ శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హైదరాబాద్ పశువైద్య కళాశాల డాక్టర్ అరుణ కుమారి పాల్గొన్నారు. డాక్టర్ జ్యోతి, డాక్టర్ సుమన్, డాక్టర్ యశస్విని, అధ్యాపక బృందం, పీజీ, యూజీ విద్యార్థులు, సహాయక సిబ్బంది ఈ శిబిరంలో భాగంగా జబ్బు పడిన పశువులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. పశువులకు చూడి పరీక్షలు, గర్భకోశ వ్యాధులకు చికిత్స అందించడంతో పాటు దూడలు, గొర్రెలు, మేకలకు నట్టల నివారణ మందులను వేశారు. ఈ సందర్భంగా పాడి రైతులకు పశుపోషణ, పశుగ్రాసం సాగుపై ప్రత్యేక అవగాహన కల్పించి, అవసరమైన పశువులకు శస్త్రచికిత్సలు కూడా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీతంపేట సర్పంచ్ ఇండ్ల కృష్ణవేణి సదానందం, ఖమ్మంపల్లి సర్పంచ్ నక్క రాజేశ్వరి, ఉప సర్పంచ్‌లు ఇందారపు నవీన్, తిరుమారి సతీష్, వార్డు మెంబర్ వేల్పుల మనెమ్మ, యాదవ సంఘం అధ్యక్షులు వేల్పుల శ్రీశైలం, గోపాలమిత్రలు సారయ్య, సుధాకర్, రాములు, పశుమిత్రలు రాజేశ్వరి, కవిత, పశువైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా

మంథని ప్రభాతవార్త:



మంథని పట్టణానికి చెందిన సీనియర్ బీఆర్ఎస్ నాయకుడు దహగం రాజ లింగయ్య(లింగన్న) శుక్రవారం పార్టీకి రాజీనామా చేశారు. వ్యక్తిగత కారణాలతో పార్టీకి రాజీనామా చేసినట్లు ఆయన తెలిపారు.

# ద్విచక్ర వాహనం పై నుండి పడి మహిళ మృతి

మంథని ప్రభాతవార్త:

ద్విచక్ర వాహనంపై తన భర్తతో కలిసి వెళ్తున్న ఓ మహిళ స్పీడ్ బ్రేకర్ రావడంతో వాహనంపై నుండి మహిళ కిందపడి అక్కడికక్కడే మరణించిన సంఘటన శుక్రవారం సాయంత్రం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే మంథని పట్టణానికి చెందిన పాపట్ల రజిని(50)తన భర్త భాస్కర్ తో కలిసి తమ మనవరాలు నామకరణ మహోత్సవానికి బంధువులు ఆహ్వానించేందుకు మంచిర్యాల జిల్లా చెన్నూరుకు వెళ్లి మంథనికి తిరిగి వస్తుండగా జైపూర్ మండలం ఇందారం సమీపంలో స్పీడ్ బ్రేకర్ వద్ద ద్విచక్ర వాహనం అదుపు తప్పడంతో వెనకాల కూర్చున్న పాపట్ల రజిని కిందపడి అక్కడికక్కడే మృతి చెందింది.రజని మృతితో మంథని పట్టణంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. శుభకార్య ఆహ్వానం కోసం వెళ్లిన రజిని విగతజీవిగా తిరిగి రావడంతో కుటుంబ సభ్యులు బంధువులు కన్నీరుమున్నిరయ్యారు.

# ఆర్టిజన్ల పట్ల యూనియన్ల నిర్లక్ష్యం

## జగిత్యాల 327 యూనియన్‌కు లైన్ ఇన్‌స్పెక్టర్ రాజీనామా

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:

తెలంగాణ రాష్ట్ర విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న ఆర్టిజన్ కార్మికుల సమస్యల పరిష్కారంలో యూనియన్లు విఫలమవుతున్నాయని ఆరోపిస్తూ జగిత్యాల సర్కిల్‌కు చెందిన లైన్ ఇన్‌స్పెక్టర్ కె.తిరుపతి తన పదవికి మరియు!!327 యూనియన్ సభ్యత్వానికి రాజీనామా చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గత ప్రభుత్వం ఆర్టిజన్లను పర్మనెంట్ చేయకుండా కేవలం నామకరణంతో మోసం చేసిందని మండిపడ్డారు.ఎన్నికల సమయంలో ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆర్టిజన్లను పర్మినెంట్ చేస్తామని హామీ ఇచ్చిందని,కానీ నేటికీ ఆ దిశగా అడుగులు పడకపోవడం విచారకరమని ఆవేదన వ్యక్తం చేశారు.ఆర్టిజన్లకు జరుగుతున్న అన్యాయంపై ప్రశ్నించాలని, కార్మికుల పక్షాన పోరాడాలని 327 యూనియన్ రాష్ట్ర నాయకత్వాన్ని ఫోన్ ద్వారా కోరినప్పటికీ ఎవరూ స్పందించలేదని ఆయన పేర్కొన్నారు.కార్మికుల సంక్షేమం కంటే రాజకీయాలే ముఖ్యమని భావిస్తున్న యూనియన్‌లో కొనసాగడం ఇష్టం లేకనే ఈ నిర్ణయం తీసుకున్నానని ,ఆర్టిజన్లకు న్యాయం జరిగే వరకు నా పోరాటం ఆగదు అని స్పష్టం చేశారు.తోటి ఆర్టిజన్ కార్మికులు కూడా ప్రస్తుత పరిస్థితులపై ఆత్మవిమర్శ చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.

# మెట్ పల్లి మున్సిపల్‌పై బీజేపీ జెండా ఎగరాలి

బీజేపీ కార్నర్ మీటింగ్ లో డాక్టర్ రఘు

సమావేశాలకు వందలాదిగా తరలివచ్చిన జనం





**మెట్ పల్లి, టౌన్ ప్రభాతవార్త:** ప్రస్తుత మెట్ పల్లి మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీకి అవకాశం ఇచ్చి అభివృద్ధికి ప్రజలు కలిసికట్టుగా నడవాలని బీజేపీ రాష్ట్ర నాయకులు డాక్టర్ రఘు పేర్కొన్నారు. మున్సిపల్ ఎన్నికల సందర్భంగా బీజేపీ ఆధ్వర్యంలో చేపడుతున్న కార్నర్ మీటింగ్ లో భాగంగా శుక్రవారం మెట్ పల్లిలోని 4, 5, 6, 7, 8, 9, 10, 20వ వార్డుల్లో బహిరంగ సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర నాయకులు డాక్టర్ రఘు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాటకు తెలంగాణలో నూతన దంపతులకు తులం బంగారం ఇస్తామన్న హామీ ఏమైందని ప్రశ్నించారు. ఆడపిల్లలకు స్కూటీలు, విద్యార్థులకు లాప్ టాప్ లు ఇస్తామని చెప్పి మోసం చేస్తున్నారని అన్నారు. మోసపూరిత హామీలతో కాంగ్రెస్ గద్దెనెక్కిందని విమర్శించారు. మున్సిపాలిటీల అభివృద్ధికి అధిక మొత్తంలో కేంద్ర ప్రభుత్వ నిధులే ఉంటాయని, ఆ నిధులను సక్రమంగా వినియోగించకుండా పక్కదారి పట్టించి ప్రజలను మోసం చేయడం మానుకోవాలని హితువు పలికారు. కార్నర్ సమావేశాల సందర్భంగా వివిధ వార్డుల నుంచి ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మెట్ పల్లి ఎన్నికల ఇంచార్జీ అమ్దాపూర్ రాజేష్, బీజేపీ స్టేట్ కౌన్సిల్ మెంబర్ ఏలేటి నరేందర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి వడ్డేపల్లి శ్రీనివాసన్, కార్యదర్శి పీసు రాజేందర్, నాయకులు వడ్డేపల్లి శివ, ఆయా వార్డుల బీజేపీ అభ్యర్థులు పల్లె దేవేంద్ర, పుడుకారం దివ్యారెడ్డి, కదాసు తార, ధర్మపురి స్వరూప వేణుగోపాల్, సంకు రంజిత ప్రసాద్, బొడ్ల వసుధనాగేష్, సీహెచ్ సత్యనారాయణ, తల్లోజి భాస్కర్ పాంపట్టి ఆనంద్ కుమార్, గుంటుక సదాశివ, హిందూ జాగృతి కన్వీనర్ విజయ్, బజరంగ్దళ్ వాగేల వంశీ, తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మెట్‌పల్లి వార్త

## పదవీ మీద వ్యామోహంతో కాదు.. ఆశయంతో వస్తున్నాం

టీ.ఆర్.పి వ్యవస్థాపక అధ్యక్షులు,ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న.



**మెట్ పల్లి,ప్రభాతవార్త:** ఎన్నికల్లో పదవీ మీద వ్యామోహంతో కాకుండా,ప్రజలకు సేవ చేయాలనే ఆశయంతో తెలంగాణ రాజ్యాధికార పార్టీ ముందుకు వస్తుందని ఆపార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న అన్నారు.మెటుపల్లి పట్టణంలోని 19వ వార్డు గ్రంథాలయం ఏరియాలో టి.ఆర్.పి అభ్యర్థి ఎశాల సుశీల ఇంటి వద్ద శుక్రవారం కార్నర్ మీటింగ్ నిర్వహించగా..ముఖ్య అతిథిగా తీన్మార్ మల్లన్న హాజరయ్యారు.ఈ సందర్భంగా తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ..రాజ్యాధికార పార్టీ మొదటిసారి మున్సిపల్ ఎన్నికల బరిలో నిలుచుండి,ఆణిముత్యాలు లాంటి అభ్యర్థులను మున్సిపల్ వార్డు మెంబర్లుగా పోటీలో నిలిపామని,వీరు పదవి మీద ఆశతో కాకుండా ఆశయంతో ఎన్నికల్లో పోటీ చేస్తున్నామని తెలిపారు. పిలువగానే నాకోసం కార్నర్ సమావేశానికి వచ్చిన అమ్మలకు, అక్క చెల్లెళ్లకు రుణపడి ఉంటానని,అలాగే అత్యధిక సంఖ్యలో హాజరైన ముస్లిం సోదరీమణులకు తల్లులకు మల్లన్న కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమలో ఉమ్మడి నిజామాబాద్ టీ.ఆర్.పి జిల్లా కార్యదర్శి ఆకుల హనుమ్మాండ్లు,జగిత్యాల జిల్లా అధ్యక్షులు పాపన్న,రజిని కుమార్, వివిధ వార్డులలో పోటీ చేస్తున్న రాజ్యాధికార పార్టీ అభ్యర్థులు పాల్గొన్నారు.

## తెలంగాణలో తొలి తెలుగు టాలెంట్ టెస్ట్

కొడిమ్యాల, మల్యాల, పెగడపల్లి మండలాల్లో వినూత్న ప్రయోగం

**కొడిమ్యాల, ప్రభాతవార్త:**

జగిత్యాల జిల్లా పరిధిలోని కొడిమ్యాల, మల్యాల, పెగడపల్లి మండలాల్లో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల కోసం తెలంగాణలో తొలిసారిగా తెలుగు టాలెంట్ టెస్ట్‌ను విజయవంతంగా నిర్వహించారు. ఈ పరీక్షకు ఆరు నుండి పదవ తరగతి వరకు చదువుతున్న ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు హాజరయ్యారు. మండల వనరుల కేంద్రాల్లో పరీక్షలను నిర్వహించి విద్యార్థుల తెలుగు భాషా నైపుణ్యాలను అంచనా వేశారు. తెలంగాణ రాష్ట్రంలోనే తొలిసారిగా ఈ విధమైన ప్రత్యేక తెలుగు టాలెంట్ టెస్ట్ నిర్వహించడాన్ని మండల విద్యాధికారులు అభినందించారు. అన్ని సబ్జెక్టుల మాదిరిగానే భాషా ప్రతిభను గుర్తించేందుకు ఈ పరీక్ష ఎంతో ఉపయోగపడుతుందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ఆర్‌పి శేషగిరి, డాక్టర్ గంగాధర్ రూపకల్పన చేయగా, జిల్లా విద్యాధికారి కే. రాము అనుమతి ఇవ్వడంతో కార్యక్రమం కార్యరూపం దాల్చింది. భాష ఉపాధ్యాయుల సహకారంతో శుక్రవారం పరీక్షలు విజయవంతంగా పూర్తయ్యాయి. ఫిబ్రవరి 21 మాతృభాషా దినోత్సవం సందర్భంగా కాంప్లెక్స్ స్థాయి తెలుగు టాలెంట్ టెస్ట్ నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు విద్యాధికారుల చేత బహుమతులు ప్రదానం చేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమానికి సహకరించిన ఉపాధ్యాయులు, మండల విద్యాధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ముత్యంపేట గంగాధర్, శేషగిరి, జనార్ధనచారి, హమీదుల్లాహ్ ఖాన్, నరేష్, మంజు భార్గవి, పద్మావతి, అనిత తదితరులు పాల్గొన్నారు.



## ఫ్లైయింగ్ స్క్వాడ్ ఏర్పాటు

**మెట్ పల్లి టౌన్, ప్రభాతవార్త:**

రాష్ట్రంలో జరగనున్న మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో జిల్లా కలెక్టర్ మెట్ పల్లి మున్సిపల్ పరిధిలో ఫ్లయింగ్ స్క్వాడ్ ను శుక్రవారం నియమించారు. మున్సిపల్ ఎన్నికల్లో మోడల్ కోడ్ ఆఫ్ కండక్టు, ఉల్లంఘన, సభలు, పోస్టర్స్, బ్యానర్స్, పర్మిషన్ లేకుండా ఉంటే నూతనంగా నియమింపబడిన అధికారులు రెవెన్యూ ఆర్ఐ కాంతయ్య, ఐకెపి సి సి శ్రీనివాస్, రూరల్ ఆర్ఐ ఉమేష్, జిపిఓ రమేష్, కానిస్టేబుల్ కృష్ణంరాజు లకు ఫిర్యాదులు చేయవచ్చునని మున్సిపల్ కమిషనర్ టి మోహన్ ఒక ప్రకటనలో తెలిపారు.

## ప్రభుత్వ గర్ల్స్ హై స్కూల్ విద్యార్థుల బ్యాంక్ సందర్శన

**జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:**



పట్టణంలోని ప్రభుత్వ గర్ల్ హైస్కూల్ విద్యార్థులు శుక్రవారం స్థానిక స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అశోక్ నగర్ బ్రాంచ్ ను సందర్శించి బ్యాంకింగ్ కార్యకలాపాలను తెలుసుకున్నారు ఈ సందర్భంగా బ్యాంకు సీనియర్ అసోసియేట్ ఏ గంగాధర్ గారు విద్యార్థులకు ఆర్థిక అక్షరాస్యత సేవింగ్ డిపాజిట్లు బ్యాంక్ అకౌంట్ ఓపెనింగ్ నగదు తీసుకోనుట లోన్లు మంజూరి మరియు బ్యాంకులో జరిగే వివిధ రకాల సేవలను విద్యార్థులకు వివరించారు. సందర్భంగా పాఠశాల విద్యార్థులను బ్యాంకు మేనేజర్ అభినందించి విద్యార్థులకు నోటుబుక్కులు పెన్నులు ఆపిల్ పండ్లు అందజేశారు ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు బోనగిరి దేవయ్య . శ్రీనివాస రెడ్డి. కరుణాకర్ సత్యనారాయణ. అనిత తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ నూతన కమిటీ ఎన్నిక

**జూలపల్లి,ప్రభాతవార్త:**

జూలపల్లి మండల కేంద్రంలో శుక్రవారం శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో గ్రామ ప్రజలు హాజరై ఆలయ కమిటీ ఎన్నికలు నిర్వహించుట కొరకు చర్చించి నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది.ఈ కమిటీ కాలపరిమితి నేటి నుండి రెండు సంవత్సరాలు తీర్మానించనైనది.ఈ క్రింద సూచించిన వారిని ప్రజలందరూ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఆలయ నిర్వహణ, అభివృద్ధి కోసం ఎన్నుకోబడిన గౌరవ అధ్యక్షులు: నల్ల మనోహర్ రెడ్డి,కొంజర్ల వెంకటయ్య,జి. రఘువీర్ సింగ్,పాఠకుల అనూష, లోక లింగారెడ్డి,అధ్యక్షులు: పొట్టాల మల్లేశం,ఉపాధ్యక్షులు: లెక్కల వజ్రారెడ్డి,దేవసాని శంకరయ్య,ప్రధాన కార్యదర్శి: వంగపెల్లి వెంకటరమణ, సహాయ కార్యదర్శి: నేరువట్ల మల్లయ్య, గుమ్మడి రాజిరెడ్డి,ముక్కెర వెంకటేష్,కార్యనిర్వహణ కార్యదర్శి: మడ్లపెల్లి శ్రీనివాస్,అందే శివప్రసాద్,ఆవుల ఐలయ్య,చింతమల్ల వీరయ్య, కోశాధికారి: బెజ్జంకి రమేష్, ప్రచార కార్యదర్శి: పాఠకుల అనిల్ కుమార్,బండి రాజయ్య,బండి స్వామి వీరిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.



## అంగన్వాడీ పిల్లలకు బోధనోపకరణాల పంపిణీ

**మెట్ పల్లి,ప్రభాతవార్త:**

మండలంలోని చౌలమద్ది గ్రామ అంగన్వాడీ కేంద్రం 2లో సామాజిక వేడుకలో భాగంగా శుక్రవారం పిల్లలకు అనుమాండ్ల సురేష్ అన్నపూర్ణ లు



బోధనోపకరణాలు పంపిణీ చేశారు.అలాగే పిల్లలకు అక్షరబ్యాసం చేయించారు. ఈకార్యక్రమలో సర్పంచ్ కనక భారతి,ఉప సర్పంచ్ రాజేశ్వర్,కార్యదర్శి రవి, అంగన్వాడీ టీచర్ దీప తదితరులు పాల్గొన్నారు.

## మొబైల్ రికవరీలో రాజన్న సిరిసిల్ల జిల్లాకు జాతీయ కీర్తి

**సిరిసిల్ల టౌన్ , ప్రభాతవార్త :**

రాజన్న సిరిసిల్ల జిల్లా పోలీసులు మొబైల్ ఫోన్ రికవరీలో దేశవ్యాప్తంగా గుర్తింపు సాధించి విశిష్ట ఘనతను తమ ఖాతాలో వేసుకున్నారు. సి ఈ ఐ ఆర్ వ్యవస్థను సమర్థవంతంగా వినియోగిస్తూ 78 శాతం మొబైల్ రికవరీ రేటు సాధించి, దక్షి ణాది రాష్ట్రాలలో ప్రథమ స్థానంలో నిలవడం జరిగిందన్నారు. జిల్లాలో వివిధ సందర్భాల్లో పోగొట్టుకున్న , దొంగిలించబడిన మొబైల్ ఫోన్లపై వచ్చిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించామన్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, డిజిటల్ ట్రాకింగ్ విధానాలు, సి ఈ ఐ ఆర్ అప్లికేషన్ తో మొత్తం 2,286 మొబైల్ ఫోన్లను బాధితులకు తిరిగి అందజేస్తూ 78 శాతం రికవరీ రేటు సాధించడం జరిగిందని అన్నారు. దక్షి ణాది రాష్ట్రాలన్నింటిలో రాజన్న సిరిసిల్ల జిల్లా మొదటి స్థానాన్ని నిలిచిందని తెలిపారు . రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి జిల్లా పోలీస్ అధికారులను అభినందిస్తూ ప్రశంసలు కురిపించి, హర్షం వ్యక్తం చేశారు. మొబైల్ రికవరీలో అత్యుత్తమ ప్రతిభ కనబర్చినందుకు భారత ప్రభుత్వ టెలికమ్యూనికేషన్స్ శాఖ న్యూ ఢిల్లీ ఆధ్వర్యంలో సౌత్



ఇండియా లెవెల్‌లో మొదటి స్థానం జిల్లా పోలీసులకు దక్కడం గర్వకారణం అని పేర్కొన్నారు.ఈ నెల 12 న కేరళ లోని ఎర్నాకులంలో నిర్వహించనున్న జాతీయ స్థాయి సదస్సుకు జిల్లా ఎస్పీ మహేష్ బి గితే హాజరై, సి ఈ ఐ ఆర్ ద్వారా మొబైల్ ఫోన్ రికవరీలో అనుసరించిన ఉత్తమ విధానాలు, కార్యాచరణ వ్యూహాలు, విజయవంతమైన అనుభవాలను కాన్ఫరెన్స్‌లో వివరించి అవార్డును స్వీకరించనున్నారు. ఫిర్యాదులు అందిన వెంటనే బాధ్యతాయుతంగా, తక్షణ స్పందనతో వ్యవహరించడం ఆధునిక డిజిటల్ వ్యవస్థలను పూర్తి స్థాయిలో వినియోగించడం, సాంకేతిక నైపుణ్యంతో ట్రాకింగ్ నిర్వహించడం వల్లే ఫలితాలు సాధ్యమయ్యాయని తెలిపారు. సి ఈ ఐ ఆర్ పోర్టల్ సేవలను వినియోగించుకోవాలని జిల్లా ఎస్పీ సూచించారు.మొబైల్ ఫోన్ రికవరీలో విశేష ప్రతిభ కనబర్చిన ఐటీ కోర్ ఎస్.ఐ కిరణ్ కుమార్, కానిస్టేబుల్ తిరుమలేష్‌తో పాటు జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ల సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించారు.

# సిరిసిల్ల వార్త



## అనంతారంలోఉపాధి పనులు ఆరంభం

**ఇల్లంతకుంట, ప్రభాతవార్త**



మండలములోని అనంతారం గ్రామములోస్థానిక సర్పంచ్ వొళ్ళాల రజిత వెంకటేశం శుక్రవారం ఉపాధి హామీ పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కూలీలు పథకాన్ని వినియోగించుకోవాలని పేర్కొన్నారు.క్షేత్ర స్థాయిలోకూలీలకు అన్ని వసతులు కల్పించాలని ఫీల్డ్ అసిస్టెంట్ సత్యనారాయణకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ జయంత్, కార్యదర్శి విజయలక్ష్మి ృ, వార్డు సభ్యులు, కూలీలు ఉన్నారు.

## విద్యార్థులు ఒత్తిడిని తగ్గించుకోవాలి




**ఇల్లంతకుంట, ప్రభాతవార్త**

విద్యార్థులు పరీక్షల సమయములోఒత్తిడికి గురి కాకుండా నిర్భయంగా ఉండాలని జిల్లా మానసిక,ఆరోగ్య వైద్యులు ప్రవీణ్,అబ్కారీ ఎస్ ఐ రఘు పేర్కొన్నారు.మండల కేంద్రంలోని ఆదర్శ,కస్తూర్బా గాంధీ, ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోశుక్రవారం విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.పరీక్షల సమయంలో విద్యార్థులు ఎదుర్కొనే ఒత్తిడిని తగ్గించేందుకు, అలాగే మాదకద్రవ్యాల దుష్ప్రభావాలపై అవగాహన కల్పించారు. పరీక్షల భయం,ఒత్తిడిని నియంత్రించేందుకు ధ్యానం,సమయ నిర్వహణ,సానుకూల ఆలోచన విధానం ఎంతో అవసరమని వివరించారు.మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే ఆరోగ్య, సామాజిక నష్టాలను వివరించారు.యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి మంచి భవిష్యత్తును నిర్మించుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో హెచ్ ఈ వో వెంకట రమణ, ప్రిన్సిపాళ్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## మహిళల రక్షణే షీ టీమ్స్ ప్రధాన లక్ష్యం

**గంభీరావుపేట, ప్రభాతవార్త:**




మహిళల రక్షనే షీ టీమ్స్ ప్రధాన లక్ష్ యమని షీ టీమ్స్ జిల్లా ఇన్చార్జ్ ప్రమీల అన్నారు. శుక్రవారం గంభీరావుపేట మండలం దమ్మన్నపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అవగాహన సదస్సు నిర్వహించారు. సమాజంలో జరిగే ఆకృత్యాలపై విద్యార్థినిలు తక్షణం షీ టీమ్స్ కు సమాచారం అందించాలని కోరారు. బాలికలు, మహిళలు, యువతులు ఆకతాయిల మూలంగా ఎలాంటి ఇబ్బందులు తలెత్తి వేధింపులు ఎదుర్కొన్న పక్షంలో అధైర్య పడకుండా నిర్భయంగా సమాచారం అందించాలన్నారు. ధైర్యంగా ముందుకు వచ్చి ఫిర్యాదు చేస్తే నిందితులపై ఖచ్చితంగా చర్యలు తీసుకుంటామన్నారు. కళాశాల, పాఠశాలల విద్యార్థినులు ర్యాగింగ్, ఈవ్ టీజింగ్ లకు గురైనా, మహిళలు పని చేసే ప్రదేశాల వద్ద వేధింపులకు గురైనా, బాలికలపై ఎవరైనా లైంగిక వేధింపులకు పాల్పడినా వెంటనే షీ టీమ్ పోలీసులకు తెలుపాలి కోరారు. మహిళలు సామాజిక మాద్యమాలైన ఫేస్బుక్, వాట్సాప్, ఇన్స్టాగ్రామ్ వినియోగంలో జాగ్రత్తలు పాటించాలని, పోస్టుచేసే సమయంలో వ్యక్తిగత భద్రతకు సంబంధించి అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. సమస్య తలెత్తినప్పుడు 8712656425 లేదా డయల్ 100కు ఫోన్ చేసి సమాచారం అందించాలన్నారు. కార్యక్రమంలో ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు బోయన్న గారి నారాయణ, షీ టీం సభ్యులు వీరయ్య, శ్రీనివాస్, ప్రియాంక, శ్రీలతలతో పాటు ఉపాధ్యాయ బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. అదేవిధంగా మండల పరిధిలోని సముద్ర లింగాపూర్, నాగంపేట, నాగంపేట, మల్లు పల్లి, దమ్మన్నపేట, కుర్దులింగంపల్లి, ముస్తఫనగర్ పాఠశాలలో అవగాహన సదస్సులు నిర్వహించారు.

## ఉత్తమ సేవలకుగాను ప్రశంసలు అందుకున్న ఎస్ ఐ


**ఇల్లంతకుంట, ప్రభాతవార్త**



మండలములోపోలీసు శాఖలోఉత్తమ సేవలందించినందుకు గాను శుక్రవారం జిల్లా ఎస్ పి మహేష్ బి గితే చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్నారు.స్థానిక రక్షక భట నిలయములో పని చేస్తున్న రెండవ ఎస్ ఐ లక్పతి, కానిస్టేబుల్ శ్రీకాంత్ రెడ్డిని ఎస్పీ ప్రశంసించారు.ఈ సందర్భంగా ఎస్ ఐ లక్పత్తి మాట్లాడుతూ జిల్లా అధికారి చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకోవడం సంతోషంగా ఉందన్నారు.రాబోయే రోజుల్లో ఇంకా భాధ్యతగా విధులు నిర్వహిస్తూ,ప్రజలకు సేవ చేస్తానని ఎస్ ఐ పేర్కొన్నారు.

## తాటి చెట్టు పైన గీత కార్మికుడు మృతి.

**.తంగళ్ళపల్లి,ప్రభాతవార్త..**



తంగళ్ళపల్లి మండలం జిల్లెల్ల గ్రామంలో విషాదం చోటు చేసుకుంది.గ్రామానికి చెందిన సాయిలి కిషన్ గౌడ్ అనే గీత కార్మికుడు తాటి చెట్టు పైనే మృతి చెందాడు.కిషన్ గౌడ్ తాటి చెట్టు పై గీత తీస్తుండగా మోకు జారి చెట్టు పైనే ప్రాణాలు విడిచాడు.మృతుడికి భార్య,ఇద్దరు పిల్లలు ఉన్నారు.ఈ నిరుపేద గీత కార్మికుని కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.ఈ ఘటన పై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## బ్యాంకు ఆధ్వర్యంలో ఆర్థిక,డిజిటల్ అవగాహన

**ఇల్లంతకుంట, ప్రభాతవార్త**

మండలములోని పెద్దలింగాపూర్ గ్రామంలోజిల్లెల్ల శాఖ తెలంగాణ గ్రామీణ బ్యాంకు ఆధ్వర్యంలో శుక్రవారం ఖాతాదారులకు ఆర్థిక మరియు డిజిటల్ అవగాహన శిబిరం నిర్వహించారు.ఈ శిబిరంలో బ్యాంకు మేనేజర్ శ్రీ సాయిరాం రుణాలు,డిపాజిట్ ఉత్పత్తులు,సామాజిక భద్రతా పథకాలు,ప్రధాన మంత్రి జనధన్ యోజన ఖాతాలు,బీమా పథకాలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలోఫీల్డ్ ఆఫీసర్ బోరెడ్డి శేఖర్ రెడ్డి,సర్పంచ్ గన్నారం వసంత నర్సయ్య, ఉపసర్పంచ్ ఎల్లవేని రమేష్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ కేతిరెడ్డి వెంకట్ రెడ్డి,పంచాయతీ కార్యదర్శి తిరుపతి, వార్డు సభ్యులు లింగంపల్లి అనిల్, విజయ పాల డెయిరీ చైర్మన్ సంపత్,రైతులు కేతిరెడ్డి సుధాకర్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, పయ్యావుల కనకయ్య,భండారి రవి,జంగిటి రాజు పాల్గొన్నారు.




## సిరికొండలోఉచిత వైద్య శిబిరం

**ఇల్లంతకుంట, ప్రభాతవార్త**




మండలములోని సిరికొండ గ్రామ పంచాయతీ ఆవరణలో శుక్రవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు.సర్పంచ్ గొడుగు విఠల్ అధ్యక్షతన కరీంనగర్ మెడికోవర్ ఆధ్వర్యంలో నిర్వహించిన శిబిరానికి దాదాపు 80మందికి పలు రకాల పరీక్షలు నిర్వహించారు.అవసరమున్న వారికి ఉచిత మందులు అందించారు.ఈ సందర్భంగా హాస్పిటల్ వైద్యులు ప్రకాష్ మాట్లాడుతూ ఆరోగ్యానికి ప్రజలు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని తెలిపారు. పౌష్టిక ఆహారం తీసుకుంటే వ్యాధులు దరి చేరవని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలోహాస్పిటల్ హెడ్ కిరణ్, సిబ్బంది,ఉపసర్పంచ్ శ్రీలత,వార్డు సభ్యులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలి

**భువనగిరి రూరల్ ఫిబ్రవరి 06 ప్రభాతవార్త**

: మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించి అభివృద్ధికి పాటుపడాలని స్థానిక శాసనసభ్యులు అనిల్ కుమార్ రెడ్డి అన్నారు.శుక్రవారంభువనగిరి పట్టణంలో మున్సిపల్ ఇన్నికల ప్రచారంలో భాగంగా 24,25,26,28,29వ వార్డుల లో పర్యటించి కాంగ్రెస్ అభ్యర్థులు చల్ల గురువుల కృష్ణవేణి, బెండ స్వరూప లాలరాజ్, నరసింహా యాదవ్, సుదగాని సరిత రాజు, పోతంశెట్టి మంజుల లను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ గెలుపే లక్ష్ యంగా ప్రతి కార్యకర్త కలిసికట్టుగా పనిచేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రంధాలయం చైర్మన్ అవైస్ చిస్తీ,పట్టణ అధ్యక్షులు కూర వెంకటేష్, జిల్లా నాయకులు శివరాజ్ గౌడ్ నాయకులు, కార్యకర్తలు పాల్గున్నారు.

# గెలిపించండి వార్డు అభివృద్ధికి కృషి చేస్తా

## 26వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి గొల్లపెల్లి మాధవిలత డాక్టర్ చంద్రశేఖర్ గౌడ్

**జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:**



జగిత్యాల మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా 26వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గొల్లపెల్లి మాధవిలత డా.చంద్రశేఖర్ గౌడ్ తన ప్రచారాన్ని ముమ్మరం చేశారు. శుక్రవారం వార్డులోని ప్రతి ఇంటినీ సందర్శించి, ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా మాధవి లత మాట్లాడుతూ,ప్రజల మధ్య ఉంటూ వారి కష్టసుఖాల్లో పాలుపంచుకునేందుకే తాను ఎన్నికల బరిలో నిలిచానని తెలిపారు.వార్డును ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు తన వద్ద స్పష్టమైన ప్రణాళిక ఉందని పేర్కొన్నారు. ప్రచారంలో భాగంగా వార్డు ప్రజలకు పలు హామీలు ఇచ్చారు స్వర్గీయ సుశీలరాజగౌడ్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ప్రతి నెలా 3వ గురువారం ఉచిత బి.పి.షుగర్ పరీక్షలు నిర్వహించి,ఉచితంగా మందులు అందజేస్తామని హామీ ఇచ్చారు.నాణ్యమైన సీసీ రోడ్ల నిర్మాణం,ఆధునిక డ్రైనేజీ వ్యవస్థ,ప్రతి ఇంటికీ రక్షిత త్రాగునీరు అందిస్తామన్నారు.వార్డులో భద్రత కోసం సి.సి. కెమెరాల ఏర్పాటు, పారిశుద్ధం కోసం ప్రతి వీధిలో చెత్తకుండీలను ఏర్పాటు చేస్తామన్నారు.అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పెన్షన్లు అందేలా ప్రత్యేక చొరవ తీసుకుంటానని భరోసా ఇచ్చారు.వార్డు ప్రజలు ఆలోచించి, అభివృద్ధికి పట్టం కట్టాలని, ఖిచేతి గుర్తుఖిపై ఓటు వేసి తనను భారీ మెజారిటీతో గెలిపించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు,వార్డు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజల మనిషిగా సేవ చేస్తా ..8వ వార్డు అభివృద్ధికి సహకరించండి

## ఇంటింటి ప్రచారంలో 8వ వార్డు స్వతంత్ర అభ్యర్థి కొక్కుల రమేష్

**జగిత్యాల రూరల్ ప్రభాత వార్త:**



జగిత్యాల పట్టణ మున్సిపల్ ఎన్నికల్లో 8వ వార్డు స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్నకొక్కుల రమేష్ శుక్రవారం వార్డులోని పలు కాలనీల్లో ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయనకు వార్డు ప్రజలు బ్రహ్మరథం పట్టారు.నిత్యం ఆత్మీయుల మధ్య ఉంటూ, ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకుంటున్న రమేష్‌ను గెలిపించుకుంటామని స్థానికులు ధీమా వ్యక్తం చేశారు.ప్రచారంలో అభ్యర్థి రమేష్ మాట్లాడుతూ.గత కొంతకాలంగా పదవిలో ఉన్నా లేకున్నా వార్డు ప్రజలకు సేవ చేస్తున్నానని తెలిపారు. ముఖ్యంగా అనారోగ్యంతో ఉన్న వారికి సీఎంఆర్ఎఫ్ చెక్కులు, పేదింటి ఆడపిల్లల పెళ్లిళ్లకు కళ్యాణ లక్ష్మి చెక్కులు అందేలా చూశానని వివరించారు.వృద్ధాప్య, వితంతు, ఒంటరి మహిళా పింఛన్లు, రేషన్ కార్డులు ఇప్పించడంలో ముందున్నానని,గృహజ్యోతి పథకం ద్వారా సబ్సిడీ కరెంటు, అర్హులైన వారందరికిడబుల్ బెడ్రూమ్ ఇళ్లు ఇప్పించానని గుర్తు చేశారు.గోత్రాల కాలనీ వాస్తవ్యులకు ఎంతో కాలంగా పెండింగ్‌లో ఉన్న కుల ధ్రువీకరణ పత్రాలను అందజేశామని పేర్కొన్నారు.రాబోయే రోజుల్లో వార్డును ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దేందుకు తన వద్ద స్పష్టమైన విజన్ ఉందని ఆయన తెలిపారు. తాను గెలిచిన వెంటనే గోత్రాల కాలనీలో ఒక ప్రైమరీ స్కూల్ ఏర్పాటుకు కృషి చేస్తానని వార్డు ప్రజలకు ఇబ్బంది కలగకుండా వార్డులోనే రేషన్ షాపును అందుబాటులోకి తెస్తానన్నారు,మిషన్ భగీరథ నీరు ప్రతి ఇంటికీ సరఫరా అయ్యేలా చర్యలు తీసుకుంటు అవసరమైన చోట సీసీ రోడ్లు, మురుగు నీటి కాలువలు నిర్మిస్తానన్నారు. వార్డు అభివృద్ధికోసం నిత్యం అందుబాటులో ఉండే వ్యక్తిగా తనకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన ఓటర్లను అభ్యర్థించారు ఈ కార్యక్రమంలో వార్డు ముఖ్య నాయకులు గణేష్ నగర్ సంక్షేమ మండలి అధ్యక్షులు ఎల్లాల రాజేశ్వర్ రెడ్డి,కార్యదర్శి కమటాల రవీందర్ నాయకులు తావుటు రామచంద్రం,చెవులపల్లి రవీందర్,జగన్ రెడ్డి,సంతోష్ రావు,నాగిరెడ్డి మధుసూదన్ రెడ్డి,కుందారపు రాజేందర్ బలుమూరి వెంకట్రావు ముదిగంటి సంతోష్ రెడ్డి రఘు బాబు,సుంకర మల్లారెడ్డి,కందిలి మల్లారెడ్డి మహిళలు,యువకులు,తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తా

## 9వ వార్డులో కౌన్సిలర్ అభ్యర్థి వారణాసి మల్లవ్వ తిరుమలయ్య ముమ్మర ప్రచారం



**జగిత్యాల రూరల్ ప్రభాత వార్త;**జగిత్యాల పట్టణ మున్సిపల్ ఎన్నికల ప్రచారం లో భాగంగా 9 వార్డు కౌన్సిలర్ అభ్యర్థి వానరాసి మల్లవ్వ తిరుమలయ్య తన మద్దతుదారులతో కలిసి ముమ్మరంగా ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్నారు.వార్డులోని ప్రతి గల్లీని సందర్శిస్తూ స్థానిక సమస్యలను అడిగి తెలుసుకుంటున్నారు.మహిళలతో ముచ్చటిస్తూ, వార్డులో నెలకొన్న డ్రైనేజీ సమస్యలు,తాగునీటి సరఫరా,వీధి దీపాల వంటి మౌలిక వసతుల కల్పనపై స్పష్టమైన హామీలు ఇస్తున్నారు.గతంలో చేసిన సేవలను గుర్తు చేస్తూ,తనను అత్యధిక మెజారిటీతో గెలిపిస్తే వార్డును ఆదర్శంగా తీర్చిదిద్దుతానని ఓటర్లను అభ్యర్థిస్తున్నారు. వార్డులో అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందించడమే లక్ష్యంగా పనిచేస్తానని పేర్కొన్నారు. వార్డు మహిళలు ఆమెకు హారతులు పట్టి ఘనస్వాగతం పలుకుతున్నారు. సామాన్యుల గొంతుకగా కౌన్సిల్‌లో అడుగుపెట్టి, ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి అర్హుడికి అందేలా కృషి చేస్తానని మల్లవ్వ ధీమా వ్యక్తం చేశారు.

# వార్డు పురోగతికి యువనేత నిశ్చయం

## సింహం గుర్తుతో సమరశంఖం పూరించిన కొలిపాక సంపత్



**పెద్దపల్లి, ప్రభాతవార్త:**పెద్దపల్లి మున్సిపాలిటీలోని 18వ వార్డు రాజకీయ ముఖచిత్రం ఈసారి సరికొత్త ఉత్సాహాన్ని సంతరించుకుంది. ప్రజా సేవనే పరమావధిగా భావించి, నిరంతరం వార్డు అభివృద్ధి కోసం పరితపించే యువ నాయకుడు కొలిపాక సంపత్ ఏఐఎఫ్‌బి అభ్యర్థిగా బరిలో నిలవడంతో ఎన్నికల వాతావరణం వేడెక్కింది. గత పదేళ్లుగా వార్డులో నెలకొన్న అపరిష్కృత సమస్యలను క్షుణ్ణంగా అవగతం చేసుకున్న సంపత్, వాటికి శాశ్వత పరిష్కారం చూపడమే లక్ష్యంగా తన ప్రచారాన్ని హోరెత్తిస్తున్నారు. సాధారణ మధ్యతరగతి కుటుంబం నుండి వచ్చిన వ్యక్తి కావడంతో, సామాన్యుల సాధకబాధలు తెలిసిన నాయకుడిగా ఆయనకు ప్రజల్లో విశేష ఆదరణ లభిస్తోంది. ఆపదలో ఉన్నవారికి అండగా నిలవడంలోనూ, ప్రభుత్వ పథకాలు అర్హులైన పేదలకు అందేలా చేయడంలోనూ ఆయన చూపుతున్న చొరవ వార్డు ప్రజలను ఎంతగానో ఆకట్టుకుంటోంది.వార్డులోని ప్రతి గల్లీలో మెరుగైన మౌలిక వసతుల కల్పన తన ప్రథమ ప్రాధాన్యతని, డ్రైనేజీ వ్యవస్థ ఆధునికీకరణతో పాటు స్వచ్ఛమైన తాగునీరు అందించే బాధ్యతను తాను భుజానికెత్తుకుంటానని ఆయన ధీమా వ్యక్తం చేస్తున్నారు. యువత ఉపాధి కోసం ప్రత్యేక అవగాహన సదస్సులు ఏర్పాటు చేస్తూ, అభివృద్ధికి బాటలు వేసే ప్రణాళికతో ముందుకు సాగుతున్న కొలిపాక సంపత్, సింహం గుర్తుపై పోటీ చేస్తూ ఓటర్ల దీవెనలు కోరుతున్నారు. తన గెలుపు వ్యక్తిగతమైనది కాదని, అది 18వ వార్డు ఆత్మగౌరవ గెలుపని ఆయన మద్దతుదారులు భావిస్తున్నారు. నిబద్ధత కలిగిన నాయకత్వానికి పట్టం కట్టడం ద్వారానే మన వార్డు ఆదర్శవంతంగా మారుతుందని భావిస్తున్న ఓటర్లు, అభివృద్ధికి వారధిగా నిలిచే కొలిపాక సంపత్‌ను భారీ మెజారిటీతో గెలిపించేందుకు సిద్ధమవుతున్నారు.

# జగిత్యాల వార్త

# 15వ వార్డు ప్రగతి రథసారథి

## సేవకు నిలువెత్తు రూపం కొలిపాక శ్రీనివాస్

**పెద్దపల్లి, ప్రభాతవార్త:**



రాజకీయం అంటే కేవలం ఎన్నికలప్పుడు కనిపించే వేషం కాదు, అది ప్రజల కష్టాల్లో పాలుపంచుకునే నిరంతర యజ్ఞం అని నిరూపించిన నాయకుడు కొలిపాక శ్రీనివాస్. పెద్దపల్లి మున్సిపాలిటీ 15వ వార్డు చరిత్రను గమనిస్తే, ఆయన కౌన్సిలర్‌గా ఉన్న కాలానికి ముందు, ఆ తర్వాత అనేంతలా మార్పు స్పష్టంగా కనిపిస్తుంది. గతంలో వార్డు ప్రజలందరి ఏకోన్ముఖ మద్దతుతో ఏకగ్రీవంగా ఎన్నికైన శ్రీనివాస్, పదవిని అలంకారంగా భావించకుండా ప్రతి గడపకూ సేవను చేరవేసిన ప్రజా సేవకుడు. డ్రైనేజీల సమస్యను శాశ్వతంగా పరిష్కరించడం నుంచి, సిసి రోడ్ల నిర్మాణం వరకు ఆయన వేసిన అడుగులు నేటికీ వార్డు అభివృద్ధికి సాక్ష్యంగా నిలుస్తున్నాయి.సామాన్యుడికి ఏ చిన్న కష్టం వచ్చినా నేరుగా వెళ్లి పలకరించే గుణం, ప్రభుత్వ పథకాలను అర్హులైన ప్రతి పేదవాడికి అందేలా చేసే కార్యదక్షత ఆయనను వార్డు ప్రజల గుండెల్లో చెరగని స్థానంలో నిలబెట్టాయి. కేవలం అభివృద్ధి పనులకే పరిమితం కాకుండా, సమాజంలో ఆధ్యాత్మిక చైతన్యాన్ని నింపేందుకు తన కుటుంబ సమేతంగా పెద్దమ్మతల్లి ఆలయాన్ని నిర్మించి తన భక్తిని, సామాజిక బాధ్యతను చాటుకున్నారు. ఈ ఆధ్యాత్మిక నిబద్ధత ప్రజల మధ్య ఐక్యతను పెంచడమే కాకుండా, ఆయనపై ఉన్న నమ్మకాన్ని మరింత బలపరిచింది.అనుభవం ఒకవైపు, అంకితభావం మరోవైపు ఉన్న కొలిపాక శ్రీనివాస్ ఇప్పుడు మళ్ళీ 15వ వార్డు అభ్యర్థిగా మన ముందుకు వస్తున్నారు. అసంపూర్తిగా ఉన్న పనులను పూర్తి చేయాలన్నా, వార్డును ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలన్నా అది శ్రీనివాస్ లాంటి చిత్తశుద్ధి గల నాయకుడితోనే సాధ్యమని విశ్లేషకులు సైతం నొక్కి చెబుతున్నారు. సంక్షేమమే ఊపిరిగా, సేవయే మార్గంగా సాగుతున్న ఆయన నాయకత్వం వార్డుకు శ్రీరామరక్ష. మరోసారి ఆయనను ఆశీర్వదించడం ద్వారా 15వ వార్డు ప్రగతి పథంలో సరికొత్త శిఖరాలను అధిరోహించడం ఖాయం.

# ప్రజా సమస్యల పరిష్కారమే నా అజెండా

## -8వ వార్డులో జోరుగా సాగుతున్న కైరా అజయ్ గౌడ్ ఎన్నికల ప్రచారం

**జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:**





జగిత్యాల పట్టణ మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా 8వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి కైరా అజయ్ గౌడ్ తన ప్రచారాన్ని ముమ్మరం చేశారు.శుక్రవారం వార్డులోని ప్రధాన వీధుల్లో తన మద్దతుదారులతో కలిసి ఇంటింటికీ వెళ్లి ఓటర్లను అభ్యర్థించారు.ఈ సందర్భంగా అజయ్ గౌడ్ మాట్లాడుతూ,గత కొంతకాలంగా వార్డులో నెలకొన్న డ్రైనేజీ సమస్యలు,వీధి దీపాల కొరత ,తాగునీటి సరఫరాలో అంతరాయాలను పరిష్కరించడమే తన ప్రథమ లక్ష్యమని పేర్కొన్నారు. వార్డులో అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందించడమే నా లక్ష్యం అని ఆయన పేర్కొన్నారుప్రజా సేవకుడిగా ఎల్లప్పుడూ వార్డు ప్రజలకు అందుబాటులో ఉంటానని, ఈ ఎన్నికల్లో తనను భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు.ప్రచారంలో మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




## ప్రచారంలో దూసుకుపోతున్న 6 వ వార్డు అభ్యర్థి బాకం సాయికిరణ్

### కాంగ్రెస్ అభ్యర్థి సాయికిరణ్ వైపు ఆరో వార్డు ప్రజలు

*(సుల్తానాబాద్), కాల్వ శ్రీరాంపూర్.*

పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు బలపరిచిన 6 వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి భాకం సాయికిరణ్ కు వార్డు ప్రజలు స్వాగతం పలుకుతూ బ్రహ్మరథం పడుతున్నారు. యువ నాయకుడు, యువ కిశోరం సాయికిరణ్ గడపగడపకు తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాలను వివరిస్తూ పెద్దపెల్లి ఎమ్మెల్యే విజ్జన్న చేస్తున్న అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రచారంలో జోరుగా దూసుకెళ్తున్నారు. యువతకు అవకాశం ఇవ్వాలని ఓటర్లను అభ్యర్థిస్తూ యువతతోనే అన్ని పనులు జరుగుతాయని ప్రతి ఒక్కరు ఆశీర్వదించి కాంగ్రెస్ పార్టీ చేయి గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఆరో వార్డు ప్రజలను ఇంటింటా తిరిగి ఓట్లను వేయాలని ప్రచారం నిర్వహిస్తున్నారు. ఎమ్మెల్యే విజ్జన్న ఆధ్వర్యంలో ఆరో వాడను అన్ని రకాలుగా అభివృద్ధి పరిచి కాలనీ ప్రజలకు అందుబాటులో ఉంటూ ఏ సమస్య వచ్చినా తప్పకుండా పరిష్కరిస్తానని ఓటర్లను అభ్యర్థిస్తూ ప్రచారం నిర్వహిస్తున్నారు. ఆరవ వార్డ్ ప్రజలు యువ నాయకుడు సాయి కిరణ్ కు పూర్తి మద్దతు తెలుపుతూ అందరూ ఏకతాటి పై గెలిపిస్తామని ప్రజలు పూర్తి మద్దతు తెలుపుతున్నారు. అందరితో కలిసిమెలిసి ఒక్కడిగా ఉండే యువ నాయకుడు సాయి కిరణ్ కు ప్రజలు సంపూర్ణ మద్దతు తెలుపుతూ సాయికిరణ్ విజయానికి కృషి చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రతి ఇంటికి ఉచిత విద్యుత్తు, ఇందిరమ్మ ఇల్లు, గ్యాస్ సబ్సిడీ, మహిళలకు ఉచిత ఆర్టీసీ ప్రయాణం , రైతులకు రుణమాఫీ, తదితర సంక్షేమ పథకాలను ప్రజలందరికీ అందిస్తుందని కాంగ్రెస్ పార్టీకి చేతు గుర్తుకు ఓటు వేయాలని ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహిస్తున్నారు.



## 8వ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థికి ప్రజల బ్రహ్మరథం

### ప్రచారంలో దూసుకుపోతున్న తోట గంగాధర్

*కోరుట్ల, ప్రభాతవార్త :*



మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా కోరుట్ల పట్టణంలోని 8వ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి తోట గంగాధర్ ప్రచారములో అందరికన్నా ముందున్నారు. జువ్వాడి నర్సింగ రావు అండదండల తో ప్రచారంలో ఆయన ముందకు సాగుతున్నారు. వార్డు పరిధిలోని అన్ని వర్గాల వారు గంగాధర్ వెంట మేమున్నామంటూ స్వతహాగా వారే ప్రచారం చేస్తున్నారు. వార్డు పరిధిలోని పలు వీధుల్లో ప్రచారాన్ని నిర్వహించారు.

## దూసుకెళ్తున్న జనసేనాని శ్రావణి

*కరీంనగర్ కార్పొరేషన్, ప్రభాతవార్త:*

ప్రచారం కొత్త పుంతలు తొక్కిస్తూ వార్డు ప్రజల దీవెనలతో దూసుకెళుతున్నారు 38వ డివిజన్ జనసేన పార్టీ అభ్యర్థి శ్రావణి కిషోర్. డివిజన్ సమస్యలు తీర్చడం కోసం పోటీలో నిలుచున్నానని, తాను ప్రజల సేవకురాలినే తప్ప, పెత్తనం చెలాయించే వ్యక్తిని కానని చెపుతూ అవకాశం ఇవ్వాలని అన్నారు. తమ నాయకుడి ఆదేశాలతో ప్రజల వద్దకు పాలన అమలు చేస్తామంటూ, జనసేనకు అవకాశం ఇవ్వాలని ప్రజలను కోరారు. చదువుకున్న వ్యక్తికి అవకాశం ఇస్తే అభివృద్ధి చెందుతుందని అన్నారు. డివిజన్ ప్రజలు స్వచ్ఛందంగా శ్రావణి కిషోర్ గెలుపు కోసం ప్రచారంలో పాల్గొనడం గమనార్హం.



## విభిన్న రంగాల్లో మహిళలకు చక్కటి ఆదాయ మార్గాలు

### కలెక్టర్ పమేలా సత్పతి

*కరీంనగర్ కలెక్టరేట్, ప్రభాతవార్త:*

మహిళలు విభిన్న రంగాల్లో ఉపాధి మార్గాలను ఎంచుకుని ఆర్థిక సాధికారత సాధించాలని కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. జిల్లా మత్స్యశాఖ సహకారంతో కరీంనగర్ మహిళా మత్స్య పారిశ్రామిక సహకార సంఘానికి చెందిన 19 మంది సభ్యులు అలంకరణ చేపల పెంపకం, ఉత్పత్తి రంగంలో ఆంధ్రప్రదేశ్ లోని కాకినాడలో గల రాష్ట్ర ఫిషరీస్ టెక్నాలజీ సంస్థలో మూడు రోజుల శిక్షణ పూర్తి చేసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ పమేలా సత్పతిని క్యాంపు కార్యాలయంలో కలిసి స్వయంగా తయారు చేసిన అక్వేరియం, అలంకరణ చేపను అందించారు. కలెక్టర్ మాట్లాడుతూ మహిళలు కొన్ని రంగాలను మాత్రమే ఉపాధి మార్గాలుగా ఎంచుకుంటున్నారని, దీనివల్ల పోటీ ఎక్కువగా ఉంటుందన్నారు. విభిన్న రంగాల్లో చక్కటి ఉపాధి, ఆదాయ మార్గాలు ఎన్నో ఉన్నాయని తెలిపారు. అలంకరణ చేపల ఉత్పత్తి, పెంపకంలో మంచి డిమాండ్ ఉన్నందున కరీంనగర్ జిల్లా మహిళా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం సభ్యులను ఆంధ్రప్రదేశ్లోని కాకినాడలో శిక్షణకు పంపించినట్లు తెలిపారు. అక్వేరియంలో పెంచుకునే అలంకరణ చేపల రకాలు, సంతాన ఉత్పత్తి విధానం, పెంపకం, ఆహారం, పెంచడానికి అనువైన నీరు, వాతావరణం వంటి విధానాలపై వీరు శిక్షణ పూర్తి చేసుకున్నారని తెలిపారు. అలంకరణ చేపలకు అందించాల్సిన ఆహారం స్వయంగా తయారు చేసే విధానం, అక్వేరియంల తయారీ, చేపల ప్యాకింగ్ వంటి అనేక విషయాల్లో సంఘం సభ్యులు శిక్షణ పొందారని తెలిపారు. భవిష్యత్తులో వీరు సొంతంగా ఉపాధి అలంకరణ చేపల పెంపకం, ఉత్పత్తి ద్వారా మంచి ఆదాయ మార్గాలను పొందవచ్చని తెలిపారు. తద్వారా ఆర్థిక సాధికారత సాధించగలరని ఆశాభావం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో ఇలాంటి విభిన్న రంగాల్లో మరింత మందికి శిక్షణ ఇప్పించి మహిళల ఆర్థిక సాధికారతకు కృషి చేస్తామని వెల్లడించారు. కార్యక్రమంలో జిల్లా మత్స్యశాఖ అధికారి విజయ భారతి, ఫీల్డ్ ఆఫీసర్ అశోక్, ఎఫ్.డి.ఓ మంజుల పాల్గొన్నారు.



## మండల అభివృద్ధి అధికారి గుండె బాబు సేవలకు అభినందనలు...

### -- స్నేహ సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘన సన్మానం

*కమలాపూర్, ప్రభాత వార్త:*

కమలాపూర్ మండల అభివృద్ధి అధికారి గుండె బాబును స్నేహ సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. 2023 అక్టోబర్లో సర్పంచుల పదవీకాలం ముగియడంతో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడడంతో సర్పంచుల ఎన్నికలు వాయిదా వేస్తూ గ్రామ పంచాయితీలకు ప్రత్యేక అధికారులను నియమించారు. కానిపర్తి, శంభునిపల్లి, కమలాపూర్ గ్రామపంచాయతీలకు ప్రత్యేక అధికారిగా ఎంపీడీవో గుండె బాబు నియమితులయ్యారు. దాదాపు రెండు సంవత్సరాలు ప్రత్యేక అధికారిగా తన విధి నిర్వహణలో క్రమశిక్షణతో నిజాయితీగా ప్రభుత్వం తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా విధులను సక్రమంగా నిర్వర్తించారు. ఏ గ్రామంలో అయినా ఎలాంటి సమస్య అయినా తన దృష్టికి రాగానే వెంటనే అక్కడికక్కడ పరిష్కరించేవారు. కమలాపూర్ మండలంలో మంచి పేరు సంపాదించుకున్నారు. అలాంటి వ్యక్తిని స్నేహ సేవా ఫౌండేషన్ వారు గుర్తించి సన్మానించడం మంచిదని మండల ప్రజలు ఆనందాన్ని వ్యక్తం చేశారు. గుండె బాబు లాంటి అభివృద్ధి అధికారి మన మండలానికి రావడం మనం చేసుకున్న అదృష్టమని, అలాంటి వ్యక్తి సేవలు మనకు చాలా అవసరమని ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ సెక్రటరి కన్నెబోయిన కిరణ్, డైరెక్టర్ జనగాని సాంబయ్య, కన్నెబోయిన రవీందర్ పాల్గొన్నారు.



## ఆశీర్వదించండి అభివృద్ధి చూపిస్తాం సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి

*కరీంనగర్ కార్పొరేషన్, ప్రభాతవార్త:*

మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి విస్తృత ప్రచారం చేస్తూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించి ఆశీర్వదించాల్దిందిగా కోరుతున్నారు. శుక్రవారం పార్టీ అభ్యర్థులకు మద్దతుగా గడప గడపకూ కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను వివరిస్తూ ఓటు అభ్యర్థించారు. రాబోయే రోజుల్లో అనేక పథకాలు అమలులోకి వస్తాయని, అభివృద్ధి చేసి చూపిస్తామని అన్నారు . బిఆర్ఎస్ పాలకవర్గం అవినీతికి పాల్పడిందని, బీజేపీ నాయకులు మాయమాటలు చెప్పడం తప్ప ప్రజలకు చేసిందేమీ లేదని విమర్శించారు. ప్రజల నుండి విశేష ఆదరణ లభిస్తున్నదని, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు భారీ మెజారిటీతో విజయం సాధించడం ఖాయమని నరేందర్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రచారంలో పార్టీ కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## ఫిర్యాదుదారు వద్దకే న్యాయ సేవలు

*చిగురుమామిడి, ప్రభాత వార్త :*

చిగురుమామిడి మండల కేంద్రానికి చెందిన అనువోజు రాజేశ్వరి 2018 లో ప్రభుత్వ ఉపాధ్యాయుడైన తన కొడుకు పట్టించుకోవడం లేదని, మేయింటనెన్స్ ఇవ్వక పోవడంతో కుటుంబ పోషణ ఇబ్బంది అవుతుందని కోర్టులో కేసు వేసింది. కేసులో భాగంగా శుక్రవారం రోజున రాజేశ్వరి కోర్టుకు రావల్సి ఉండగా, తనకు పక్షవాతం వచ్చి అనారోగ్యం తో బాధపడుతూ అంబులెన్సు లో కరీంనగర్ ఎక్సైజ్ కోర్టుకు వచ్చింది. ఫిర్యాదు దారు ఆరోగ్య పరిస్థితి గమనించిన జిల్లా కోర్టు మెజిస్ట్రేట్ బానోత్ రాజేశ్వర్ రావ్ మానవతా దృక్పథం తో అంబులెన్సు లో వచ్చిన పక్షవాతంతో నిల్చోలేని స్థితిలో ఉన్న ఆమె దగ్గరికే వచ్చి ఆమె చెప్పిన వాయిస్ తీసుకున్నారు.



అనారోగ్యం తో బాధపడుతున్న ఫిర్యాదు దారు వద్దకే మెజిస్ట్రేట్ రావడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇందులో పబ్లిక్ ప్రాసిక్యూటర్ జి వీరస్వామి, చిగురుమామిడి పోలీస్ గణేష్ లు పాల్గొన్నారు.




## వరద కాల్వ నిర్మాణం బాధ్యత నాది..
## కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించండి.. ఓడితల ప్రణవ్

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:**


హుజురాబాద్ నియోజకవర్గంలో గత రెండు సంవత్సరాలుగా అసెంబ్లీ సాధారణ ఎన్నికలకు ముందు ఆచారణ ఆమోదయోగ్యంకానీ హామీలు ఇచ్చి కల్లబొల్లి కబుర్లతో నియోజకవర్గానికి ఏ ఒక్క మేలు జరగని పనులు చేపట్టకుండా అభివృద్ధిని పక్కన పెట్టి అరచకాలకు పాల్పడుతున్న నేతలు కావాలా..? ఇచ్చిన మాటకు కట్టుబడి ప్రజాసంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్న కాంగ్రెస్ పాలన కావాలా..? ప్రజలే నిర్ణయించుకోవాలని హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఓడితల ప్రణవ్ తీవ్రంగా విరుచుకుపడ్డారు. కొద్ది రోజుల్లో జరుగనున్న మున్సిపాలిటీ ఎన్నికలలో జమ్మికుంట, హుజురాబాద్ మున్సిపాలిటీలోని ఓటర్లు అత్యధిక మెజార్టీతో రెండు మున్సిపాలిటీలపై కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేసి రానున్న మూడు సంవత్సరాలలో అభివృద్ధి పనులను జరిపించుకోవాల్సిన బాధ్యత మనందరి ఉందని, ప్రజలు మాయమాటలకు మోసపోవద్దని ఓడితల ప్రణవ్ పిలుపునిచ్చారు. శుక్రవారం జమ్మికుంట పట్టణంలోని 6,7,8,9,10,11,1,2,3,13,14,15 వార్డులలో ఉదయం 7గంటల నుండి రాత్రి 7గంటల వరకు సుడిగాలిలా పర్యటించారు. ఆయన వెంట పిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి పత్తి కృష్ణారెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సుంకరి రమేష్, జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి గూడెపు సారంగపాణి, రాష్ట్ర ప్రచార కమిటీ నాయకులు సాయిని రవి, మాజీ జెడ్పిటిసి ఆరుకాల వీరేశలింగం, యండి జాకీర్‌లు పర్యటించారు. జమ్మికుంట పట్టణంలోని హౌసింగ్‌బోర్డు కాలనీ, మోత్కులగూడెం చౌరస్తాలో అశేశంగా తరలివచ్చిన ప్రజలను ఉద్దేశించి ప్రణవ్‌బాబు మాట్లాడుతూ అరచకాలు చేసే వ్యక్తులను పక్కనపెట్టాలని అభివృద్ధికి అడ్డునిలిచేవారికి ఓట్ల ద్వారా పట్టం కట్టలని ప్రణవ్‌బాబు పిలుపునిచ్చారు. దేశం మెచ్చేలా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని ఆయన కొనియాడారు. ఎన్నికలు వచ్చినప్పుడే బిఆర్ఎస్, బిజెపి పార్టీలకు అభివృద్ధి గుర్తుకువస్తుందని ప్రణవ్ బాబు ఎద్దేవచేసారు. గడిచిన రెండు సంవత్సరాల కాలంలో జమ్మికుంట మున్సిపాలిటీకి 15కోట్లు, హుజురాబాద్ మున్సిపాలటీకి 15కోట్లు నిధులు మంజూరు చేయించడం జరిగిందని, రానున్న రోజుల్లో మరిన్ని అభివృద్ధి పనులకు నిధులు తీసుకువచ్చే బాధ్యత తాను తీసుకుంటున్నానని ఇంచార్జి ఓడితల ప్రణవ్ ప్రజలకు హామీ ఇచ్చారు. పట్టణంలోని హౌసింగ్‌బోర్డు కాలనీ, అంబేద్కర్ కాలనీ ప్రాంతాలు వర్షకాలంలో వరదముంపుకు గురవుతున్న విషయాన్ని తాను స్వయంగా వచ్చి గుర్తించానని, ఆ బాధ ఎంటో తనకు తెలుసునని ప్రణవ్ అన్నారు. ఎన్ని లక్షల రూపాయలైన రానున్న రోజుల్లో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నదని, ఎంత నిధులైన కేటాయింపజేసి శాశ్వత వరదకాల్వ నిర్మింపజేసే బాధ్యత తనదని, హౌసింగ్‌బోర్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థితోపాటు పట్టణంలోని 30వార్డుల అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రణవ్‌బాబు ప్రజలకు విజ్ఞప్తి చేసారు. రాష్ట్ర ముఖ్యమంత్రితో హుజురాబాద్, జమ్మికుంట మున్సిపాలిటీలకు నిధులు తీసుకువచ్చే బాధ్యత నాది అని ప్రణవ్‌బాబు ప్రజలకు హామీ ఇచ్చారు. గడిచిన 12సంవత్సరాలలో బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉండి, కరీంనగర్ పార్లమెంట్ సభ్యునిగా బిజెపి అభ్యర్థి ఉండి ఎందుకు నిధులు తీసుకురాలేదని..? ఎవరు అడ్డుకున్నారని ప్రణవ్ బాబు సూటిగా ప్రశ్నించారు. శాసనసభ్యుడు కౌశిక్‌రెడ్డి నియోజకవర్గ అభివృద్ధి పక్కన పెట్టి లొల్లులు తప్ప అభివృద్ధిపై ద్యాసలేదని, ఆయన ఎమ్మెల్సీగా ఉన్నప్పుడు ఆయన ప్రభుత్వం ఉన్నప్పుడు నియోజకవర్గానికి ఏం చేసిండో ప్రజలు ప్రశ్నించాలని ప్రణవ్‌బాబు ప్రజలకు విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు పత్తి కృష్ణారెడ్డి మాట్లాడుతూ హౌసింగ్‌బోర్డు కాలనీలో ప్రజలు ప్రతి వర్షకాలం వల్ల ఎన్నో ఇబ్బందులకు గురవుతున్నారని, కాలనీలోని ఇద్దరు మున్సిపల్ చైర్మన్‌లు ఎందుకు వరద నీరు పరిష్కరించడానికి కృషి చేయాలేదని ఆయన సూటిగా ప్రశ్నించారు. కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించండి. వరద కాల్వ నిర్మాణం కోసం మీ అందరి వెంట నేను ఉండి.. వరద కాల్వ నిర్మింపజేస్తానని కృష్ణారెడ్డి హామీ ఇచ్చారు. ప్రణవ్‌బాబు సుడిగాలి పర్యటనలో 12మంది మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులుగా పోటి చేస్తున్న వారు ఎక్కడికక్కడ వేలాది మందితో హాజరైయ్యారు.



## వార్డు సభ్యునిగా ఓటేసి గెలిపించండి.. సేవకుడిగా పనిచేస్తా..
## 21వ వార్డులో దూసుకుపోతున్న ప్రేమ్‌సాయి..

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:**

ప్రజాస్వామ్యంలో ప్రజల ఓట్లద్వారా ఎన్నిక అవుతున్న నాయకులు ప్రజల పట్ల యజమానుల్లా వ్యవహరిస్తున్నారని ఒక్కసారిగా వార్డు కౌన్సిలర్‌గా తనను గెలిపిస్తే.. నాయకుడిగా కాకుండా జీవితకాలం సేవకుడిగా పనిచేస్తానని జమ్మికుంట మున్సిపాలిటీలోని 21వ వార్డు కౌన్సిలర్ నాగుల ప్రేమ్‌సాయి కాంగ్రెస్ పార్టీ నేతలతో, వార్డులోని ప్రజలతో కలిసి సుడిగాలిలా పర్యటిస్తున్నారు. గత 10 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తగా, ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకుంటూ తన వంతు బాధ్యతను నెరవేరుస్తున్నానని ప్రేమ్‌సాయి వెల్లడించారు. ఈ నెల 11న జరుగనున్న జమ్మికుంట మున్సిపాలిటీ ఎన్నికలలో 21వ వార్డు సభ్యునిగా తనను గెలిపిస్తే.. వార్డు సమగ్ర అభివృద్ధి తన వంతుగా కృషి చేస్తానని ఆయన శుక్రవారం వార్డులో ఇళ్ల ఇళ్ల తిరుగుతూ ప్రజలకు హామీ ఇచ్చారు. వార్డులోని గల్లీలలో సీసీ రోడ్లు, చక్కటి మురికికాల్వల నిర్మాణం, ఉన్న కాల్వల పరిశుభ్రత, పరిశుభ్రమైన మంచినీరు, విద్యుత్‌దీపాలు, ఇతర మౌలిక సదుపాయాలు వెనువెంటనే కల్పిస్తానని ప్రేమ్‌సాయి వార్డు ప్రజలకు హామీ ఇచ్చారు. ఆర్టిసీ బస్టాండ్ 21వ వార్డులో ఉండడం జరిగిందని, బస్టాండ్‌లో వచ్చి, పోయే ప్రయాణికులకు మంచినీటి సౌకర్యం, విద్యుత్ దీపాలు, మరుగుదొడ్ల సౌకర్యం పరిశుభ్రంగా ఉండే విధంగా కాలనీ ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కల్గకుండా అర్టిసీ అధికారుల దృష్టికి తీసుకెళ్లి, అర్టిసీ బస్టాండ్ పరిశుభ్రతకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. 21వ వార్డులో నివసిస్తున్న అర్హులైన పేదలందరికి రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, పెన్షన్లు ఇప్పించే బాధ్యతను కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా తాను తీసుకుంటున్నానని ఓడితల ప్రణవ్ ఆశీస్సులతో ఆరోగ్య పరంగా కష్టాల్లో ఉన్న ప్రతి కుటుంబానికి సిఎంఆర్ఎఫ్ నిధుల నుండి ఆర్థిక సహాయం, అర్హులైన పేద కుటుంబాలకు కళ్యాణలక్ష్మి, షాదిముబారక్ పథకాలు వారికి సకాలంలో అందేలా చూస్తానని ఒక్కసారి తనకు ఓటు వేసి ఆశీర్వదించాలని నాగుల ప్రేమ్‌సాయి ఓటర్లకు చేతులెత్తి అభివాదం చేసారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి గూడెపు సారంగపాణి, మార్కెట్ డైరెక్టర్ రాజేశ్వర్‌రావు, నాగుల శ్రీనివాస్, నాగుల వేణుగోపాల్‌తో పాటు పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆయన వెంట సుడిగాలిలా పర్యటించారు.



## విద్యార్థులకు ఉచిత దుస్తుల పంపిణీ

**కమలాపూర్, ప్రభాత వార్త:**

కమలాపూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు హుజురాబాద్ పట్టణానికి చెందిన వ్యాపారవేత్త గోలి శ్రీనివాస్ ఉచితంగా దుస్తులు అందజేశారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల ముఖాల్లో చిరునవ్వులు వెల్లివిరిసాయి. ఈ కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ సర్పంచ్ పబ్బు సతీష్ శ్రీనివాస్ దాతృత్వాన్ని కొనియాడారు. విద్యార్థులకు దుస్తులు అందించడం ద్వారా వారి చదువుకు సహకరించినట్లవుతుందని, అదే



విధంగా సమాజంలో ఉన్నత విలువలను నాటుతున్న శ్రీనివాస్‌కు ఇదే సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు అన్నమ్మ, ఉపాధ్యాయులు వీరబ్రహ్మేంద్ర చారి, సుజాత లక్ష్మణరెడ్డి, సంజీవరెడ్డి, అబ్దుల్లా, అనిల్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులకు దుస్తులు అందించడం తనకు ఆనందాన్ని ఇస్తుందని, భవిష్యత్తులో కూడా విద్యార్థులకు అండగా ఉంటానని తెలిపారు.

## పనిచేసే వారికి పట్టం కట్టండి...
### ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త :**

హుజురాబాద్ మున్సిపాలిటీ అభివృద్ధి కోసం కష్టపడి పనిచేసే వారికి కొత్త వారైనా పాతవారైనా పట్టం కట్టాలని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. శుక్రవారం రాత్రి హుజురాబాద్ డీసీఎంఎస్ కాంప్లెక్స్ సూపర్ బజార్ చౌరస్తా ఇందిరానగర్ చౌరస్తాలలో ఆయన కార్నర్ మీటింగ్లు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఎన్నో వాగ్దానాలు చేసి గద్దెనెక్కిన తర్వాత వాటన్నిటిని పక్కన పెట్టేసిందని అన్నారు. కేవలం మహిళలకు ఉచిత బస్సు తప్ప ఎలాంటి ప్రయోజనాలు కలిగించే పనులు చేయలేదన్నారు. అన్ని రంగాల్లో పరిపాలన వైఫల్యం వల్ల పూర్తిగా రాష్ట్రం దెబ్బతిందని, ముఖ్యమంత్రి భాష వల్ల రాష్ట్ర ప్రతిష్ట దిగజారింది అన్నారు. హుజురాబాద్ మునిసిపల్ అభివృద్ధి కోసం బి.ఆర్.ఎస్. అభ్యర్థులను గెలిపించాలని ఆయన కోరారు. బిజెపి, కాంగ్రెస్ పార్టీలు అవినీతిలో భాగం పంచుకుంటున్నారని అందుకే ఒకరికొకరు సహాయం చేసుకుంటున్నారని అన్నారు. హుజురాబాద్ మున్సిపాలిటీలో తిరిగి గులాబీ జెండా ఎగిరేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు పో రెడ్డి ౹శతన్ రెడ్డి, చందా గాంధీ, మల్లారెడ్డి, వార్డు అభ్యర్థులు తలకొక్కుల శ్యామల, వెన్నంపల్లి లావణ్య, మొలుగురు సృజన, ముక్క రమేష్, పుల్లూరి శారద, తదితరులు పాల్గొన్నారు



## మండల ప్రజల రక్షణే మొదటి లక్ష్యం
## -- ఎస్ఐ ఆవుల తిరుపతి

**వీణవంక, ప్రభాత వార్త:**

వీణవంక మండల ప్రజల భద్రతే తమ మొదటి లక్ష్యమని వీణవంక పోలీస్ అధికారి ఆవుల తిరుపతి స్పష్టం చేశారు. రోడ్డు భద్రతను దృష్టిలో ఉంచుకొని వీణవంక మండలంలో నెలకొన్న సమస్యలపై స్పందించిన ఆయన, ఈ విషయాన్ని టిజిఎండిసి కరీంనగర్ అధికారులకు ఇప్పటికే తెలియజేశామని తెలిపారు. ఇసుక రీచ్‌ల నుంచి భారీ వాహనాల నిరంతర రాకపోకల కారణంగా రహదారులపై తీవ్రమైన దుమ్ము లేచి పరిసర ప్రాంతాలు పూర్తిగా దుమ్ముతో కప్పబడుతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని, రోడ్డు పక్కన ఉన్న పంటలపై దుమ్ము కూర్చడంతో పంటలు దెబ్బతింటున్నాయని రైతులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. ఈ పరిస్థితి ప్రజల ఆరోగ్యానికి కూడా ముప్పుగా మారుతోందని పేర్కొన్నారు. అదే విధంగా ఇసుక రవాణా చేసే లారీలకు సరైన పార్కింగ్ స్థలాలు లేకపోవడంతో లారీలు రోడ్డుపక్కనే నిలిపివేయాల్సి వస్తోందని, దీని వల్ల సాధారణ రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతోందని అన్నారు. ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు, పాదచారులు ప్రమాదాలకు గురయ్యే పరిస్థితి ఏర్పడుతోందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

ఈ నేపథ్యంలో ప్రజా భద్రత, రైతుల హితం, రహదారి సౌకర్యం దృష్టిలో ఉంచుకొని కింది చర్యలు తక్షణమే చేపట్టాలని సంబంధిత అధికారులను కోరినట్లు తెలిపారు. ఇసుక రీచ్‌ల సమీపంలో లారీలకు తగిన పార్కింగ్ స్థలాలు తక్షణమే ఏర్పాటు చేయాలని, రోడ్డుపై దుమ్ము



కాలుష్యాన్ని నియంత్రించేందుకు రోజుకు కనీసం మూడు సార్లు నీటిని చల్లే విధంగా చర్యలు తీసుకోవాలని ట్రాఫిక్ అంతరాయం లేకుండా రవాణా సక్రమంగా సాగేలా కఠిన పర్యవేక్షణ ఏర్పాటు చేయాలని తెలిపారు. ప్రజల ప్రాణాలు, రైతుల జీవనోపాధి రహదారి భద్రత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యయానికి తావులేదని ఎస్ఐ స్పష్టం చేశారు.

# మున్సిపల్ ఎన్నికలకు పటిష్ట బందోబస్తు

**-రామగుండం సి.పి. అంబర్ కిషోర్ ఝా**

**-పెద్దపల్లిలో పోలింగ్ కేంద్రాల తనిఖీ.. ఓటర్లకు భరోసా**

పెద్దపల్లి, ప్రభాతవార్త:

ఈ నెల 11వ తేదీన జరగబోయే మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో పెద్దపల్లి పట్టణంలోని పలు పోలింగ్ కేంద్రాలను రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా శుక్రవారం సందర్శించారు. ఎన్నికల నిర్వహణ కోసం చేపట్టిన భద్రతా ఏర్పాట్లను ఆయన స్వయంగా పర్యవేక్షించి, పోలింగ్ కేంద్రాల వద్ద బారికేడ్ల ఏర్పాటు, ఓటర్ల సౌకర్యార్థం తీసుకోవాల్సిన చర్యలపై క్షేత్రస్థాయి అధికారులకు తగు సూచనలు జారీ చేశారు. అనంతరం సి.పి. మాట్లాడుతూ ప్రజలు ఎటువంటి ఆందోళన చెందకుండా ప్రశాంతమైన వాతావరణంలో తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని కోరారు. ఎన్నికల ప్రక్రియ అంతా పారదర్శకమైన, భద్రతతో కూడిన వాతావరణంలో జరిగేలా పోలీస్ యంత్రాంగం నిరంతరం



పనిచేస్తుందని ఆయన ప్రజలకు భరోసా ఇచ్చారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బందోబస్తును పటిష్టం చేయాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి డీసీపీ బి.రామ్ రెడ్డి, ఏసీపీ జీ.కృష్ణ, సిఐ కె. ప్రవీణ్ కుమార్, ఎస్సై జె. లక్ష్మణ్ రావు, ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించాలి

**-పోలింగ్ సిబ్బంది సమన్వయంతో పనిచేయాలి**

**-అదనపు కలెక్టర్ జె. అరుణ**

గోదావరిఖని ,ప్రభాతవార్త:



ఫిబ్రవరి 11న జరగనున్న మున్సిపల్ ఎన్నికలు ప్రశాంతంగా, సాఫీగా నిర్వహించేందుకు పోలింగ్ సిబ్బంది పూర్తి స్థాయిలో సహకరించాలని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ జె. అరుణ శ్రీ కోరారు. ఎన్టీపీసీ, పీటీఎస్ కాకతీయ కళ్యాణ మండపంలో ప్రిసైడింగ్ అధికారులు, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు రెండో విడత శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఓటర్లు, అభ్యర్థులు, ఏజెంట్లు, సిబ్బంది అందరినీ సమన్వయం చేసుకుంటూ పోలింగ్ ప్రక్రియ ఎలాంటి అవాంతరాలు లేకుండా జరిగేలా ప్రిసైడింగ్ అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ఓటరు గుర్తింపు తప్పనిసరిపోలింగ్ కేంద్రాల్లో ప్రిసైడింగ్ అధికారులు, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులతో పాటు ఇతర



సహాయక సిబ్బంది కూడా విధులు నిర్వహిస్తారని తెలిపారు. ఓటర్లు ఒరిజినల్ గుర్తింపు కార్డు చూపించిన తరువాతనే ఓటు వేసేందుకు అనుమతించాలని స్పష్టం చేశారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో వెబ్‌కాస్టింగ్‌కు ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. విధులపై స్పష్టఈ శిక్షణా తరగతుల్లో శిక్షకులు కేడం శ్రీనివాస్, జె. శ్రీనివాస్‌లు పోలింగ్ రోజు ప్రిసైడింగ్ అధికారులు, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులు నిర్వర్తించాల్సిన విధులు, తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకటస్వామి, అసిస్టెంట్ కమిషనర్ వెంకటేశ్వర్లు, రెవెన్యూ అధికారి ఆంజనేయులు, సూపరింటెండెంట్ పబ్బాల శ్రీనివాస్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ శంకర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## పేద బిడ్డల ఉన్నత చదువులకై ఆర్థిక సహాయం

మాస్ సంస్థ జిల్లా ఇంచార్జి సంటి వినీత్

ఓదెల,ప్రభాతవార్త:

దళిత ఎద బిడ్డల అభున్నతే లక్ష్యంగా మాస్ సంస్థ ( మహా ఆది సేవ సంస్థ) పనిచేస్తుందని సంస్థ పెద్దపల్లి జిల్లా ఇంచార్జి సంటి వినీత్ అన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీరాంపూర్ మండలం కూనారం గ్రామానికి చెందిన బోడుకుల సంపత్ కొద్ది కాలం క్రితం మరణించగా వారి కి ఇద్దరు పిల్లలు, కొడుకు, కూతురు వారి తల్లి కుటుంబ పోషణ కొరకు ఓదెల మండల కేంద్రం లో నీ తల్లి గారి ఇంటి వద్ద ఉంటూ, కూలీ పనులు చేసుకుంటూ ఇద్దరు పిల్లలను చదివిస్తున్నారు. కుమారుడు బోడకుల అభిరామ్ బాల్యం నుండి రుక్మాపూర్ సైనిక్ పాఠశాల లో చదివి హైదారాబాద్ లోని జవహర్ లాల్ నెహ్రూ ఫైన్ ఆర్ట్స్ విశ్వ విద్యాలయం లో ఫైన్ ఆర్ట్స్ డిగ్రీ చదువుతున్నాడు తల్లీ కూలీ పనుల ఆదాయం పై ఆధారపడి ఉన్నత చదువులు చదువుతున్న అభిరామ్ నేపథ్యం తెలుసుకున్న సంస్థ సభ్యులు బోడికేల భద్రయ్య మాస్ సంస్థ ( మహా ఆది సేవ సంస్థ) దృష్టికి కి తీసుకురాగా, అభిరామ్ హాస్టల్ వసతి నిమిత్తం రూ15 వేలు



అభిరామ్ తల్లి కి స హా య ం చేసినట్లు మాస్ సంస్థ పెద్దపల్లి జిల్లా ఇంచార్జి సంటి వినీత్ తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డా. బి ఆర్ అంబేడ్కర్ పిలుపైన " పే బ్యాక్ టు ది సొసైటీ" అనే సిద్ధాంతం మీద మాస్ సంస్థ గత 6 సంవత్సరాలు గా రెండు తెలుగు రాష్ట్రాల్లో దాదాపు 250 మంది నిరుపేద దళిత విద్యార్థుల ఉన్నత చదువులకు 33,66,173/ ( 33 లక్షల 66 వేలు) ఆర్థిక సహాయం చేసినట్లు తెలిపారు. జిల్లా లో నీ దళిత విద్యార్థులకు ఆర్థిక సహాయం కొరకు 7569933844 ఫోన్ నంబర్ కి సంప్రదించాలి అని అన్నారు. ఈ కార్యక్రమం లో మాస్ సంస్థ సభ్యులు (ఏవో) బిర్రు భాస్కర్, తాళ్లపెల్లి సునీల్ పాల్గొన్నారు.

## ఎన్నికల విధుల్లో ఉన్న సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ అవకాశం

గోదావరిఖని ,ప్రభాత వార్త: రామగుండం నగర పాలక సంస్థ పరిధిలో ఓటరుగా నమోదై, మున్సిపల్ ఎన్నికల విధుల్లో పాల్గొంటున్న ప్రభుత్వ సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం కల్పించారు. ఈ మేరకు ఈ నెల 7, 8 తేదీల్లో ప్రత్యేక కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు నగర పాలక సంస్థ కమిషనర్ తెలిపారు. ఎన్టీపీసీ, టిటిఎస్‌లోని ఎంప్లాయీ డెవలప్మెంట్ సెంటర్ మిలీనియం హాల్‌లో ఈ పోస్టల్ బ్యాలెట్ కేంద్రం పనిచేయనుంది. ఉదయం 10.30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు సిబ్బంది తమ దరఖాస్తులను సమర్పించి, ఓటు హక్కు వినియోగించుకోవచ్చని తెలిపారు. పోస్టల్ బ్యాలెట్‌కు దరఖాస్తు చేసుకునే వారు నిర్ణీత ప్రొఫార్మాలో దరఖాస్తు పూరించి, ఓటరు గుర్తింపు కార్డు, ఉద్యోగి గుర్తింపు కార్డు, ఎన్నికల విధుల కేటాయింపు ఉత్తర్వుల ప్రతులను జతచేసి సమర్పించాల్సి ఉంటుందని అధికారులు స్పష్టం చేశారు. ఎన్నికల విధుల్లో ఉన్న అర్హులైన సిబ్బంది ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నగర పాలక సంస్థ కోరింది.




## కరీంనగర్ బీసీ స్టడీ సర్కిల్‌లో ఉచిత ఐఎల్టిఎస్ శిక్షణ

పెద్దపల్లి, ప్రభాతవార్త:

విదేశాల్లో ఉన్నత విద్యను అభ్యసించాలని ఆకాంక్షించే విద్యార్థులకు కరీంనగర్ బీసీ స్టడీ సర్కిల్ శుభవార్త వినిపించింది. అంతర్జాతీయ స్థాయిలో ఆంగ్ల భాషా నైపుణ్యాలను అంచనా వేసే ఐఎల్టిఎస్ పరీక్ష కోసం ఉచిత కోచింగ్‌ను అందించనున్నట్లు స్టడీ సర్కిల్ డైరెక్టర్ డాక్టర్ రవికుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ శిక్షణకు సంబంధించి అభ్యర్థులకు అవగాహన కల్పించేందుకు ఈ నెల 9వ తేదీ, సోమవారం నాడు బీసీ స్టడీ సర్కిల్ కార్యాలయంలో ప్రత్యేక ఓరియంటేషన్ ప్రోగ్రామ్ నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో విదేశీ విద్య, ఉద్యోగ అవకాశాలు, అంతర్జాతీయ విశ్వవిద్యాలయాలలో ప్రవేశానికి అవసరమైన మెళకువలపై నిపుణులు అవగాహన కల్పిస్తారు. కరీంనగర్, జగిత్యాల, మరియు పెద్దపల్లి జిల్లాలకు చెందిన డిగ్రీ ఉత్తీర్ణులైన వారు లేదా ప్రస్తుతం ఫైనల్ ఇయర్ చదువుతున్న విద్యార్థులు ఈ ఉచిత శిక్షణకు అర్హులు. ఇప్పటికే దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు సోమవారం నాటి కార్యక్రమానికి తప్పనిసరిగా హాజరు కావాలని డైరెక్టర్ సూచించారు. ఆసక్తి గల అభ్యర్థులు తమ పదవ తరగతి, ఇంటర్, డిగ్రీ సర్టిఫికెట్లతో పాటు కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు, ఆధార్ కార్డు మరియు రెండు పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలను తీసుకుని నేరుగా బీసీ స్టడీ సర్కిల్ కరీంనగర్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవచ్చు. ఇతర వివరాల కోసం అభ్యర్థులు 04024071178 లేదా 08782268686 నంబర్లను సంప్రదించాల్సిందిగా కోరారు.

## అంతర్గత ఫిర్యాదుల కమిటీలు ఏర్పాటు చేయాలి

సహాయ కార్మిక అధికారి కే. హేమలత

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

పని ప్రదేశాలలో మహిళలపై లైంగిక వేధింపుల నిరోధక చట్టం 2013 ప్రకారం జిల్లాలోని అన్ని సంస్థల్లో అంతర్గత ఫిర్యాదుల కమిటీలు ఏర్పాటు చేయాలని సహాయ కార్మిక అధికారి కే. హేమలత శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 10 మందికి మించి పని చేస్తున్న అన్ని ప్రైవేటు, సంఘటిత, అసంఘటిత రంగ సంస్థలు, వ్యాపార, వాణిజ్య దుకాణ సముదాయాల్లో ఈ కమిటీలు ఏర్పాటు చేయడం చట్టరీత్యా తప్పనిసరి అని పేర్కొన్నారు. ఏర్పాటు చేసిన కమిటీ సభ్యుల వివరాలను ప్రభుత్వం ప్రత్యేకంగా రూపొందించిన వెబ్ పోర్టల్‌లో నమోదు చేయాలని సూచించారు. నిబంధనలు అతిక్రమించి కమిటీలు ఏర్పాటు చేయని సంస్థల యాజమాన్యాలపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడంతో పాటు జరిమానా విధించడం జరుగుతుందని ఆమె హెచ్చరించారు.

## వార్డు సభ్యులకు ఘన సన్మానం

జూలపల్లి,ప్రభాతవార్త:



జూలపల్లి మండలం పెద్దాపూర్ గ్రామానికి చెందిన గౌడ సంఘము సభ్యులు తమ గౌడ కులం నుండీ వార్డు సభ్యులుగా గెలుపొందిన తీగల అశోక్, బుర్ర పద్మ మహేష్, రంగు రాజ్ కుమార్ చంద్రకళ లను గౌడ సంఘము అధ్యక్షులు పల్లె రాములు,కార్యవర్గం సంఘ సభ్యులు కలిసి శుక్రవారం శాలువా తో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇలాగే రాజకీయ స్ఫూర్తితో యువకులు ముందుకు వెళ్ళాలి అని రాజకీయంగా ఎదగాలని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఉయ్యాల శ్రీనివాస్,పనుగట్ల కనకయ్య,బత్తిని సత్తయ్య,అమరగాని లింగయ్య, ఉయ్యాల వెంకటేశం,గుండు నరేష్,పురేళ్ళ నర్సయ్య,బుర్ర నర్సయ్య, మల్కాపురం సత్తయ్య,గున్నాల రాజు,తిరుపతి,నర్సయ్య,సంపత్, శ్రీకాంత్,లచ్చయ్య,శంకరయ్య సభ్యులు పాల్గొన్నారు.

## పశు వైద్య శిబిరాన్ని వినియోగించుకోవాలి :సర్పంచ్ ప్రభాకర్

ఓదెల, ప్రభాతవార్త:

ఓదెల మండలంలోని నాంసానిపల్లి గ్రామంలో సర్పంచ్ గంగిశెట్టి ప్రభాకర్ ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ క్యాంప్ జాతీయ పశు వైద్య శిబిరాన్ని ప్రారంభించినారు ఈ సందర్భంగా గ్రామంలో పశువులకు చూడి పరీక్షలు చేసి అలాగే దూడలకు నట్టల నివారణ మందులు, మినరల్ మిక్చర్ ప్యాకెట్లు ఉచితంగా పంపిణీ చేశారు అనంతరం సర్పంచ్ ప్రభాకర్ మాట్లాడుతూ పాడి గేదెలు ఉన్న రైతులు అందరూ వాటికి చికిత్సలు చేయించి నట్టల నివారణ మందులు ఉచితంగా అందజేశారు ఈ క్యాంపును పాడి గేద రైతులు అందరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో డాక్టర్ కవిత ప్రొఫెసర్ వెటర్నరీ సైన్స్ కాలేజ్, రాజేంద్రనగర్ ఓదెలమండల పశు వైద్యాధికారి టి మల్లేశం సర్పంచ్ గంగిశెట్టి ప్రభాకర్ ఉప సర్పంచ్ లావణ్య శ్రీకాంత్ పంచాయతీ కార్యదర్శి జి.శంకర్ తోపాటు పాలకవర్గ సభ్యులు పశు వైద్య సిబ్బంది అగ్నివేష్ నాగరాజ్ గోపాలమిత్ర శ్రీపతి మహేష్ నక్క శ్రీనివాస్,పాడి రైతులు పాల్గొన్నారు

# సీఎం కప్ నియోజకవర్గ స్థాయి క్రీడలను ప్రారంభించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

చొప్పదండి ప్రభాతవార్త,

మండల పరిధిలోని రుక్మాపూర్ సైనిక్ స్కూల్లో చొప్పదండి నియోజకవర్గ స్థాయి క్రీడలను శాసనస సభ్యుడు మేడిపల్లి సత్యం ప్రారంభించారు . చొప్పదండి నియోజకవర్గం లోని మల్యాల,కోడిమ్యాల, బోయిన్ పల్లీ గంగాధర రామడుగు,చొప్పదండి మండలాలలో ఎంపికైన మండల జట్ల క్రీడాకారులు 350 మంది ఈ క్రీడోత్సవంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా క్రీడలను ప్రారంభించిన శాసనసభ్యులు మేడిపల్లి సత్యం మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో క్రీడాకారులను వెలికి తీసి జాతీయ, అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులుగా తయారు చేసే ఉద్దేశంతో ఈ సీఎం కప్ క్రీడ



లను నిర్వహిస్తున్నామని తెలిపారు. యువకులు అందరూ క్రీడల్లో పాల్గొని తన తమ ఆరోగ్యాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రుక్మా పూర్ సర్పంచ్ కే శ్రీనివాస్ ఎమ్మార్వో నవీన్ కుమార్,, మండల విద్యాధికారి పి మోహన్, సైనిక్ స్కూల్ ప్రిన్సిపాల్ తిరుపతి, చొప్పదండి స్కూల్ గేమ్ ఫెడరేషన్ సెక్రెటరీ కె కృష్ణ, పిఈటి అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు బాబు శ్రీనివాస్ కోడిమ్యాల ఎస్ జి ఎఫ్ సెక్రెటరీ రాజా మల్లయ్య, రామడుగు ఎస్ జి ఎఫ్ సెక్రెటరీ దత్తాత్రేయ, మల్యాల ఎస్ జి ఎఫ్ సెక్రెటరీ విశ్వప్రసాద్, బోయిన్ పల్లి ఎస్జీఎఫ్ ప్రభాకర్ ఆరు మండలాలకు చెందిన వ్యాయామ విద్య ఉపాధ్యాయులు ఈ క్రీడా కార్యక్రమములో పాల్గొన్నారు బాలురకు కబడ్డీ, కోకో, వాలీబాల్, అథ్లెటిక్స్, క్రీడాంశాల్లో క్రీడలు నిర్వహించడం జరిగినది నియోజకవర్గ స్థాయిలో ఎంపికైన క్రీడాకారులను జిల్లా స్థాయి క్రీడలకు ఎంపిక చేస్తారు

చొప్పదండి వార్త



# బండి సంజయ్ కి భయపడే చొప్పదండిలో సీఎం సభ

## మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ బిఆర్ఎస్ విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్

చొప్పదండి ప్రభాతవార్త,



అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవం పేరిట చొప్పదండి మండలం గుమ్లాపూర్ లో గురువారం నిర్వహించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సభ అట్టర్ ఫ్లాప్ అయిందని మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ బిఆర్ఎస్ విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షులు గెల్లు శ్రీనివాస్ యాదవ్ పేర్కొన్నారు. చొప్పదండిలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కరీంనగర్ లో కరీంనగర్ పార్లమెంట్ సభ్యుడు బండి సంజయ్ కి భయపడే ముఖ్యమంత్రి కరీంనగర్ లో సభ నిర్వహించక చొప్పదండిలో నిర్వహించాడని ఆయన ఆరోపించారు. గుమ్లాపూర్ లో నిర్వహించిన సమావేశంలో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు ల పేర్లు లేకుండా ఏనాడూ ఏ మాట మాట్లాడాలని మరోసారి నిరూపించుకున్నాడని పేర్కొన్నారు. సాక్షాత్తు ముఖ్యమంత్రి మాట్లాడుతుండగానే ఆయన ప్రసంగంలో ఎలాంటి పసలేదని ప్రజలు వెళ్లిపోవడం సిగ్గుచేటని ఆయన పేర్కొన్నారు. గత రెండేళ్లలో చొప్పదండి నియోజకవర్గం తెచ్చిన నిధులు గుండు సున్నా అని ఆయన పేర్కొన్నారు. . సమావేశంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ ఏనుగు రవీందర్ రెడ్డి ,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్లు ఆరేళ్ల చంద్రశేఖర్ గౌడ్, గడ్డం చుక్కారెడ్డి ,మాజీ జెడ్పిటిసి మాచర్ల సౌజన్య వినయ్ కుమార్, బి ఆర్ ఎస్ పార్టీ పట్టణ శాఖ అధ్యక్షుడు బత్తిని సంపత్, నాయకులు నలుమాచు రామకృష్ణ, గొల్లపల్లి శ్రావణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఇంటింటా ప్రచారం

చొప్పదండి ప్రభాతవార్త,



చొప్పదండి పురపాలక సంఘం ఎన్నికలలో భాగంగా 12వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ బలపరచిన ముద్దం రాజేశ్వరి తిరుపతి గౌడ్ కి మద్దతుగా ఇంటింటి ప్రచారం ఎమ్మెల్యే మెడిపల్లి సత్యం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అభివృద్ధి, సంక్షేమం రెండూ జోడు గుర్రాళ్ల పరుగులు పెడుతున్నాయని, కాంగ్రెస్ పార్టీ బలపరచిన అభ్యర్థులకు ఓటేసి చొప్పదండి పట్టణాన్ని అభివృద్ధి చేసే అవకాశం కల్పించాలని కోరారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి టైక్వాండో పోటీలలో సిద్ధార్థ విద్యార్థుల కు బంగారు పథకాలు

## సిద్ధార్థ విద్యాసంస్థల చైర్మన్ దాసరి శ్రీపాల్ రెడ్డి

చొప్పదండి ప్రభాతవార్త,

రాష్ట్రస్థాయి టైక్వాండో పోటీలలో సిద్ధార్థ పాఠశాల విద్యార్థులు బంగారు పతకాలను సాధించి సిద్ధార్థ విద్యాసంస్థల కీర్తిని చాటాలని సిద్ధార్థ విద్యాసంస్థల చైర్మన్ దాసరి శ్రీపాల్ రెడ్డి తెలిపారు తెలంగాణ రాష్ట్ర స్థాయిలో ఓపెన్ కరేట తైక్వాండో పోటీలలో తమ పాఠశాల విద్యార్థులు పాల్గొని పథకాలను సాధించినట్లు తెలిపారు జి శ్రీ హర్షిత్ టి రామ్ తేజ్ డి అరుష్ రాష్ట్రస్థాయిలో పథకాలను సాధించగా జిల్లా స్థాయిలో జి అభిరామిరెడ్డి ఎం హితిపవర్ జిల్లా స్థాయిలో పథకాలను సాధించారని పేర్కొన్నారు తమ పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు విద్యతోపాటు అన్ని రంగాలలో నాణ్యమైన తర్ఫీదును ఇస్తున్నామని పేర్కొన్నారు ప్రతి విద్యార్థిని జీవితంలో ఎదిగేలా తీర్చిదిద్దడమే సిద్ధార్థ విద్యాసంస్థల లక్ష ్యమని పేర్కొన్నారు ఈ సందర్భంగా రాష్ట్ర జిల్లా స్థాయిలలో పథకాలు సాధించిన విద్యార్థులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు



# జిల్లాస్థాయి సీఎం కప్ పోటీలకు మోడల్ స్కూల్ విద్యార్థుల ఎంపిక

మల్యాల/ ప్రభాతవార్త



సీఎం కప్ క్రీడా పోటీలలో భాగంగా శుక్రవారం చొప్పదండి మండలం రుక్మాపూర్ సైనిక్ స్కూల్లో నియోజకవర్గస్థాయి లో నిర్వహించిన అథ్లెటిక్స్ అండర్ 18 బాలుర షార్ట్ ఫోటో విభాగంలో మల్యాల మండలం నూకపల్లి మోడల్ స్కూల్ కు చెందిన విద్యార్థులు సత్తా చాటారు, పాఠశాలకు చెందిన మూతికేల మనీష్ మొదటి స్థానం, సంఘని విష్ణువర్ధన్ ద్వితీయ స్థానంలో నిలిచి జిల్లా స్థాయి సీఎం కప్ పోటీలకు ఎంపికైనట్లు పి ఈ టీ రమేష్ తెలిపారు, ఈ సందర్భంగా విద్యార్థులను మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ గుమ్మడి ఆదిత్య, అభినందించారు,

# కొండగట్టు ఆలయంలో ముగ్గురు పరిచారికుల నియామకం

మల్యాల /ప్రభాతవార్త

మల్యాల మండలంలోని కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి ఆలయంలో 3 పరి చారిక పోస్టుల నియమాకానికై ఈ నెల 4 న నియామక ప్రక్రియ లో భాగంగా ఎండోమెంట్ కమిషనర్ కార్యాలయంలో నియామక కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన మౌఖిక రాత పరీక్ష కు 8 మంది అభ్యర్థులకు గాను 6 గురు అభ్యర్థులు హాజరు కాగా, అందులో ముగ్గురు అభ్యర్థులను ఎంపిక కమిటీ ఫలితాలు విడుదల చేయగా, ఈ మేరకు ఎంపికైన తిరునగిరి హరికృష్ణ, తిరున హరి గోపి, వకులాభరణం అరుణ్ కుమార్ లకు నియామక పత్రాలను అందజేసినట్లు కొండగట్టు ఆలయ సూపరిండెంట్ హరిహరనాథ్ ఒక ప్రకటనలో తెలిపారు,

# విద్యార్థులకు తెలుగు ప్రతిభా పరీక్షలు

మల్యాల/ ప్రభాతవార్త



ఈనెల 21న అంతర్జాతీయ మాతృ భాషా దినోత్సవం పురస్కరించుకొని మల్యాల మండలంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు శుక్రవారం తెలుగు ప్రతిభ పరీక్షలు నిర్వహించినట్లు మండల విద్యాధికారి జయసింహారావు తెలిపారు, మండల విద్యా వనరుల కేంద్రంలో నిర్వహించిన ఈ పరీక్షలలో మండలంలోని ఉన్నత, ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులు పాల్గొనగా, మాతృభాష అయినటువంటి తెలుగు భాష ప్రాధాన్యత అంశాలపై విద్యార్థులకు పరీక్షలు నిర్వహించగా, ప్రతిభ చాటిన విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ స్థానం స్థానించిన విద్యార్థులను మండల విద్యాధికారి జయసింహారావు అభినందించారు, కాగా విద్యార్థులకు ఈనెల 21న అంతర్జాతీయ విద్య దినోత్సవం సందర్భంగా బహుమతులు అందజేయనున్నట్లు ఆయన తెలిపారు , కార్యక్రమంలో తెలుగు భాష ఉపాధ్యాయులు పాల్గొన్నారు,

# టెన్త్ విద్యార్థులు ఉత్తమ మార్కులు సాధించాలి

మల్యాల/ ప్రభాతవార్త

రాబోయే పరీక్షలలో టెన్త్ విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించే దిశగా ,ఒత్తిడికి గురికాకుండా పట్టుదలతో చదవాలని అంబేద్కర్ సంఘం అధ్యక్షులు పూదూరి గంగా స్వామి అన్నారు, శుక్రవారం మల్యాల మండలంలోని ముత్యంపేట హై స్కూల్ విద్యార్థులకు ముత్యంపేట సర్పంచ్ ఆదిరెడ్డి ,మల్యాల సర్పంచి జయ లతో కలిసి ఎగ్జామ్ ప్యాడ్, పెన్నులు పంపిణీ చేశారు, ఈ సందర్భంగా మాట్లాడుతూ, చదువుకున్న వ్యక్తికి సమాజంలో గుర్తింపు ఉంటుందని, పేదరికంలో చదివి చరిత్రలో నిలిచిపోయిన అంబేద్కర్, జ్యోతిబాపూలే, అబ్దుల్ కలాం వంటి మహనీయుల స్ఫూర్తిగా విద్యార్థులు ఉన్నత స్థానం పొందాలన్నారు, ఉప సర్పంచ్లు ముత్యం రెడ్డి, వినయ్, సంఘం ఉపాధ్యక్షులు నక్క సురేష్, ప్రధాన కార్యదర్శి ముద్దమల్ల స్వామి, మేక లక్ష్మణ్, కంపల్లి శేఖర్ నక్క రాజయ్య, శనిగరపు తిరుపతి, భగత్, బాబయ్య బుజ్జయ్య హరినాథ్, శ్రీనివాస్ అనిల్, విశ్వనాథ్ ,శ్రీకాంత్ ,సృజన్ పాల్గొన్నారు



# జాతరలో భక్తులకు మెరుగైన సౌకర్యాలు, సాఫీ దర్శనం కల్పించాలి

**- ఇన్‌ఛార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**

వేములవాడ, ప్రభాతవార్త:

మహాశివరాత్రి జాతర సందర్భంగా భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా మెరుగైన సౌకర్యాలు, సాఫీగా దర్శనం అయ్యేలా పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని ఇన్‌ఛార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం వేములవాడ శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో జరుగుతున్న జాతర ఏర్పాట్లను ఆమె క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ముందుగా వీఐపీ దర్శనాల కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక ద్వారం, బారికేడింగ్‌ను తనిఖీ చేసి, శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయయ ఈఈ రాజేష్‌కు పలు సూచనలు చేశారు. క్యూలైన్ల వెంబడి నీటి సదుపాయం ఏర్పాట్లను సందర్శించి, భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని మరిన్ని తాగునీటి పాయింట్లు ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు. అనంతరం నూతన బద్ది పోచమ్మ ఆలయ నిర్మాణ ప్రాంతంలోని ఖాళీ స్థలంలో స్వామివారి ప్రసాదం కౌంటర్లను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. కళ్యాణ కట్టను పరిశీలించిన అనంతరం, భక్తుల అవసరార్థం మొబైల్ టాయిలెట్ల సంఖ్యను



మరింత పెంచాలని అధికారులకు దిశా నిర్దేశం చేశారు. మహాశివరాత్రి జాతరను అత్యంత వైభవంగా నిర్వహించాలని, స్వామివారి ఆలయాన్ని పూల అలంకరణతో సుందర ంగా ముస్తాబు చేయాలని ఇన్‌ఛార్జి కలెక్టర్ ఆదేశించారు. పార్కింగ్ స్థలం వద్ద కోడెల టికెట్ కౌంటర్, పందిర్లు, శివార్చన స్టేజీని పరిశీలించి ఆమె, సాంస్కృతిక కార్యక్రమాలను, ముందస్తు ప్రణాళిక ప్రకారం ఘనంగా నిర్వహించాలని చెప్పారు. ఈ పరిశీలన కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, ఆర్డీఓ రాధాబాయి, ఆలయ ఈఈ రాజేష్, డీఈ రఘునందన్, తహశీల్దార్ జయంత్ కుమార్, మున్సిపల్ కమిషనర్ సంపత్ కుమార్ తదితరులున్నారు.

# శ్రీ భీమేశ్వరాలయంలో ముగిసిన హుండీ లెక్కింపు

**- రూ.2.74కోట్ల నగదు ఆదాయం**

వేములవాడ, ప్రభాతవార్త:

శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ శ్రీ భీమేశ్వరాలయంలో గత 13 రోజులకు సంబంధించిన హుండీ లెక్కింపు ప్రక్రియ రెండు రోజుల పాటు అత్యంత పారదర్శకంగా కొనసాగి ముగిసింది. భక్తులు స్వామివారికి సమర్పించుకున్న కానుకల ద్వారా రెండు రోజుల్లో కలిపి మొత్తం 2,74,62,765 రూపాయల నగదు ఆదాయం సమకూరినట్లు ఆలయ అధికారులు వెల్లడించారు. ఇందులో మొదటి రోజు 1,72,76,469 రూపాయలు రాగా, రెండవ రోజు 1,01,86,296 రూపాయల ఆదాయం లభించింది. నగదుతోపాటు భక్తులు భారీగా వెండి, బంగారు ఆభరణాలను మొక్కుల రూపంలో చెల్లించుకున్నారు. రెండు రోజుల్లో కలిపి మొత్తం 118 గ్రాముల 800 మిల్లీ గ్రాముల మిశ్రమ బంగారం, అలాగే 11 కిలోల మిశ్రమ వెండి హుండీల ద్వారా లభించిందని అధికారులు తెలిపారు. ఈ లెక్కింపు



కార్యక్రమం దేవస్థానం కార్యనిర్వహణాధికారి ఎల్.రమాదేవి ప్రత్యక్ష పర్యవేక్షణలో జరిగింది. ఈ కార్యక్రమంలో ఏసీ కార్యాలయ పరిశీలకులు రాజమౌళి, ఏఈఓలు, పర్యవేక్షకులు, ఆలయ అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు. ఎస్పీఎఫ్, హోంగార్డు సిబ్బంది కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయగా, ఆలయ సిబ్బందితోపాటు శ్రీ రాజరాజేశ్వర సేవా సమితి సభ్యులు హుండీ లెక్కింపు సేవలో భాగస్వామ్యులయ్యారు.

# కేటీఆర్ అహంకారానికి వేములవాడ ప్రజలే బుద్ధి చెబుతారు

**- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

వేములవాడ, ప్రభాతవార్త:

కెటిఆర్ మాటలు ఆయన అహంకారానికి, బుర్జువా మనస్తత్వానికి నిదర్శనమని, వాడు వీడు అంటూ సంస్కార హీనంగా మాట్లాడటం ఆయన స్థాయికి తగదని, గత పది సంవత్సరాల కాలంలో వేములవాడను అభివృద్ధి చేయలేకపోయామని ప్రజలకు క్షమాపణ కోరుతారని ఆశిస్తే, అందుకు భిన్నంగా పచ్చి అబద్ధాలతో ప్రజలను మభ్య పెట్టే ప్రయత్నం చేస్తున్నారని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. వేములవాడ మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా పట్టణంలో 9, 10, 15 వార్డుల్లో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ విస్తృతంగా పర్యటించిన, కాంగ్రెస్ అభ్యర్థుల తరుపున ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కెటిఆర్ వేములవాడ పర్యటనలో చేసిన వ్యాఖ్యలపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. కెటిఆర్ కళ్ల ఉండి కూడా అభివృద్ధిని చూడలేకపోతున్నారని, ఆయన రెండో మీటింగ్ జరిగిన 80 ఫీట్ల రోడ్డు వెడల్పు పనులు కానీ, ఆయన సభకు కుడివైపు కనిపిస్తున్న మూడో బ్రిడ్జి పనులు కానీ ఆయన కంటికి ఆనలేదా అని ప్రశ్నించారు. గత ప్రభుత్వ హయాంలో భూసేకరణ నిధులు ఇవ్వక అర్ధాంతరంగా ఆగిపోయిన బ్రిడ్జి



పనులకు తాము రూ.12కోట్లు కేటాయించి పనులు పూర్తి చేస్తున్నామని గుర్తు చేశారు. రాజన్న ఆలయ అభివృద్ధి గురించి మాట్లాడే కెటిఆర్, గత పదేళ్లలో ఒక్క కొత్త ఇటుక కూడా పేర్చలేదని, అటువంటి వ్యక్తి అభివృద్ధి గురించి మాట్లాడటం సిగ్గు చేటని ఎద్దేవ చేశారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి కోట్లతో ఆలయ అభివృద్ధి పనులు చేపడుతోందని, ఇది కెటిఆర్‌కు కుళ్ళు పుట్టిస్తోందని వ్యాఖ్యానించారు. సిరిసిల్ల నేతన్నలకు చర్మం ఒలిచి చెప్పులు కుట్టిస్తానని నమ్మించి మోసం చేసింది కెటిఆరేనని, నేడు తాము రూ.50కోట్లతో యార్న్ డిపో తీసుకు వచ్చి నేతన్నలను ఆదుకుంటున్నామని వివరించారు. మున్సిపల్ ఎన్నికల్లో అభ్యర్థులను గెలిపించి, ఛైర్మన్ పీఠాన్ని కైవసం చేసుకోవడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

# పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలి

ప్రభాత వార్త కోనరావుపేట:

పెండింగ్ లో ఉన్న బిల్లులను వెంటనే విడుదల చేయాలని కోనరావుపేట మండలం ఈజీఎస్ ఉద్యోగులు ఎంపీడీవో. స్నిగ్ధ రెడ్డి కి వినతి పత్రం అందజేశారు. గత రెండు సంవత్సరాల నుండి పెండింగ్లో ఉన్న అడ్మినిస్ట్రేటివ్ బిల్లులను రిపీటెడ్ గా రిక్వెస్ట్ చేసినప్పటికీ అధికారులకు పిఆర్అండ్ ఆర్డీ మంత్రివర్యులు ఆదేశించినప్పటికీ బిల్లుల విడుదలపై ఎలాంటి స్పందన లేదన్నారు. గత ఆర్థిక సంవత్సరం నుంచి ఇప్పటివరకు స్టేషనరీ ,ప్రింటింగ్ మెటీరియల్, క్యాట్రిడ్జ్, 7రిజిస్టర్స్,విద్యుత్ బిల్లు, ఇంటర్నెట్, వాటర్ బిల్లు వంటి అవసరాలకు మా జీతాలనుండే ఖర్చు చేయడంజరుగుతుందని అన్నారు. ఇందులో ఎక్కువగా ఖర్చంతా కంప్యూటర్ ఆపరేటర్ కం అకౌంట్స్ అసిస్టెంట్ భరిస్తున్నారన్నారు. చిన్న జీతాలతో పనిచేస్తూ జీతాలు కూడా సరైన సమయంలో రాక తీవ్రమైన ఆర్థిక సంక్షోభానికి గురవుతున్నామని వాపోయారు.ఈ కార్యక్రమంలో ఏపిఓ శ్రీనివాస్,ఈజీఎస్ఈసీ శేఖర్, టెక్నికల్ అసిస్టెంట్లు తిరుపతి,గణేష్,రాజు, కంప్యూటర్ ఆపరేటర్ అహ్మద్ తదితరులుపాల్గొన్నారు



# వేములవాడ వార్త

## మహిళా సంఘ భవనానికి భూమి పూజ

చందుర్తి ప్రభాతవార్త:



చందుర్తి మండలం సనుగుల గ్రామంలో మహిళా సంఘం( వివో) భవన నిర్మాణానికి గ్రామ సర్పంచి బొడిగె లావణ్య అనిల్ ఎంపీడీవో రాధ తో కలిసి శుక్రవారం భూమి పూజ చేశారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మహిళా సంక్షేమానికి పెద్దపీట వేస్తుందన్నారు, ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే సహకారంతో మహిళా సంఘ భవన నిర్మాణానికి 10 లక్షలు మంజూరు కావడం జరిగిందన్నారు, గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయుటకు ఎమ్మెల్యే సహకారంతో కృషి చేస్తామన్నారు, ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ స్వామి, వార్డు సభ్యులు రామిని సాయి, మధు, మోదిన్, స్వామి, బూర్ల రెడ్డి, మల్లారెడ్డి నాయకులు పృథ్వి, జవ్వాజి నాగరాజు, బొల్లిపల్లి నాగయ్య, చిరంజీవి, రాదారపు రాజు అధికారులు, మహిళా సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## డంపింగ్ యార్డ్‌కు ప్రభుత్వ స్థలాన్ని కేటాయించాలి

**తాహసిల్దార్‌కు పాలకవర్గ సభ్యుల వినతి**

చందుర్తి ప్రభాతవార్త:



చందుర్తి మండల కేంద్రంలో జనావాసాల్లో మధ్యలో ఉన్న డంపింగ్ యార్డును ఊరికి దూరంగా తరలించాలని, ఇందుకు తగిన ప్రభుత్వ స్థలాన్ని కేటాయించాలని చందుర్తి గ్రామ సర్పంచి పులి సత్యం గౌడ్ ఆధ్వర్యంలో పాలకవర్గ సభ్యులు శుక్రవారం తాహసిల్దార్ భూపతికి వినతి పత్రాన్ని అందజేశారు, గ్రామంలో జనావాసాల్లో డంపింగ్ యార్డ్ ఉండటంతో చెత్తను కాల్చే సమయంలో దుర్వాసనతో పాటు పొగ రావడంతో గ్రామ ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఈ డంపింగ్ యార్డును ఊరికి దూరంగా మార్చాలని గ్రామస్తుల కోరిక మేరకు ప్రభుత్వ స్థలాన్ని కేటాయించాలని వినతి పత్రాన్ని అందజేశారు, ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయు ల సమస్యలను పరిష్కరించాలి

చందుర్తి- ప్రభాతవార్త:



ఉపాధ్యాయుల సమ స్యలను పరిష్క రించాలని చందు ర్తి మండల ఎస్సీ.ఎస్టీ ఉపా ధ్యాయ సంఘం బాద్యులు మండల విద్యాధికారికి శుక్ర వారం వినతిపత్రాన్ని అం దజేశారు. మండలంలోని ప్రాథమిక పాఠశాలలలోని పలు సమస్యలైన 2024 మేలో జరిగిన ఎన్నికల ఆర్జిత సెలవులను మజూరి చేయుట, గ్రామపంచాయితీ ఎన్నికల్లో రెండవ శనివారం ఆదివారం విదులలో పాల్గొన్న ఉపాధ్యాయులకు సి.సి.ఎల్స్ మంజూరి చేయాలని ఎఫ్.ఎల్.ఎన్, ఎఫ్.ఎల్.ఎస్ పూర్తి చేయుటలో ఉపాధ్యాయులకు కలుగుతున్న సమస్యలకు పరిష్కరించాలని మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మోరె కూమర్, గంగధర రమేష్ లు వినతి పత్రాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ముఖేష్ కోశాధికారి బండ శంకర్ ఉపాధ్యాయులు కోరెపు శ్రీనివాస్, సంజీవ్ కుమార్, రాకం రవికుమార్,కాపెల్ల నరేష్,మొలిగె శంకరయ్య, ధర్మపురి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## జాప్యం లేకుండా సిఎంపిఎఫ్ సేవలు

రామగిరి ప్రభాతవార్త:

జాప్యం లేకుండా కోల్ మైన్స్ ప్రావిడెంట్ ఫండ్ సేవలను ఉద్యోగులకు అందించేందుకు కృషి చేస్తున్నామని సిఎంపిఎఫ్ రీజినల్ కమిషనర్లు హరిపచౌరి, డా:కె.గోవర్ధన్ అన్నారు.శుక్రవారం జి.ఎం కార్యాలయం నందు సంబంధిత అధికారులు, ఉద్యోగులతో "ప్రయాస్" ఆరవ షెడ్యూల్ లో భాగంగా సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది.ముందుగా కమిషనర్లు ఎన్ సి డబ్ల్యుఎ ఉద్యోగుల రివైజ్డ్ పెన్షన్ పేమెంట్ 69 పిపిఒ ఆర్డర్స్ ను రామగుండం3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్ కు అందజేశారు.ఈ సందర్భంగా సిఎంపిఎఫ్ రీజినల్ కమిషనర్ హరిపచౌరి మాట్లాడుతూ కాగితరహిత సేవలు అందించడమే లక్ష్యంగా సిఎంపిఎఫ్ లావాదేవీలు అన్ని సికేర్స్ పోర్టల్ ద్వారా మాత్రమే జరుగుతున్నాయన్నారు. ఉద్యోగులు ఎలాంటి మధ్యవర్తులు లేకుండా సిఎంపిఎఫ్ సేవలను పారదర్శకంగా పొందవచ్చని తెలిపారు.పెండింగ్ లో ఉన్న సిఎంపిఎఫ్ క్లెయిమ్స్, రివైజ్డ్ పెన్షన్ తదితర అంశాలపై చర్చించారు, ఉద్యోగుల సందేహాలకు సమాధానం ఇచ్చారు.పెన్షన్ సీఎంపిఎఫ్ దరఖాస్తులు పెండింగ్ ఉండకుండా చర్యలు చేపట్టామన్నారు. జీరో పెండింగ్ స్థాయికి తీసుకువచ్చేందుకు ప్రతి ఉద్యోగి కృషి చేయాలనీ అన్నారు.సింగరేణి లోనే కాకుండా, కోల్ ఇండియా స్థాయిలో రామగుండం3 ఏరియా నందు కాంట్రాక్టు ఉద్యోగులకు సిఎంపిఎఫ్ లావాదేవీలు సికేర్స్ పోర్టల్ లో అప్లోడింగ్ చేయుటలో మొదటి స్థానంలో ఉందని అందుకు సహకరించిన అధికారులకు, సిబ్బందినీ అభినందిస్తూ కమిషనర్ జి.యంకు ప్రశంసా పత్రాన్ని



అందజేశారు.తదుపరి రామగుండం3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్ మాట్లాడుతూ ఉద్యోగుల సీఎంపిఎఫ్ వివరాలను చూసే సిబ్బంది సీఎంపిఎఫ్ అధికారులతో సమన్వయం తో పనిచేయాలని, ఉద్యోగుల ఒక్క దరఖాస్తు కూడా పెండింగ్ లేకుండా చూడాలని అందుకు తగిన చర్యలు చేపట్టాలని అన్నారు.అనంతరం ఈ నెల 28న ఉద్యగ విరమణ పొందనున్న సిఎంపిఎఫ్ కమిషనర్ హరిపచౌరి నీ రామగుండం3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్, ఇతర అధికారులు, కార్మిక సంఘాల నాయకులు, అధికారుల సంఘం, ఉద్యోగులు సన్మానించారు. ఉద్యోగ విరమణ అనంతరం వారి శేష జీవితం ఆయురారోగ్యాలతో గడపాలి ఆకాంక్షించారు.కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు యం.రామచంద్ర రెడ్డి, ఎ.రామారావు, అధికారుల సంఘం అధ్యక్షుడు కోల శ్రీనివాస్, ఎస్వోటుజిఎంలు యం.రామ్మోహన్, బండి సత్య నారాయణ, ఫైనాన్స్ డిజియం సి.జె.సురేఖ, సివిల్ డిజియం రాజేంద్ర కుమార్, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, డివై పియం వి.సునీల్ ప్రసాద్, సిఎంపిఎఫ్ సిబ్బంది అనిత, మనోహర్, ప్రదీప్ రెడ్డి, కుమార స్వామి, తో పాటు వివిధ గనుల సంక్షేమ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## చందనాపూర్‌లో ఉచిత పశు వైద్య శిబిరం

రామగిరి ప్రభాతవార్త:




రామగిరి మండలంలోని చందనాపూర్ గ్రామంలో జాతీయ సేవ పథకం లో భాగంగా పీవీ నరసింహారావు పశువైద్య కళాశాల బృందంచే శుక్రవారం ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అజారుద్దీన్ పశు వైద్య కళాశాల బృందం, 97 పశువులకు చికిత్స నిర్వ హించి మందులు అందించారు. ఇందులో 15, గర్భకోష నివారణ చికిత్సకు, ఒక ఆవుకు కాలు ఆపరేషన్, ఒక మేకకు పోస్టుమార్టం, 80 పశువులకు జనరల్ చికిత్స నిర్వహించారు. ఈ కార్యక్రమం లో సర్పంచ్ కొండా మంజుల శ్రీనివాస్, ఉపసర్పంచ్ చీగిరి రజిత రామ్ చందర్ ,పశు వైద్య సిబ్బంది వి ఎల్ ఓ ఎస్ .నారాయణ, గోపాలమిత్రాలు కుంట. కుమార్, అత్తే.మల్లికార్జున్, విజయ్ పాల్గొన్నారు.

## సిరిపురంలో ప్రత్యేక పశు వైద్య శిబిరం

మంథని రూరల్ ప్రభాతవార్త:



మంథని మండలం సిరిపురం గ్రామంలో పీవీ నరసింహారావు తెలంగాణ పశు వైద్య విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో పశు వైద్య శిబిరాన్ని నిర్వహించారు. శుక్రవారం కలెక్టర్, జిల్లా పశు వైద్య పశు సంవర్ధక శాఖ సంయుక్త ఆధ్వర్యంలో జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్)ఏడు రోజుల కార్యక్రమంలో భాగంగా 6 వ రోజు మంథని మండలం సిరిపురం గ్రామంలో ప్రత్యేక పశువైద్య శిబిరం నిర్వహించారు. ఈ ప్రత్యేక పశు వైద్య శిభిరం లో జబ్బు పడిన 483 పశువులకు చికిత్స 182 పశువులకు వ్యాధి నిరోధక టీకాలు గాలికుంటు, ముద్దచర్మవ్యాధి రేబిస్ టీకాలు వేశారు.అలాగే 22 పశువులకు చూడి పరీక్షలు,8 పశువులకు గర్భకోష వ్యాధులకు చికిత్స అందించడం జరిగింది.330 దూడలకు నట్టల నివారణ మందులు 2 పశువులకు శస్త్ర చికిత్సలు నిర్వహించారు. పాడి పశువుల,జీవాల యజమాన్య పద్దతులు,పశుపోషణ , వివిధ రకాల పశు గ్రాసాల పై సాగు పై పాడి రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ కె.విజయ భాస్కర్,హైదరాబాద్ పశు వైద్య కళాశాల ప్రొఫెసర్ డాక్టర్ లత, డాక్టర్ డి.అనుష,డాక్టర్ ఎస్.ప్రత్యూష , మంథని పశు వైద్యాధికారి డాక్టర్ రవి, మేఘా నాయక్ ,పి.జి. యూ.జీ విద్యార్థులు సహాయక సిబ్బంది పాల్గొన్నారు. వారితో పాటు సిరిపురం సర్పంచ్ గోదారి లక్ష్మీ రాయమల్లు,ఉప సర్పంచ్ ఈసంపల్లి నారాయణ ,వెటర్నరీ లైవ్‌స్టాక్ అధికారి బి.హన్మండ్లు,వెంకవ్నాక్సీ నెటర్ అజయ్ గోపాల మిత్రాలు పానుగంటి సంజీవ్ కుమార్, కొండయ్య, రామకృష్ణ, మల్లేష్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికల్లో పోస్టల్ బ్యాలెట్‌ను సద్వినియోగం చేసుకోండి

### అసిస్టెంట్ ఎన్నికల అధికారి మనోహర్

మంథని ప్రభాతవార్త:



మంథని మున్సిపాలిటీ ఓటరు జాబితాలో ఓటు నమోదు కాబడి ఉండి మున్సిపల్ ఎన్నికల విధుల్లో ఉన్న ప్రభుత్వ సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని అసిస్టెంట్ ఎన్నికల అధికారి మున్సిపల్ కమిషనర్ తెలిపారు. ఈ ఓటు హక్కును వినియోగించుకునే వారు ఈ నెల 7, 8 తేదిల్లో అవకాశం కల్పించడం జరుగుతుందనీ ఆయన తెలిపారు. ఈ మేరకు మంథని మున్సిపాలిటీ కార్యాలయములో పోస్టల్ బ్యాలెట్ కొరకు దరఖాస్తు సమర్పించడానికి అలాగే ఓటు హక్కు వినియోగించుకోవడానికి ప్రత్యేక కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఫిబ్రవరి 7, 8 తేదిలలో ఉదయం 10.30 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఈ కేంద్రం పని చేస్తుంది. పోస్టల్ బ్యాలెట్ కొరకు దరఖాస్తు చేసుకునేవారు నిర్ణీత ప్రోఫార్మా లో దరఖాస్తు పూరించి ఓటరు గుర్తింపు కార్డు, ఎంప్లాయి గుర్తింపు కార్డు ఎన్నికల విధుల కేటాయింపు ఉత్తర్వులు జత పరిచి సమర్పించాలన్నారు. కావున ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## గ్రామ అభివృద్ధి కోసం కృషి చేస్తా

### పోతారం సర్పంచ్ ఎడ్ల ఆదిత్య

మంథని రూరల్ ప్రభాతవార్త:



గ్రామ అభివృద్ధి కోసం నిత్యం కృషి చేస్తానని పోతారం గ్రామ సర్పంచ్ ఎడ్ల ఆదిత్య పేర్కొన్నారు. శుక్రవారం మంథని మండలం పోతారం గ్రామంలో నూతన గ్రామపంచాయతీ భవననికి భూమి పూజను సర్పంచ్ ఆదిత్య నిర్వహించారు. తెలంగాణ ఐటి, పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సహకారంతో మంజూరు అయినటువంటి పంచాయతీ భవనానికి భూమి పూజ నిర్వహించడం చాలా ఆనందకరంగా ఉందని ఆయన పేర్కొన్నారు. మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో గ్రామాభివృద్ధికి నిత్యం కృషి చేస్తానని ఆయన తెలిపారు. గ్రామస్తులే నా దేవుళ్ళు, పంచాయతీ అభివృద్ధి నా ముఖ్యమని సర్పంచ్ ఆదిత్య పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ దాసరి వెంకటస్వామి, పాలకవర్గ సభ్యులు దాసరి సతీష్, దాసరి ఈశ్వరి, వీణ , బోగిరి స్రవంతి, కుమార్, ఈసంపల్లి బాపు, బండి లిరిష్, సంతోష్, మహేందర్, నారాయణ, భూపతి, నరేష్, దాసరి రాములు, ముక్తేష్ తదితరులు పాల్గొన్నారు.

# మంథని వార్త

## వాటర్ ట్యాంక్ చుట్టూ భారీగా పెరిగిన తుమ్మల తొలగింపు



**రామగిరి ప్రభాతవార్త:** రామగిరి మండలం రత్నాపూర్ గ్రామంలోని రాంనగర్ ప్రాంతంలో వాటర్ ట్యాంక్ చుట్టూ పెరిగిన తుమ్మల తొలగింపు పనులను శుక్రవారం సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు పరిశీలించారు. 5 లక్షల గ్యాలన్ ల వాటర్ ట్యాంక్ చుట్టూ భారీగా పెరిగిన తుమ్మల పెరిగాయి. దీంతో జెసిబి యంత్రంతో వీటిని తొలగించడం జరిగింది. అదే విధంగా సింగరేణి నర్సరీ నుండి రాంనగర్ వరకు రోడ్డు వెంబడి పెరిగిన తుమ్మలు చెత్తాచెదారం తొలగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్ బత్తిని ప్రశాంత్, సెక్రటరీ గంగుల సంతోష్, స్థానిక నాయకులు బోగే సతీష్, సోమరపు కనకయ్య, సూత్రం నరేష్, సూత్రం శ్రీధర్ పాల్గొన్నారు.

## యువత స్వయం ఉపాధి వైపు దృష్టి సారించాలి

### మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తిరుపతి యాదవ్

రామగిరి ప్రభాతవార్త:



యువత స్వయం ఉపాధి వైపు దృష్టి సారించాలని మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్ అన్నారు. రామగిరి మండల కేంద్రంలోని పన్నూరు గ్రామపంచాయతీ సెంటినరీ కాలనీ మార్కెట్ రోడ్ లో శుక్రవారం హరిహర కేఫ్, టీ పాయింట్ ప్రారంభ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి కొబ్బరికాయ కొట్టి పన్నూరు గ్రామ సర్పంచ్ చిందం మహేష్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా తొట్ల తిరుపతి యాదవ్ మాట్లాడుతూ, చదువుకున్న యువత ప్రభుత్వ ఉద్యోగాల పైన ఆధారపడకుండా స్వయం ఉపాధి వైపు దృష్టి సారించాలని, చదువు కేవలం జ్ఞానం సంపాదించడమే కానీ, ఉద్యోగం కోసం కాదని ప్రతి ఒక చదువుకున్న యువత ఈ విషయం గ్రహించాలని అన్నారు. అదేవిధంగా కొయ్యడ స్వామి యాదవ్ ఏర్పాటుచేసిన ఈ హరిహర కేఫ్ "టీ" పాయింట్ తో పాటు నాణ్యమైన తినుబండారాలు ప్రజలకు అందించాలని ఆయన కోరారు. అనంతరం తొట్ల తిరుపతి యాదవ్ సర్పంచ్ చిందం మహేష్ ను కేఫ్ యజమాని కొయ్యడ స్వామి, కొయ్యడ కొమురయ్య, కురుమాల శ్రావణ్ కుమార్, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలోరామగిరి మండల కాంగ్రెస్ అధ్యక్షులు రొడ్డ బాపన్న, సెంటినరీ కాలనీ టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు కాటం సత్యం, రాజాపూర్ గ్రామ సర్పంచ్ పుల్లెల భాగ్యలక్ష్మి మ్ర కొమురయ్య, రామయ్య పల్లె మాజీ సర్పంచ్ దేవునూరి రజిత శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలి

రామగిరి ప్రభాతవార్త:

విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని ఎంపీడీవో బద్రి శైలజ రాణి, తాసిల్దార్ పర్నాంది సుమన్ , ఎంఈఓ కొమురయ్య అన్నారు. శుక్రవారం రామగిరి మండలం పన్నూరు గ్రామంలో గల కస్తూర్బా బాలికల విద్యాలయాన్ని వారు సందర్శించారు. కిచెన్ రూమ్, స్టాక్ రూమ్ , విద్యార్థులు పడుకునే గదులను, టాయిలెట్ రూమ్ లను పరిశీలించారు. మెనూ ప్రకారం ఉదయం టిఫిన్, సాయంత్రం స్నాక్స్, భోజనం ఏ విధంగా పెడుతున్నా రో విద్యార్థులను అడిగి వారు తెలుసుకున్నారు.

# ఐదేండ్లుగా సమాచారం ఇవ్వని జిల్లా అధికారులు

కమీషన్ ఆదేశాలతో కదిలిన జిల్లా యంత్రాంగం

డిపివో కార్యాలయానికి నోటీసులు జారీ

రెండు రోజుల్లో అర్జీ దారుడు కోరిన సమాచారం ఇవ్వాలని ఆదేశాలు

బుగ్గారం ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయంతో పాటు, జిల్లా పంచాయతీ అధికారి కార్యాలయంలో కూడా సమాచార అధికారులు గత ఐదేండ్ల నుండి అర్జీదారులు కోరిన సమాచారం ఇవ్వడం లేదని అధికారికంగా తేలింది. 2022 మే 17న జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఆర్టీఐ ద్వారా అర్జీదారుడు చుక్క గంగారెడ్డి సమాచారం కోరారు. ఏండ్లు గడిచినా సంబంధిత అధికారులు అట్టి సమాచారం ఇవ్వక పోవడం వలన ఆయన తెలంగాణ రాష్ట్ర సమాచార కమీషన్ ను ఆశ్రయించారు. బాధ్యులైన జిల్లా అధికారులకు సమాచార కమీషన్ నోటీసులు జారీ చేస్తూ గత 2025 అక్టోబర్ 27న హైదరాబాద్ లోని సమాచార కమీషన్ ఎదుట విచారణకు హాజరు కావాలని ఆదేశాలు కూడా జారీ చేశారు. తెలంగాణ రాష్ట్ర సమాచార కమీషన్ ఆదేశాలను సైతం బేఖాతర్ చేస్తూ అట్టి విచారణకు జిల్లా అధికారులు ఎవ్వరు కూడా హాజరు కాలేదు. ఆగ్రహించిన సమాచాకమీషన్ జగిత్యాల జిల్లా కలెక్టరేట్ కు అప్పీల్ కేసు నం. 14352/ఎస్.ఐ.సి. పి.వి.ఎస్.ఆర్. /2022 ద్వారా ఆర్డర్ జారీ చేశారు. షోకాజ్ నోటీసుల ద్వారా అర్జీ దారుడు కోరిన సమాచారం ఇవ్వక పోవడానికి, కమీషన్ ఎదుట విచారణకు హాజరు కాకపోవడానికి గల కారణాలు తెలుపుతూ సంజాయిషీ ఇవ్వాలని అట్టి ఆర్డర్ లో ఆదేశించారు. సమాచార కమీషన్ ఆర్డర్‌తో జగిత్యాల జిల్లా అధికార యంత్రాంగం కదిలొచ్చింది. ఈ మేరకు ఈ నెల 4న జిల్లా పంచాయతీ అధికారి కార్యాలయంలోని ప్రజా సమాచార అధికారికి ఉత్తర్వుల నం. ఎఫ్.2/578/2022 ద్వారా జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి నోటీసులు జారీ చేశారు. రెండు రోజుల్లో అర్జీదారుడు చుక్క గంగారెడ్డి కోరిన సమాచారంను సమర్పించ వలసిందిగా ఆ నోటీసులో ఆదేశించారు. జిల్లా అధికారులు అవినీతికి పాల్పడి, అత్యంత బాధ్యత గల వారి విధులను దుర్వినియోగ పరచి, చట్టాలను, న్యాయ స్థానాల జడ్జిమెంట్ లను సైతం ఉల్లంఘిస్తున్నారని సామాజిక కార్యకర్త, ప్రముఖ ఉద్యమ కారుడు చుక్క గంగారెడ్డి ఆరోపించారు. సమాచార హక్కు చట్టం ద్వారా తాను కోరిన సమాచారంలను 2021 నుండి ఇప్పటి వరకు అధికారులు ఇవ్వడం లేదన్నారు. ఇప్పటికీ వందలాది ఆర్టీఐ దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయని ఆయన ఆరోపించారు. న్యాయ స్థానాలను ఆశ్రయిస్తే తప్పా... ఈ జిల్లా యంత్రాంగం స్పందించడం లేదన్నారు. సాక్షాత్తు జిల్లా అదనపు కలెక్టర్ విచారణ జరిపిన ఆర్టీఐ కేసుల్లో కూడా ఫలితం లభించడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా వ్యాప్తంగా పరిపాలన కొనసాగించాల్సిన కలెక్టరేట్ పరిస్థితే ఇలా ఉంటే.... ఇక మిగతా కార్యాలయాలు, మండల, గ్రామ స్థాయి అధికారుల పని తీరు ఎలా ఉంటుందో ప్రజలకు స్పష్టంగా అర్థం అవుతోందని ఆయన వివరించారు. ఇప్పటికైనా జిల్లా పాలనాధికారులు స్పందించి ఇలాంటి పరిస్థితులు పునరావృతం కాకుండా చూడాలని ఆయన సూచించారు. ఆర్టీఐ దరఖాస్తులకు వెంటనే కోరిన సమాచారం ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని కోరారు. జిల్లా కలెక్టర్ ప్రజా వాణిలో ఇచ్చిన ప్రజా విజ్ఞాపనలకు కూడా మోక్షం కలిగేలా చూడాలన్నారు.

## క్రీడల ద్వారా మానసిక వికాసం

మండల విద్యాధికారిని సీత లక్ష్మి

ధర్మపురి,ప్రభాతవార్త:



విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో సైతం రాణించాలని, క్రీడల ద్వారా మానసిక వికాసం పెరుగుతుందని మండల విద్యాధికారిని సీత లక్ష్మి అన్నారు. ధర్మపురి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో గత మూడు రోజుల నుండి నిర్వహిస్తున్న ధర్మపురి నియోజకవర్గస్థాయి సీఎం కప్ పోటీలు శుక్రవారం ముగిసాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆమె హాజరై ప్రసంగించారు. అలాగే ఇట్టి పోటీల్లోని వివిధ అంశాలలో పాల్గొని ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు బహుమతులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పెండ్యాల మహేందర్, క్రీడల కమిటీ సభ్యురాలు కవిత వివిధ మండలాలకు చెందిన ఫిజికల్ డైరెక్టర్లు, పి ఈ టి లు పాల్గొన్నారు.

## మహిళా సంఘ భవనాలకు భూమి పూజ

గొల్లపల్లి, ప్రభాతవార్త:

గొల్లపల్లి మండల కేంద్రంలో నిర్మించనున్న మహిళా సంఘ భవనాలకు శుక్రవారం స్థానిక సర్పంచ్ నల్ల నీరజ సతీష్ రెడ్డి, ఉప సర్పంచ్ గురిజాల బుచ్చిరెడ్డి భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మండల కేంద్రంలో ఉన్న నాలుగు మహిళా సంఘ భవనాల నిర్మాణానికి ఒక్కో భవనానికి రూ.10 లక్షల చొప్పున ఈజీఎస్ నిధులు మంజూరయ్యాయని తెలిపారు. మహిళలకు స్వయం ఉపాధి, సమావేశాలు, శిక్షణ కార్యక్రమాలకు ఈ భవనాలు ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు సంగం కళ్యాణ్, బీమా గంగ జమున శ్రీనివాస్, గంగాధర అమ్మాయి నరసయ్య, ముస్కు రవళిక శ్రీపాల్ రెడ్డి, ఐతరవేణి మధు, మార్కెట్ డైరెక్టర్ కట్ట లక్ష్మణ్ రావు ,కాంగ్రెస్ పార్టీ నాయకులు రాపల్లి గంగన్న, పంచాయతీ కార్యదర్శి రాజు రెడ్డి, జీపీఓ జవహర్ , ఏపీఎం రవివర్మ, సీసీలు మహేష్, గంగాధర్, శ్రీనివాస్, వివో ఏ లు పొనగంటి పుష్పలత, నేరెళ్ల జమున, సిరికొండ లత, బోడుగాం రాజమణి, గ్రామ మహిళా సంఘం అధ్యక్షురాల్లు గ్రామ ప్రజలు, మహిళా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.



## ఉచిత పశు వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి -సర్పంచులు గౌతమి,గంగారం

గొల్లపల్లి, ప్రభాతవార్త:



మండలంలోని దమ్మన్నపేట, దట్నూర్ గ్రామాలలో పశుసంవర్ధక శాఖ మరియు పశుగణన అభివృద్ధి సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత పశు వైద్య శిబిరాన్ని గ్రామ సర్పంచులు ముదం గౌతమి, బెక్కం గంగారాం ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా పశుగణన అభివృద్ధి సంస్థ సూపర్వైజర్ నరసయ్య మాట్లాడుతూ, రైతులు ప్రభుత్వం అందిస్తున్న ఉచిత పశు వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పాడి రైతులు పశుసంతతి పెంపకానికి పశువులకు గర్భకోశ చికిత్స చేయించుకోవాలని, ఎదుకు రాని పశువులకు తగిన మందులు వినియోగించాలని తెలిపారు. శీతాకాలంలో పశువులు ఎదకు వచ్చే అవకాశముందని, పశువైద్య సిబ్బంది, గోపాల మిత్రులచే కృత్రిమ గర్భధారణ చేయించడం ద్వారా మేలుజాతి దూడలు జన్మిస్తాయని అన్నారు. దూడలకు నట్టల నివారణ మందులు త్రాగించడం వలన అవి ఆరోగ్యంగా పెరుగుతాయని తెలిపారు. శిబిరంలో పశువులకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పశు వైద్యాధికారులు రవీందర్, తిరుపతి, దమ్మన్నపేట, దట్నూర్ ఉపసర్పంచులు మామిడిపల్లి రమేష్, జక్కుల తిరుపతి, పంచాయతీ కార్యదర్శులు బొంగోని వెంకటేష్, బోనగిరి నరేష్, వార్డు సభ్యులు జంగిలి వంశీ, బంగుడపు రాజిరెడ్డి, రవీందర్, మెట్ట అంజయ్య, బోలిశెట్టి రాజిరెడ్డి, గోపాల మిత్రులు శ్రీకాంత్, రవీందర్, రమేష్, నరహరి, పశుపోషకులు, గ్రామస్తులు పాల్గొని శిబిరాన్ని సద్వినియోగం చేసుకున్నారు.

## అంగన్వాడి కేంద్రంలో అక్షరాభ్యాసం-అన్నప్రాసన కార్యక్రమం

గొల్లపల్లి,ప్రభాతవార్త:

మండలం:మండలంలోని దమ్మన్నపేట గ్రామంలోనీ అంగన్వాడి కేంద్రంలో చిన్నారులకు అక్షరాభ్యాసం, అన్నప్రాసన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు ఆకుకూరలు, కూరగాయలు, క్యారెట్, బీట్‌రూట్, కోడిగుడ్లు వంటి పోషకాహార పదార్థాల ప్రాధాన్యతపై, వాటి ద్వారా లభించే ఆరోగ్య ప్రయోజనాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ శ్రీమతి ముదం గౌతమి జానారెడ్డి మాట్లాడుతూ, గర్భిణీలు డాక్టర్ల సూచనల మేరకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. అలాగే అంగన్వాడి కేంద్రం ద్వారా ప్రభుత్వం అందిస్తున్న సేవలను పూర్తిగా వినియోగించుకోవాలని సూచించారు. రక్తహీనతతో బాధపడే గర్భిణీలు, బాలింతలు బాలామృతం, కోడిగుడ్లు వంటి పోషకాహారాన్ని క్రమం తప్పకుండా తీసుకొని ఆరోగ్యాన్ని మెరుగుపర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మామిడిపల్లి శ్రీమతి రమేష్, వార్డు సభ్యులు జంగిలి వంశీ, వి.వో. మహిళా సంఘం అధ్యక్షురాలు మునిగాల సునీత, కార్యదర్శి నులిగొండ గంగాభవాని, లబ్ధిదారులు తల్లులు, పిల్లలు, గర్భిణీలు, బాలింతలు, గ్రామస్తులు, పెద్దలు పాల్గొన్నారు.



# ధర్మపురి వార్త



## మండల స్థాయి తెలుగు ప్రతిభా పరీక్ష పోటీలు

పెగడపల్లి, ప్రభాతవార్త:



మండల కేంద్రంలో శుక్రవారం విద్యార్థులకు మండల స్థాయి తెలుగు ప్రతిభ పోటీ పరీక్షలు నిర్వహించారు. సీనియర్ లో మంచి ప్రతిభ కనబరిచి మొదటి బహుమతి విక్కీ. సుద్ధపెల్లి, రెండో బహుమతి మైతిలి ఐతిపెల్లి, తృతీయ బహుమతి అక్షిత నామాపూర్, జూనియర్స్ లో మొదటి బహుమతి శివ మద్దులపల్లి, రెండవ బహుమతిరిషి ఆరవెల్లి, తృతీయ బహుమతి అక్షర పెగడపల్లి పాఠశాల విద్యార్థులు బహుమతులు, ప్రశంస పత్రాలు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి సులోచన, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీ కార్యాలయంలో పోస్టల్ బ్యాలెట్ కేంద్రం

ధర్మపురి,ప్రభాతవార్త:

మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా ధర్మపురి మున్సిపాలిటీ కార్యాలయంలో ఈనెల 8న పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు శుక్రవారం ఒక ప్రకటన తెలిపారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే ఉద్యోగులందరూ ఉదయం 10. గం నుండి సాయంత్రం 5 గం.వరకు పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కమిషనర్ సూచించారు. పోస్టల్ బ్యాలెట్ కోసం అప్లికేషన్ ఫారం 12 తో పాటు ఎన్నికల డ్యూటీ ఆర్డర్ కాపీ, ఎపిక్ కార్డ ను వెంట తీసుకొని రావాలని ప్రకటనలో ఆయన పేర్కొన్నారు.

## కోర్టు విధులు బహిష్కరించిన న్యాయవాదులు

ధర్మపురి,ప్రభాతవార్త:



చేవెళ్లలోని బార్ అసోసియేషన్ సభ్యురాలైన న్యాయవాది స్వప్నపై దాడి చేసి, హత్యకు పాల్పడిన సంఘటనకు నిరసనగా ధర్మపురి బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం న్యాయవాదులు తమ విధులను బహిష్కరించారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షులు వినోద్ కుమార్ మాట్లాడుతూ హత్యకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని, ఫాస్ట్ ట్రాక్ కోర్టులో కేసు విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. న్యాయవాదుల రక్షణ చట్టం తీసుకురావాలని న్యాయవాదులు కొన్ని సంవత్సరాల నుండి పోరాటం చేస్తున్నప్పటికీ ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ కుమార్, న్యాయవాదులు సత్యనారాయణ రెడ్డి, నిరంజన్, రాజేష్, జితేందర్ రెడ్డి, ఇంద్రకరణ్, శరత్, ఊర్మిళ, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

# ఐదవ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి హవా

### -అభివృద్ధి సంక్షేమం కోసం పాటుపడుతా
### -5వ వార్డు అభ్యర్థి ముస్కుల సహేందర్ రెడ్డి

**మంథని ప్రభాతవార్త:**

ముస్సిపల్ ఎన్నికల్లో భాగంగా 5 వ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలో ఉన్న న్యాయవాది విద్యావేత్త ముస్కుల సహేందర్ రెడ్డి ప్రచారంలో అందరి కన్నా ముందున్నాడు. ఈ వార్డు పరిధిలోని కూచ్ రాజ్ పల్లి, శ్రీరాంనగర్ , గొల్లగూడెం లో కాంగ్రెస్ పార్టీ ప్రచారం జోరుగా సాగుతుంది. ఇక్కడ ప్రజలు కాంగ్రెస్ పార్టీకి అండగా నిలుస్తున్నారు. శుక్రవారం వార్డు పరిధిలోని పలు ప్రాంతాల్లో కాంగ్రెస్ అభ్యర్థి ముస్కుల సహేందర్ రెడ్డి తన ప్రచారాన్ని నిర్వహించారు. వార్డు పరిధిలోని మహిళలు, రైతులు, ఓటర్లు స్వచ్ఛందంగా తరలివచ్చి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సహేందర్ రెడ్డి కోసం ప్రచారం నిర్వహించడం విశేషం. రైతు కుటుంబం నుండి వచ్చిన సహేందర్ రెడ్డికి వార్డు పరిధిలోని రైతులు కాంగ్రెస్ పార్టీ కోసం సహేందర్ రెడ్డి గెలుపు కోసం ప్రచారంలో భాగస్వాములు అవుతున్నారు. అదేవిధంగా సహేందర్ రెడ్డి సోదరుడు కిసాన్ సెల్ జిల్లా చైర్మన్ ముస్కుల సురేందర్ రెడ్డి ఈ ప్రాంత రైతులతో మంచి సంబంధాలు ఉండటం తో రైతులు సైతం సహేందర్ రెడ్డి గెలుపు కోసం నడుం బిగించారు. అదేవిధంగా 5వ వార్డు పరిధిలోని ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారు. ఇలాంటి కుటుంబం నుండి ఐదవ వార్డ్ లో కాంగ్రెస్ అభ్యర్థిగా మంత్రి శ్రీధర్ బాబు ఆశీస్సులతో పోటీ చేస్తున్న సహేందర్ రెడ్డి విజయం కేవలం నామ మాత్రమే అని వార్డు ప్రజలు



అంటున్నారు. చదువుకున్న వ్యక్తిగా, న్యాయవాదిగా ఉండటమే కాకుండా మంత్రి శ్రీధర్ బాబుకు అత్యంత సన్నిహితులుగా ఉన్న సహేందర్ రెడ్డిని గెలిపించు కుంటే తమ ప్రాంతం త్వరితగతిన అభివృద్ధి చెందుతుందని వార్డు ప్రజలు భావిస్తున్నారు. ఈ సందర్భంగా సహేందర్ రెడ్డి మాట్లాడుతూ మంత్రి శ్రీధర్ బాబు అండ దండలతో 5 వ వార్డు లోని అన్ని ప్రాంతాలను అభివృద్ధిలో ముందుంచే విధంగా తాను పనిచేస్తానని అదేవిధంగా ఈ ప్రాంతంలోని నిరుద్యోగులకు ఉపాధి కల్పించేందుకు మంత్రి శ్రీధర్ బాబు ద్వారా ప్రయత్నం చేస్తానని ఆయన అన్నారు. ఈ ఎన్నికలలో తనను ఆదరించి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని ఆయన కోరారు. ఆయన వెంట మాజీ కౌన్సిలర్ నక్క నాగేంద్ర శంకర్, అంబటి సత్యనారాయణ మాదేశి పద్మ , మోహన్ యాదవ్, జానీ ,నాగవెల్లి మహేష్, ఉప్పులపాటి జానీ ,కామని రమేష్, అంబటి సాయి కిరణ్, మిట్టపల్లి కిషోర్, దూడపాక రాజశేఖర్, మంథని సమ్మయ్య, గోరంట్ల సుధాకర్ పెరుకల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## గెలుపు బాటలో ఓడ్నాల శ్రీనివాస్

### -11వ వార్డులో కాంగ్రెస్ పార్టీ ఇంటింటి ప్రచారం

**మంథని ప్రభాతవార్త:**



ముస్సిపల్ ఎన్నికల్లో భాగంగా మంథని పట్టణంలోని 11వ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి ఓడ్నాల శ్రీనివాస్ ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ గెలుపు బాటలో ముందు ఉన్నారు. ప్రత్యర్థి అభ్యర్థుల కన్నా ప్రచారములో దూసుకుపోతున్నాడు . అదేవిధంగా వార్డు పరిధిలో ఇంటింటి ప్రచారం చేస్తూ ఓటర్లకు చేరువ అవుతున్నారు. 11వార్డు ప్రధానంగా వ్యాపార కూడలి కావడంతో ఇక్కడ కాంగ్రెస్ అభ్యర్థి శ్రీనివాస్ ను గెలిపించుకుంటే నే వార్డు అన్ని విధాలుగా అభివృద్ధి సాధిస్తుందని ఈ ప్రాంత ప్రజలు నమ్ముతున్నారు.

అన్ని వర్గాల వారు శ్రీనివాస్ వెంట ఉంటూ ప్రచారంలో మేము సైతం అంటూ ముందుకు సాగుతున్నారు. వార్డు పరిధిలోని అన్ని వర్గాల వారితో కుటుంబ సభ్యుడిగా ఉంటున్న శ్రీనివాస్ గెలుపు కోసం ఎవరికి వారే స్వచ్ఛందంగా ప్రచారాన్ని నిర్వహించటం విశేషం. మంథని సర్పంచ్ గా అనేక అభివృద్ధి పనులు చేపట్టిన శ్రీనివాస్ నిత్యం ప్రజల మధ్యలో ఉంటూ ప్రజల సమస్యలు పరిష్కారం కోసం పాటుపడుతూ మంత్రి శ్రీధర్ బాబు ద్వారా అనేక అభివృద్ధి పనులు వార్డు పరిధిలో నిర్వహించారు. దీనిలో భాగంగా శుక్రవారం 11వ వార్డు పరిధిలోని గాంధీ చౌక్ , మార్కెట్ ఏరియా, సత్యసాయి నగర్ తో పాటు వార్డు పరిధిలోని పలు వీధుల్లో ప్రచారాన్ని నిర్వహించారు. ఈ ప్రచారంలో అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు. ప్రత్యర్థి అభ్యర్థుల కన్నా ప్రచారంలో ముందున్న ఓడ్నాల శ్రీనివాస్ గెలుపు ఇక్కడ సునాయాసంగా మారింది. ఈ సందర్భంగా ఓడ్నాల శ్రీనివాస్ మాట్లాడుతూ మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో 11వ వార్డును అత్యంత సుందరంగా అభివృద్ధిలో ముందుకు తీసుకెళ్తానని వార్డు ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరించే విధంగా చూస్తానని ఆయన అన్నారు. రానున్న రోజుల్లో 11వ వార్డు పట్టణంలో అందంగా తీర్చిదిద్దే విధంగా ప్రణాళికలను తయారు చేసినట్లు ఆయన తెలిపారు. కాంగ్రెస్ పార్టీకి అండగా ఉండి తనను గెలిపించాలని ఆయన కోరారు. ప్రచారంలో అందరికన్నా ముందున్న కాంగ్రెస్ అభ్యర్థి శ్రీనివాస్ 11వ వార్డులో గెలుపు బాటలో ముందున్నారని వార్డు ప్రజలు భావిస్తున్నారు. ఆయన వెంట ప్రచారంలో వార్డు పరిధిలోని మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## విజయం దిశగా ఇనుముల విజేత

### -7వ వార్డులో స్వతంత్ర అభ్యర్థి హవా

**మంథని ప్రభాతవార్త:**

మంథని ముస్సిపల్ పరిధిలోని ఏడవ వార్డులో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఇనుముల విజేత సత్యనారాయణ విజయం బాటలో ముందున్నారు. విజేత సత్యనారాయణ గెలుపు కోసం వార్డు ప్రజలు ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్నారు. నమ్ముకున్న వారికి అండగా ఉండటానికి ఎంత వరకైనా పోరాడుతాడని వార్డు ప్రజలు ఇనుముల విజేత సత్యనారాయణ ను గెలిపించు కోవడానికి సిద్ధంగా ఉన్నారు. స్వతంత్ర అభ్యర్థిగా ఏసి గుర్తు పైన పోటీ చేస్తున్న ఇనుముల విజేత సత్యనారాయణ కు వార్డు పరిధిలోని విశ్వబ్రాహ్మణ వీధి, భగత్ నగర్ , దొంతుల వాడ, దిల్ కుషి నగర్, రజక వాడ, నాయి బ్రాహ్మణ వీధి, మహాలక్ష్మి దేవాలయం వీధి, ఉస్మాన్పుర వీధి తో పాటు వార్డ్ పరిధిలోని అన్ని ప్రాంతాల ప్రజలు స్వచ్ఛందంగా మద్దతు తెలుపుతూ ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్నారు. ఇప్పటికే వార్డు పరిధిలో ప్రతి ఓటర్ ను కలసి ఇనుముల విజేత సత్యనారాయణ ఓటును అభ్యర్థించారు. అదే విధంగా కాంగ్రెస్ పార్టీ తనకు చేసిన అన్యాయాన్ని వివరిస్తున్నారు. ఏడవ వార్డు లో ఇతర పార్టీల కన్నా స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఇనుముల విజేత సత్యనారాయణ ప్రచారం లో ముందున్నారు. వార్డు ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ వారి కష్టసుఖాల్లో పాలు పంచుకుంటూ గత పది సంవత్సరాల నుండి వార్డు లోని ప్రజలకు భరోసాగా నిలిచిన ఇనుముల సత్యనారా యణకు ఈ ఎన్నికల సమయంలో మేము భరోసాగా ఉండి గెలిపించు కుంటామని వార్డు ప్రజలు ధీమా ఇస్తున్నారు. ఈ వార్డులో స్వతంత్ర అభ్యర్థి ఇనుముల విజేత సత్యనారాయణ గెలుపు నామ మాత్రమేనని ఈ వార్డు ప్రజలు బహిరంగంగా చెబుతున్నారు. కాగా శుక్రవారం 7వ వార్డులో ప్రచారం నిర్వహించిన ఇనుముల విజేత సత్యనారాయణ కు వార్డు లోని ప్రజలు బ్రహ్మరథం పట్టారు. ఈ సందర్భంగా స్వతంత్ర అభ్యర్థి ఇనుముల విజేత సత్యనారాయణ మాట్లాడుతూ ఏడవ వార్డు ప్రజలకు తన కుటుంబం ఎల్లప్పుడూ అందుబాటు లో ఉండి వారికి ఏ సమస్య వచ్చినా దగ్గరుండి పరిష్కారం చేస్తానని తనకు కష్ట కాలంలో అండగా ఉండాలని ఆమె కోరారు. ఈ సందర్భంగా వార్డు ప్రజలు, ముఖ్యంగా మహిళలు ఇనుముల విజేత సత్యనారాయణను ఆప్యాయత తో ఆదరిస్తున్నారు. ఏడవ వార్డు నుండి పోటీ చేస్తున్న ఇనుముల విజేత సత్యనారాయణ తమ కుటుంబ సభ్యులుగా భావించి వారికి అండగా ఉండి గెలిపించు కుంటామని వార్డు ప్రజలు బహిరంగంగా అంటున్నారు. దీనితో ఏడవ వార్డులో స్వతంత్ర అభ్యర్థి గెలుపు ఖాయంగా భావిస్తున్నారు. ప్రచారంలో వార్డు పరిధిలోని మహిళలు ఓటర్లు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## అండగా ఎమ్మెల్యే.. తోడుగా వార్డు జనం

### -5వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి గుజ్జుల కుమార్ విజయకేతనం ఖాయం

**పెద్దపల్లి, ప్రభాతవార్త:**



పెద్దపల్లి మున్సిపల్ ఎన్నికల ప్రచార పర్వంలో 5వ వార్డు రాజకీయ ముఖచిత్రం స్పష్టంగా కనిపిస్తోంది. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా బరిలో ఉన్న గుజ్జుల కుమార్, స్థానిక ఎమ్మెల్యే విజ్జన్న పరిపూర్ణ ఆశీస్సులతో, వార్డు ప్రజల అపూర్వ మద్దతుతో విజయ తీరాలకు చేరువవుతున్నారు. అభివృద్ధిని కాంక్షించే వ్యక్తిగా, ప్రజల కష్టాల్లో తోడుండే నాయకుడిగా కుమార్‌కు ఉన్న ఇమేజ్ ఇప్పుడు వార్డులో ఒక ప్రభంజనాన్ని సృష్టిస్తోంది. వార్డులోని ప్రతి వీధిలోనూ, ప్రతి గడపలోనూ గుజ్జుల కుమార్‌కు లభిస్తున్న ఆదరణ చూస్తుంటే ప్రత్యర్థులు రేసులో వెనుకబడినట్లు కనిపిస్తోంది. ఎమ్మెల్యే విజ్జన్న సహకారంతో భవిష్యత్తులో వార్డును మరింత అభివృద్ధి చేస్తాననే కుమార్ భరోసా ఓటర్లలో బలమైన నమ్మకాన్ని నింపింది. సుమారు 3 కోట్ల 85 లక్షల రూపాయలతో చేపట్టిన సి.సి. రోడ్లు, డ్రైనేజీ పనులే ఆయన చిత్తశుద్ధికి నిదర్శనమని వార్డు ప్రజలు చర్చించుకుంటున్నారు.ప్రచారంలో భాగంగా కుమార్‌కు మహిళలు మంగళ హారతులతో స్వాగతం పలుకుతుండటం, వృద్ధులు ఆశీర్వదించడం విశేషం. "మా సమస్యలు తెలిసిన వ్యక్తి, మా వార్డు బిడ్డ కుమార్ గెలవడమే మాకు కావాలి" అని స్థానికులు ముక్తకంఠంతో చాటుతున్నారు. ఫిబ్రవరి 11న జరిగే పోలింగ్‌లో సీరియల్ నెంబర్ 1 లోని 'చేతి గుర్తు'పై ఓటు వేసి, భారీ మెజారిటీతో కుమార్‌ను గెలిపించేందుకు వార్డు ప్రజలు మానసికంగా సిద్ధమైపోయారు. ఎమ్మెల్యే అండ, ప్రజల తోడు వెరసి గుజ్జుల కుమార్ విజయకేతనం ఎగురవేయడం ఇప్పుడు కేవలం లాంఛనమేనని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

## మంథని మున్సిపాలిటీలో కాంగ్రెస్ అభ్యర్థుల విజయ ఖాయం

### -కాంగ్రెస్ పార్టీ అబ్జర్వర్ ఆదిత్య

**మంథని ప్రభాతవార్త ;**



మంథని ముస్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులందరూ అత్యధిక మెజార్టీ తో విజయం సాధిస్తారని కాంగ్రెస్ పార్టీ అబ్జర్వర్ ఆదిత్య అన్నారు. శుక్రవారం మంథని పట్టణంలోని పలు వార్డులో కాంగ్రెస్ అభ్యర్థుల ప్రచారంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఐటీ మంత్రి శ్రీధర్ బాబు నియోజకవర్గ కేంద్రంలో ని ముస్సిపాలిటీ ని అత్యధిక మెజార్టీతో అభ్యర్థులందరూ విజయం సాధించి ఇక్కడ కాంగ్రెస్ జెండా ఎగిరేయడానికి సిద్ధంగా ఉన్నారని ఆమె అన్నారు. అన్ని వార్డుల్లో కాంగ్రెస్ పార్టీ ప్రచారం జోరుగా సాగుతుందని పేర్కొన్నారు. మంథని ముస్సిపాలిటీ పైన కాంగ్రెస్ జెండా ఎగురవేస్తే ఈ ప్రాంతం మరింత అభివృద్ధి చెందుతుందని ప్రభుత్వం నుండి అత్యధిక నిధులను మంత్రి శ్రీధర్ బాబు ద్వారా తీసుకురావడానికి వీలుంటుందని అన్నారు. ఆమె వెంట మాజీ ముస్సిపల్ చైర్మన్ పెండ్రు సురేష్ రెడ్డి, కిసాన్ సెల్ జిల్లా చైర్మన్ ముస్కుల సురేందర్ రెడ్డి, ఐదవ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి ముస్కుల సహేందర్ రెడ్డి తో పాటు పలువురు పాల్గొన్నారు.

## స్వేచ్ఛగా ఓటింగ్ లో మైక్రో అబ్జర్వర్ల పాత్ర కీలకం

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :



స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా ఓటింగ్ జరగడంలో మైక్రో అబ్జర్వర్ల పాత్ర కీలకమని జిల్లా ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ పేర్కొన్నారు. మైక్రో అబ్జర్వర్ల శిక్షణ కార్యక్రమాన్ని శుక్రవారం జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో నిర్వహించగా, ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్, ఎన్నికల సాధారణ పరిశీలకులు డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మైక్రో అబ్జర్వర్లు పోలింగ్ కు ముందురోజు, పోలింగ్ రోజు పోలింగ్ కేంద్రాన్ని నిశితంగా పరిశీలించాలని, ఎన్నికలు జరిగిన తీరును పర్యవేక్షి ంచి, అట్టి నివేదికను ఎన్నికల సాధారణ పరిశీలకులకు సమర్పించాల్సి ఉంటుందని తెలిపారు.మైక్రో అబ్జర్వర్లకు కేటాయించిన పోలింగ్ కేంద్రంలోని పోలింగ్ సరళిని, ప్రతి అంశాన్ని నిశితంగా పరిశీలించాలని, వారి విధులను పటిష్టంగా నిర్వహిస్తునే పోలింగ్ టీంతో స్నేహపూర్వకంగా వ్యవహరించాలని సూచించారు.!!!పోలింగ్ ప్రక్రియ సజావుగా సాగుతోందా లేదా, ఎక్కడైనా ఏమైనా సమస్యలు ఉన్నాయా, ఎన్నికల నియమావళి అమలు, తదితర విషయాలను సూక్ష్మ ంగా పరిశీలించాలని ఆదేశించారు. ఎవరైనా నిబంధనలను అతిక్రమిస్తే!! సాధారణ పరిశీలకుల దృష్టికి వెంటనే తీసుకురావాలని సూచించారు.ఈ సమావేశంలో నోడల్ అధికారి మల్లికార్జున రావు, ట్రైనర్ మహేందర్ రెడ్డి, మైక్రో అబ్జర్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ ఆపరేటర్ల విధుల బహిష్కరణ



ఇల్లంతకుంట, ప్రభాతవార్త

మండల మరియు గ్రామ పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్ల గౌరవ వేతనం కోసం శుక్రవారం తాత్కాలికంగా విధుల బహిష్కరణ చేశారు.స్థానిక ఎంపీడీవో మరియు మండల పంచాయతీ అధికారికి వినతి పత్రం అందించారు.ఈ కార్యక్రమంలోపంచాయతీ ఆపరేటర్లు ధనుజ్ కుమార్,రమేష్, నరేష్,చంద్రశేఖర్,రాజు ఉన్నారు.

## ట్రై సైకిల్ అందజేత..

తంగళ్ళపల్లి,ప్రభాతవార్త.



.తంగలపల్లి మండలం ఇందిరమ్మ కాలనీ గ్రామ పంచాయతీ పరిధిలోని కెసిఆర్ నగర్ కు చెందిన హుస్సేన్ అనే వ్యక్తికి సర్పంచ్ గడ్డం రచన చోటు ట్రై సైకిల్ ను శుక్రవారం అందజేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ రచన మాట్లాడుతూ హుస్సేన్ అనారోగ్య పరిస్థితిని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్,సిరిసిల్ల నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మహేందర్ రెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు టోని ల దృష్టికి తీసుకెళ్లగా జిల్లా కలెక్టర్ ఆదేశాలతో దివ్యంగుల అధికారి లక్ష్మీ ్రాజాం ట్రై సైకిల్ మంజూరు ఇవ్వగా అందివ్వడం జరిగిందన్నారు.ఈ ట్రై సైకిల్ మంజూరు కు కృషి చేసిన కాంగ్రెస్ పార్టీ పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ గడ్డం రచన చోటు,వార్డ్ మెంబర్ కొండ భరత్,గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంపెల్లి శ్యామ్,సంకరి శ్రీనివాస్,శ్రీపతి రవి, జంగిటి అంజి,డాక్టర్ నాగ్నాథ్, ముషం శంకర్,బళ్ళు రామచంద్రం,గోలి వేణు, శ్రీనివాస్,కొండ రాజు,పొన్నం కనకయ్య లు తదితరులు పాల్గొన్నారు..

## ఇంటర్ పరీక్షలకు ఏర్పాట్లు చేయాలి

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :

ఈ నెల 25వ తేదీ నుంచి వచ్చే నెల (మార్చి) 16వ తేదీ వరకు ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల నిర్వహణ కోసం ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని సంబంధిత అధికారులను ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణపై శుక్రవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఛాంబర్ లో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, అదనపు ఎస్పీ చంద్రయ్యతో కలిసి సంబంధిత శాఖల అధికారులతో సమన్వయ సమావేశం ఇంచార్జి కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ ఇంటర్ ఫస్ట్ ఇయర్ నుంచి 4046 మంది, సెకండ్ ఇయర్ నుంచి4060 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నారని తెలిపారు.పరీక్షలు ఉదయం 09.00 గంటల నుంచి 12.00 గంటల వరకు నిర్వహిస్తారని వెల్లడించారు. విద్యార్థుల హాల్ టికెట్లు సిద్ధం అవుతున్నాయని వివరించారు. ప్రశ్నపత్రాలను పరీక్షా కేంద్రాలకు తరలించే సమయంలో పోలీసులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలన్నారు. గుర్తింపు పొందిన వారిని తప్ప ఎవరినీ అనుమతించరాదని ఆదేశించారు. అన్ని పరీక్షా కేంద్రాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని



సూచించారు.వేసవి దృష్ట్యా వైద్య శాఖ అధికారులు పరీక్ష కేంద్రాల్లో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలన్నారు. ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని సూచించారు. ఫ్లయింగ్, సిట్టింగ్ స్క్వాడ్ లను నియమించాలని అధికారులను ఆదేశించారు. మహిళా పోలీస్ సిబ్బందికి డ్యూటీ కేటాయించాలని సూచించారు. కేంద్రాల్లో పరీక్ష రాసే వారికి అన్ని వసతులు కల్పించాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి శరత్ కుమార్, కలెక్టరేట్ పర్యవేక్షకులు వేణు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## స్వేచ్ఛాయుత, నిష్పక్షపాత ఎన్నికల కోసం సిరిసిల్ల పట్టణ కేంద్రంలో ఫ్లాగ్ మార్చ్

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :

మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు శుక్రవారం సిరిసిల్ల పట్టణ కేంద్రంలో జిల్లా పోలీస్ బలగాలతో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజల్లో భద్రతా భావాన్ని పెంపొందించడానికి ఫ్లాగ్ మార్చ్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు.ఎన్నికల కమిషన్ సూచించిన మార్గదర్శకాల ప్రకారం స్వేచ్ఛాయుతంగా ప్రజలు ఓటు హక్కును వినియోగించుకునే విధంగా ఎన్నికలు నిర్వహిస్తామన్నారు.ప్రతి ఒక్కరు ఎన్నికల ప్రవర్తన నియమావళి తప్పక పాటించాలని,ఎన్నికల నియమావళి ఉల్లంఘించిన వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు.సిరిసిల్ల,వేములవాడ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా పటిష్ట పోలీస్ బందోబస్త్ ఏర్పాటు చేయడం జరుగుతుందని,ఎవరైనా చట్ట విరుద్ధంగా



ప్రవర్తించిన,గొడవలు సృష్టించాలని చూసిన వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు.ఓటర్లను ప్రలోభాలకు గురి చేసే విధంగా అక్రమ మద్యం, డబ్బు, ఇతర వస్తువులు రవాణా చేస్తే పోలీస్ వారికి సమాచారం అందించాలన్నారు.ఫ్లాగ్ మార్చ్ లో సిరిసిల్ల డిఎస్పీ నాగేంద్రచారి, ఇన్స్పెక్టర్ లు కృష్ణ, శ్రీనివాస్, ఆర్.ఐ సురేష్, ఎస్.ఐ లు శ్రీకాంత్,ఉపేంద్రచారి,రాజు,దిలీప్, రాహుల్ రెడ్డి, లక్ష్మణ్, వినీతా రెడ్డి, జునైద్,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి పూర్వ విద్యార్థుల సాయం

ఇల్లంతకుంట, ప్రభాతవార్త



మండలములోనిరేపాక గ్రామానికి చెందిన జి.శ్యామల భర్త ఇటీవల మరణించగా 2007 బ్యాచుకు చెందిన 10 వ తరగతి పూర్వ విద్యార్థులు శుక్రవారం ఆర్థిక సాయం చేశారు.శ్యామలకు పూర్వ విద్యార్థి స్నేహితులు 25 వేల 300రూపాయల నగదు అందించారు.ఈ కార్యక్రమంలోపూర్వ విద్యార్థులు అర్చన,సీను,తిరుపతి, స్వరూప,శేఖర్,జాగిరి రమేష్,రామ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సంఘ భవనానికి భూమి పూజ.

తంగళ్ళపల్లి ప్రభాతవార్త.



.తంగళ్ళపల్లి మండలం నరసింహుల పల్లె గ్రామంలో మహిళా సంఘ భవనానికి సర్పంచ్ శరణ్య లింగారెడ్డి,కాంగ్రెస్ మండల అధ్యక్షుడు టోనీ లు భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళల అభివృద్ధి కోసం సంఘ భవనం మంజూరు చేయడం జరిగిందని అన్నారు.మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చెక్కపల్లి శరణ్యా లింగారెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు టోనీ,కాంగ్రెస్ యూత్ జిల్లా ఉపాధ్యక్షుడు మునిగేల రాజు,స్థానిక నాయకులు మల్లేశం యాదవ్,జనార్దన్ రెడ్డి,వార్డ్ మెంబర్లు, మహిళలు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు..

## కేటీఆర్ ని నిలదీసిన బాబాజీ కాలనీవాసులు



సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :

మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో సిరిసిల్ల పరిధిలోని పెద్దూరు బాబాజీ కాలనీలో మాజీ మంత్రి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కు చేదు అనుభవం ఎదురైంది.మెడికల్ కాలేజ్ కోసం తమ భూములను తీసుకొని , ఇంతవరకు న్యాయం చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కేటీఆర్ కు సొంత ఇలాకలో అభివృద్ధి జరగలేదని, భూములు తీసుకొని న్యాయం జరగలేదని కాల నీవాసులు కేటీఆర్ ను నిలదీశారు. మున్సిపల్ లో విలీనమైన గ్రామాన్ని ఎంతో అభివృద్ధి చేస్తామని పనులు చేయలేదని ప్రశ్నించారు. భూ నిర్వాసితులకు న్యాయం చేస్తానని కలెక్టర్ తో మాట్లాడుతానని హామీ ఇచ్చారు. మీ అనుచరులతోనే మాకు అన్యాయం జరుగుతుందన్నారు.

## కాంగ్రెస్ మోసానికి మున్సిపల్ ఎన్నికల్లో బుద్ధి చెప్పండి

సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త :

ఎన్నికల ప్రచారంలో భాగంగా భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయడం అంటే వారి ప్రజా వ్యతిరేక విధానాలకు, ఆరు గ్యారంటీల అమలులో వైఫల్యానికి, మరియు వారు చేసిన 420 వాగ్దానాల మోసానికి మద్దతు ఇవ్వడమేనని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ తన మొండి వైఖరిని వీడాలంటే, ప్రజలందరూ కారు గుర్తుకు ఓటు వేసి ఆ పార్టీకి తగిన బుద్ధి చెప్పాలని ఆయన పిలుపునిచ్చారు. మైనార్టీలు, ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు బడ్జెట్లో భారీ కేటాయింపులు చేస్తామని చెప్పి ఒక్క రూపాయి కూడా విడుదల చేయలేదని విమర్శించారు. కాంగ్రెస్ ఇచ్చే కొద్దిపాటి డబ్బులకు లోబడకుండా, మన సొంత పార్టీ అయిన భారత రాష్ట్ర సమితిని భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## పోస్టల్ బ్యాలెట్ ను ఉద్యోగులు వినియోగించుకోవాలి

జిల్లా ఎన్నికల అధికారి , జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జిల్లాలోని ఐదు మునిసిపాలిటీ లకి సంబంధించి 2వ సాధారణ మునిసిపల్ ఎన్నికలు-2026 నేపథ్యంలో, ఈనెల 11 న ఎన్నికలు నిర్వహించనున్నట్లు తెలియజేయడమైనది.ఈ ఎన్నికల నిర్వహణ నిమిత్తం ఎన్నికల విధులు నిర్వర్తిస్తున్న ఐదు మున్సిపాలిటీల పరిధిలోని ఉద్యోగులకు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వినియోగించుకునే అవకాశం కల్పించబడినది.అందుకు సంబంధించితేదీ: 08.02.2026 ఆదివారం రోజుఉదయం 10.30 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు సంబంధిత 5 మున్సిపాలిటీల పరిధిలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్ నందు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును వినియోగించుకోవచ్చని తెలియజేయడమైనది.పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకునే ఉద్యోగులు తప్పనిసరిగాతమకు సంబంధించిన డ్యూటీ ఉత్తర్వుల ప్రతిని,గుర్తింపు కార్డు (ఐ డి కార్డు)తో పాటు హాజరుకావలసి ఉంటుందని తెలియజేయడమైనది.ఈ అవకాశాన్ని అర్హులైన ఉద్యోగులందరూ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి మరియు జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ తెలిపారు

## ఎన్నికల నిబంధన ప్రతి ఒక్కరూ పాటించాలి

మున్సిపల్ ఎన్నికల వ్యయ పరిశీలకులు డి. శ్రీనివాస్



**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త;**ఎన్నికల నిబంధన ప్రతి ఒక్కరు పాటించాలని మున్సిపల్ ఎన్నికల వ్యయ పరిశీలకులు డి. శ్రీనివాస్ పేర్కొన్నారు.మున్సిపల్ ఎన్నికల వ్యయ పరిశీలకులు డి. శ్రీనివాస్ శుక్రవారం జగిత్యాల పట్టణంలో విస్తృతంగా పర్యటించారు.ఈ సందర్భంగా పట్టణంలోని 1, 2, 26 వార్డులు మరియు ఇతర ప్రాంతాలను ఆయన పరిశీలించారు. విద్యుత్ స్తంభాలపై ఏర్పాటు చేసిఅనధికార ప్రచార పోస్టర్లు, ఫ్లెక్సీ లనుతక్షణమే తొలగించాలని ఆదేశించారు.పబ్లిక్ ప్రాపర్టీపై ఉన్న ప్రచార సామగ్రినిమునిసిపల్ సిబ్బందితో తొలగింపజేశారు. పబ్లిక్ స్థలాల్లో ఎన్నికల నియమావళికివ్యతిరేకంగా ఉన్న ప్రచారాలను గుర్తించారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి కఠినంగా అమలు చేయాలని సూచించారు. ప్రచార ఖర్చులపై నిరంతర పర్యవేక్షచేయాలని సంబంధిత అధికారులకు తెలిపారు. పర్యవేక్షణ బృందాలు సమన్వయంతో పనిచేయాలని సూచనలు చేశారు. ఎన్నికల సమయంలో నిబంధనలుఅందరూ తప్పనిసరిగా పాటించాలని అన్నారు.

## శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ నూతన కమిటీ ఎన్నిక

జూలపల్లి,ప్రభాతవార్త:




జూలపల్లి మండల కేంద్రంలో శుక్రవారం శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో గ్రామ ప్రజలు హాజరై ఆలయ కమిటీ ఎన్నికలు నిర్వహించుట కొరకు చర్చించి నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది.ఈ కమిటీ కాలపరిమితి నేటి నుండి రెండు సంవత్సరాలు తీర్మానించనైనది.ఈ క్రింద సూచించిన వారిని ప్రజలందరూ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఆలయ నిర్వహణ, అభివృద్ధి కోసం ఎన్నుకోబడిన గౌరవ అధ్యక్షులు: నల్ల మనోహర్ రెడ్డి,కొంజర్ల వెంకటయ్య,జి. రఘువీర్ సింగ్,పాతకుల అనూష, లోక లింగారెడ్డి,అధ్యక్షులు: పొట్టాల మల్లేశం,ఉపాధ్యక్షులు: లెక్కల వజ్రారెడ్డి,దేవసాని శంకరయ్య,ప్రధాన కార్యదర్శి: వంగపెల్లి వెంకటరమణ, సహాయ కార్యదర్శి: నేరువట్ల మల్లయ్య, గుమ్మడి రాజిరెడ్డి,ముక్కెర వెంకటేష్,కార్యనిర్వహణ కార్యదర్శి: మడ్లపెల్లి శ్రీనివాస్,అందే శివప్రసాద్,ఆవుల ఐలయ్య,చింతమల్ల వీరయ్య, కోశాధికారి: బెజ్జంకి రమేష్, ప్రచార కార్యదర్శి: పాతకుల అనిల్ కుమార్,బండి రాజయ్య,బండి స్వామి వీరిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

## తెలంగాణలో తొలి తెలుగు టాలెంట్ టెస్ట్

కొడిమ్యాల, మల్యాల, పెగడపల్లి మండలాల్లో వినూత్న ప్రయోగం

కొడిమ్యాల, ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లా పరిధిలోని కొడిమ్యాల, మల్యాల, పెగడపల్లి మండలాల్లో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల కోసం తెలంగాణలో తొలిసారిగా తెలుగు టాలెంట్ టెస్ట్‌ను విజయవంతంగా నిర్వహించారు. ఈ పరీక్షకు ఆరు నుండి పదవ తరగతి వరకు చదువుతున్న ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు హాజరయ్యారు. మండల వనరుల కేంద్రాల్లో పరీక్షలను నిర్వహించి విద్యార్థుల తెలుగు భాషా నైపుణ్యాలను అంచనా వేశారు. తెలంగాణ రాష్ట్రంలోనే తొలిసారిగా ఈ విధమైన ప్రత్యేక తెలుగు టాలెంట్ టెస్ట్ నిర్వహించడాన్ని మండల విద్యాధికారులు అభినందించారు. అన్ని సబ్జెక్టుల మాదిరిగానే భాషా ప్రతిభను గుర్తించేందుకు ఈ పరీక్ష ఎంతో ఉపయోగపడుతుందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ఆర్‌పి శేషగిరి, డాక్టర్ గంగాధర్ రూపకల్పన చేయగా, జిల్లా విద్యాధికారి కే. రాము అనుమతి ఇవ్వడంతో కార్యక్రమం కార్యరూపం దాల్చింది. భాష ఉపాధ్యాయుల సహకారంతో శుక్రవారం పరీక్షలు విజయవంతంగా పూర్తయ్యాయి. ఫిబ్రవరి 21 మాతృభాషా దినోత్సవం సందర్భంగా కాంప్లెక్స్ స్థాయి తెలుగు టాలెంట్ టెస్ట్ నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు విద్యాధికారుల చేత బహుమతులు ప్రదానం చేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమానికి సహకరించిన ఉపాధ్యాయులు, మండల విద్యాధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ముత్యంపేట గంగాధర్, శేషగిరి, జనార్ధనచారి, హమీదుల్లాహ్ ఖాన్, నరేష్, మంజు భార్గవి, పద్మావతి, అనిత తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జగిత్యాల నియోజకవర్గ సీఎం కప్ పోటీలు

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:



జగిత్యాల నియోజకవర్గ స్థాయి సీ ఎం కప్ బాలుర పోటీల ను క్రీడల ఇంచార్జీ చంద్రకళ శుక్రవారం ప్రారంభించారు.ఈ పోటీల విజేతలు కబడ్డీ ప్రథమ బీర్పూర్ మండలము, ద్వితీయ రాయికల్ మున్సిపల్, ఖో ఖో ప్రథమ జగిత్యాల మున్సిపల్, ద్వితీయ రాయికల్ రూరల్,వాలీ బాల్ ప్రథమ రాయికల్ రూరల్,ద్వితీయ, జగిత్యాల రూరల్ మండలం గెలుపొందారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల అర్బన్ ఎం పి డి ఓ విజయ లక్ష్మీ .పీడీ లు శ్రీనివాస్, క్రిష్ణ ప్రసాద్, అజయ్, కోటేశ్వర రావు,మల్లేశ్వరి, జమున వెంకట లక్ష్మీ,వేణు, రమేష్, సుజాత,రాజగోపాల్, గంగాధర్ లు పాల్గొన్నారు.

## సజావుగా ఎన్నికల నిర్వహణకు పోలింగ్ సిబ్బంది కృషి చేయాలి

కమిషనర్ ఆకుల వెంకటేష్

**పెద్దపల్లి, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ 2వ సాధారణ ఎన్నికల సందర్భంగా మున్సిపల్ కార్యాలయంలో పోలింగ్ అధికారులు, సహాయ పోలింగ్ అధికారులకు ముమ్మర శిక్షణ నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్, సహాయ ఎన్నికల అధికారి ఆకుల వెంకటేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్ కృష్ణ రెడ్డి శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎన్నికల నిబంధనల ప్రకారం గుర్తింపు కార్డు ఉన్న అభ్యర్థులను, ఏజెంట్లను మాత్రమే లోపలికి అనుమతించాలని సూచించారు. ఓటు వేయడానికి వచ్చే వారు ఓటర్ స్లిప్పుతో పాటు ఏదైనా ఇతర గుర్తింపు కార్డు తప్పనిసరిగా తేవాలని, ఒకవేళ స్లిప్ లేకున్నా ఎపిక్ నంబర్ ద్వారా ఓటు వేసే అవకాశం ఉందని స్పష్టం చేస్తూ, పోలింగ్ సామాగ్రి వినియోగంపై అవగాహన కల్పించారు. అనంతరం కమిషనర్ ఆకుల వెంకటేష్ మాట్లాడుతూ, గత 20 రోజులుగా రిటర్నింగ్ అధికారుల సమన్వయంతో ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు.

## ఎన్నికల నియమావళి ఉల్లంఘనలపై కఠినంగా వ్యవహరించాలి

జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

మున్సిపల్ ఎన్నికలు శాంతియుత వాతావరణం లో నిర్వహించేందుకు అవసరమైన అన్ని రకాల భద్రతా ఏర్పాట్లను చేయడం జరుగుతుందని జిల్లా ఎస్పి అశోక్ కుమార్ తెలిపారు.మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో తీసుకోవలసిన భద్రతా చర్యలపై డీఎస్పీలు, ఇన్‌స్పెక్టర్లు, మున్సిపల్ ఎన్నికలు ఉన్న పోలీస్ స్టేషన్‌లకు చెందిన ఎస్.ఐ లతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.ఈ సమావేశంలో ఎన్నికల నిర్వహణలో పోలీస్ శాఖ పాత్ర, ఎన్నికల ప్రవర్తన నియమావళి కఠిన అమలు, పోలింగ్ కేంద్రాల వద్ద చేపట్టవలసిన భద్రతా ఏర్పాట్లు, క్రిటికల్ మరియు సున్నిత ప్రాంతాల పర్యవేక్షణ, పోలింగ్ రోజు తీసుకోవలసిన ముందస్తు భద్రతా చర్యలు, అలాగే ఓట్ల లెక్కింపు జరిగే కౌంటింగ్ కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన భద్రత వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు. ఈ సమావేశంలో డీఎస్పీలు వెంకటరమణ, రఘు చందర్, రాములు, ఇన్‌స్పెక్టర్లు ఆరిఫ్ అలీ ఖాన్, అనిల్ కుమార్, సురేష్, కరుణాకర్, రామ్ నరసింహా రెడ్డి, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్లు సైదులు, వేణు, అలాగే ఎస్.ఐలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ గర్ల్స్ హై స్కూల్ విద్యార్థుల బ్యాంక్ సందర్శన

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:



పట్టణంలోని ప్రభుత్వ గర్ల్ హైస్కూల్ విద్యార్థులు శుక్రవారం స్థానిక స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అశోక్ నగర్ బ్రాంచ్ ను సందర్శించి బ్యాంకింగ్ కార్యకలాపాలను తెలుసుకున్నారు ఈ సందర్భంగా బ్యాంకు సీనియర్ అసోసియేట్ ఏ గంగాధర్ గారు విద్యార్థులకు ఆర్థిక అక్షరాస్యత సేవింగ్ డిపాజిట్లు బ్యాంక్ అకౌంట్ ఓపెనింగ్ నగదు తీసుకోనుట లోన్ల మంజూరి మరియు బ్యాంకులో జరిగే వివిధ రకాల సేవలను విద్యార్థులకు వివరించారు. సందర్భంగా పాఠశాల విద్యార్థులను బ్యాంకు మేనేజర్ అభినందించి విద్యార్థులకు నోటుబుక్కులు పెన్నులు ఆపిల్ పండ్లు అందజేశారు ఈ కార్యక్రమంలో ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు బోనగిరి దేవయ్య . శ్రీనివాస రెడ్డి. కరుణాకర్ సత్యనారాయణ. అనిత తదితరులు పాల్గొన్నారు.

## జాబితాపూర్ గౌడ సంఘం అధ్యక్షుడిగా మునిందర్ గౌడ్ ఏకగ్రీవ ఎన్నిక

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:

జగిత్యాల మండలం రూరల్ జాబితాపూర్ గ్రామ గౌడ సంఘం నూతన కార్యవర్గాన్ని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.గ్రామ గౌడ సంఘం భవనంలో కుల బాంధవులందరూ సమావేశమై, సంఘం బలోపేతం, కులస్తుల సంక్షేమం కోసం కట్టుబడి ఉండే నూతన బాధ్యులను ఎంపిక చేశారు.సంఘం అధ్యక్షుడిగా అనుపురపు మునిందర్ గౌడ్,ఉపాధ్యక్షుడిగా బొమ్మకంటి తిరుపతి గౌడ్,కారోబార్‌గా ఏగోలపు నరేష్ గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.కార్యవర్గ సభ్యులుగా బత్తిని లచ్చన్న గౌడ్,తాండ్ర జలంధర్ గౌడ్,కందుల శేఖర్ గౌడ్,జాగిరి చంద్రశేఖర్ గౌడ్, బొమ్మకంటి చంద్రశేఖర్ గౌడ్,గర్వందుల వంశీ గౌడ్,బుర్ర రాజ్ కుమార్ గౌడ్,బొమ్మకంటి లక్షీ ్మనారాయణ గౌడ్ బాధ్యతలు చేపట్టారు.ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు మునిందర్ గౌడ్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన కుల బాంధవులందరికీ కృతజ్ఞతలు తెలిపారు.సంఘం అభివృద్ధికి,గీత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామ గౌడ కులస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు.



## ఐదు తరాలు.. ఒకే కుటుంబం

- మనసులను తాకిన దృశ్యం

గోదావరిఖని, ప్రభాతవార్త:



గోదావరిఖని పట్టణం అడ్డగుంటపల్లి గ్రామానికి చెందిన కోడూరు మదునమ్మ కుటుంబంలో ఐదు తరాలు ఒకే చోట కలసి కనిపించడం అరుదైనదే కాక హృదయాలను తాకే దృశ్యంగా మారింది. జీవిత ప్రయాణంలో ఎన్నో కష్టసుఖాలను చూసిన మదునమ్మ, తన కూతురు రాజేశ్వరి, మనవరాలు తిరుమల, మునిమనవరాలు సుప్రియతో పాటు ఐదో తరం ముని మనవరాలైన చిన్నారి అలంక్రితను ఒకేసారి చూసి ఆనందంతో ఉప్పొంగిపోయారు. తరం నుంచి తరానికి అందిన ప్రేమ, త్యాగాలు, కుటుంబ విలువలు ఈ దృశ్యంలో స్పష్టంగా కనిపించాయి. పెద్దమ్మ అనుభవాలు కుటుంబానికి మార్గదర్శకంగా నిలిచాయని గ్రామస్తులు చెబుతున్నారు. చిన్నారి అలంక్రిత చిరునవ్వులో రేపటి ఆశలు ప్రతిబింబించగా, మదునమ్మ కళ్లలో తృప్తి, సంతృప్తి స్పష్టంగా కనిపించాయి. నేటి కాలంలో బంధాలు సడలిపోతున్న తరుణంలో, ఐదు తరాల అనుబంధం సమాజానికి స్ఫూర్తినిచ్చే సందేశంగా నిలిచిందని స్థానికులు భావోద్వేగంగా పేర్కొన్నారు.

## మున్సిపల్ ఎన్నికల కోసం హెల్ప్ డెస్క్ ఏర్పాటు

గోదావరిఖని ,ప్రభాతవార్త:

రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో సేవలుమున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో ప్రత్యేక హెల్ప్ డెస్క్‌ను ఏర్పాటు చేసినట్లు కమిషనర్ తెలిపారు. ఎన్నికలకు సంబంధించి మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలు, ఎన్నికల ప్రక్రియపై సందేహాలు, సమాచారం కోసం ఈ హెల్ప్ డెస్క్ ద్వారా సేవలు అందించనున్నట్లు వెల్లడించారు. ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యే వరకు ఈ హెల్ప్ డెస్క్ పనిచేస్తుందని, ప్రజలు మరియు అభ్యర్థులు అవసరమైన సమాచారం కోసం 9603666444, 9392483959, 1800 425 7062 నంబర్లను సంప్రదించాలని సూచించారు. మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి ఎలాంటి అయోమయం లేకుండా పారదర్శకంగా ఎన్నికల నిర్వహణకు ఈ హెల్ప్ డెస్క్ ఉపయోగపడుతుందని అధికారులు తెలిపారు. అర్హులైన ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నగర పాలక సంస్థ కోరింది.

## ఎన్నికల విధుల్లో ఉన్న సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ అవకాశం

ఫిబ్రవరి 7, 8 తేదీల్లో ప్రత్యేక కేంద్రంలో ఓటు హక్కు వినియోగం

గోదావరిఖని ,ప్రభాత వార్త:

రామగుండం నగర పాలక సంస్థ పరిధిలో ఓటరుగా నమోదై, మున్సిపల్ ఎన్నికల విధుల్లో పాల్గొంటున్న ప్రభుత్వ సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం కల్పించారు. ఈ మేరకు ఈ నెల 7, 8 తేదీల్లో ప్రత్యేక కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు నగర పాలక సంస్థ కమిషనర్ తెలిపారు. ఎన్‌టీపీసీ, టిటిఎస్‌లోని ఎంప్లాయి డెవలప్మెంట్ సెంటర్ మిలీనియం హాల్‌లో ఈ పోస్టల్ బ్యాలెట్ కేంద్రం పనిచేయనుంది. ఉదయం 10.30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు సిబ్బంది తమ దరఖాస్తులను సమర్పించి, ఓటు హక్కు వినియోగించుకోవచ్చని తెలిపారు. పోస్టల్ బ్యాలెట్‌కు దరఖాస్తు చేసుకునే వారు నిర్ణీత ప్రొఫార్మాలో దరఖాస్తు పూరించి, ఓటరు గుర్తింపు కార్డు, ఉద్యోగి గుర్తింపు కార్డు, ఎన్నికల విధుల కేటాయింపు ఉత్తర్వుల ప్రతులను జతచేసి సమర్పించాల్సి ఉంటుందని అధికారులు స్పష్టం చేశారు. ఎన్నికల విధుల్లో ఉన్న అర్హులైన సిబ్బంది ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నగర పాలక సంస్థ కోరింది.

## బిఆర్ఎస్‌లోకి చేరిన కాంగ్రెస్ నాయకుడు

పరకాల ఫిబ్రవరి 6 (ప్రభాత వార్త)

పరకాల మున్సిపాలిటీ ఎన్నికల వేళ కాంగ్రెస్ పార్టీకి మరో ఎదురుదెబ్బ తగిలింది. పరకాల మున్సిపాలిటీ 18వ వార్డుకు చెందిన కాంగ్రెస్ నాయకుడు ఒంటేరు బాబు కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి, పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డిసమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా చల్లా ధర్మారెడ్డి ఒంటేరు బాబు కు గులాబీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం ధర్మారెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్ పాలనలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ పథకాలపై నమ్మకంతోనే తాను బిఆర్ఎస్‌లో చేరినట్లు ఒంటేరు బాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పట్టణ నాయకులు, వార్డు నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక బహిరంగ వేలం

ఫిబ్రవరి 9న రామగుండం

తహశీల్దార్ కార్యాలయంలో నిర్వహణ

గోదావరిఖని, ప్రభాతవార్త:

అనుమతులు లేకుండా అక్రమంగా నిల్వ ఉంచిన ఇసుకను అధికారులు సీజ్ చేసి, ప్రభుత్వ నిబంధనల మేరకు బహిరంగ వేలం వేయనున్నారు. ఎన్‌టీపీసీ పోలీస్ ఇన్‌స్పెక్టర్, మండల గిర్దావర్‌లు సంయుక్తంగా నవంబర్ 22, జనవరి 24 తేదీల్లో పంచనామా నిర్వహించి ఇసుకను స్వాధీనం చేసుకున్నారు. సీజ్ చేసిన ఇసుక పరిమాణాన్ని గనులు-భూగర్భ శాఖ మైనింగ్ ఇన్‌స్పెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించి అంచనా వేశారు. ఎన్‌టీపీసీ ఆవరణలో రెండు చోట్ల, రామగుండం తహశీల్దార్ కార్యాలయ ఆవరణలో మరో చోట నిల్వ ఉన్న ఇసుక కలిపి మొత్తం 69 ట్రాక్టర్ ట్రిప్పుల మేర ఉన్నట్లు నివేదికలో పేర్కొన్నారు. ఇసుక విలువ నిర్ణయానికి సంబంధించి గనులు-భూగర్భ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ సూచనల మేరకు క్యూబిక్ మీటర్‌కు రూ.560 చొప్పున ధర, అదనంగా సీనరేజీ ఫీజు రూ.40, డీఎంఎఫ్‌టీ సీనరేజీ 30 శాతం, ఎస్ఎంఈటీ సీనరేజీ 2 శాతం, ఆదాయపు పన్ను తదితర ప్రభుత్వ నిబంధనలు వర్తింపజేయనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ మేరకు సీజ్ చేసిన ఇసుకను ఫిబ్రవరి 9న ఉదయం 11 గంటలకు రామగుండం తహశీల్దార్ కార్యాలయంలో బహిరంగ వేలం ద్వారా విక్రయించనున్నారు. వేలంలో పాల్గొనదలచిన వారు రూ.5,000 ధరావత్తు చెల్లించి, ఆధార్ కార్డు జిరాక్స్‌తో హాజరు కావాలని సూచించారు. వేలం దక్కని వారికి ధరావత్తు మొత్తాన్ని తిరిగి చెల్లిస్తారు. అత్యధిక ధర పలికిన వారికి ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇసుకను స్వాధీనం చేయనున్నారు. వేలం ముగిసిన 24 గంటల్లోపు మొత్తం చెల్లించి ఇసుకను తీసుకెళ్లాల్సి ఉంటుంది. వేలానికి ముందు ఇసుకను పరిశీలించుకునే అవకాశం కల్పిస్తామని, బహిరంగ వేలంపై తుది నిర్ణయం వేలం నిర్వహించే అధికారికే ఉంటుందని తహశీల్దార్ తెలిపారు.

## పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలి

తపస్ రాష్ట్ర అధ్యక్షులు ఒడ్నాల రాజశేఖర్

పెద్దపల్లి, ప్రభాతవార్త:




ఉపాధ్యాయులు, ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని, దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న అన్ని రకాల బిల్లులను వెంటనే విడుదల చేయడంతో పాటు కొత్త పీఆర్సీని ప్రకటించాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్) రాష్ట్ర అధ్యక్షులు ఒడ్నాల రాజశేఖర్ డిమాండ్ చేశారు. పెద్దపల్లి పట్టణంలోని సరస్వతి శిశు మందిర్‌లో జిల్లా అధ్యక్షులు ముస్కుల సునీల్ రెడ్డి అధ్యక్షతన జరిగిన తపస్ జిల్లా కార్యనిర్వాహక వర్గ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. సీపీఎస్ బకాయిలను గ్రీన్ ఛానల్ ద్వారా ఒకే నెలలో పూర్తిగా చెల్లించాలని, కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జాతీయ విద్యా విధానం 2020ను రాష్ట్రంలో వెంటనే అమలు చేయాలని ఆయన కోరారు. ప్రభుత్వం ఈ డిమాండ్లను నిరక్ష్యం చేస్తే రాష్ట్రవ్యాప్త ఉద్యమానికి సిద్ధమవుతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో పెద్దపల్లి జిల్లా నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా గౌరవ అధ్యక్షులుగా విజయేందర్ రెడ్డి, కోశాధికారిగా బి. వెంకటేశ్వర్లు, అసోసియేట్ అధ్యక్షులుగా సతీష్ బాబు, వెంకట్ రెడ్డి, కటకం ప్రకాష్, పుష్పలత, ఉపాధ్యక్షులుగా రఘోత్తం రెడ్డి, జితేందర్, వెంకటేశ్వర్లు, రాజు, ముద్దసాని సతీష్ కుమార్, పవన్, సుమిత్ర, అంజమ్మ ఎన్నికయ్యారు. జిల్లా కార్యదర్శులుగా వెంకటేశ్వర్ రెడ్డి, నరేష్ రెడ్డి, ఐలయ్య, ఉమాశంకర్, వంశీకృష్ణ, శశిధర్, సురేందర్, స్రవంతి బాధ్యతలు స్వీకరించగా, వివిధ విభాగాల కన్వీనర్లుగా మంజులత, శ్రీదేవి, రాజేందర్ రెడ్డి, నాగరాజు, సదానందం, రజిత, శైలజ, రాజేశ్వర్ రెడ్డి తదితరులు ఎన్నికయ్యారు. ముఖ్య అతిథిగా హాజరైన తపస్ రాష్ట్ర సహాధ్యక్షులు బండి రమేష్ నూతన కార్యవర్గంతో ప్రమాణ స్వీకారం చేయించగా, జిల్లా శాఖ క్యాలెండర్‌ను రాష్ట్ర అధ్యక్షులు ఆవిష్కరించారు. ఇదే వేదికపై వివిధ సంఘాల నుండి సుమారు 200 మంది ఉపాధ్యాయులు తపస్ సంఘంలో చేరగా, వారికి రాజశేఖర్ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గుండవేని జగన్, రాష్ట్ర బాధ్యులు ఎలిగం కనకయ్య, దుగ్యాల శ్రీనివాసరావు, రాజేశ్వరరావు, జైపాల్ రెడ్డి, వివిధ మండలాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## మార్చి నాటికి మరో 500 ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త: పెద్దపల్లి జిల్లాలో ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణాన్ని పెంచడమే లక్ష్యంగా యంత్రాంగం వేగంగా అడుగులు వేస్తోంది. మార్చి 2026 నాటికి జిల్లాలో అదనంగా మరో 500 ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు పూర్తి కావాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అధికారులను ఆదేశించారు. శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో ఆయిల్ పామ్ సాగు పురోగతిపై ఆయన సమీక్ష నిర్వహించారుఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో జిల్లాలో ఇప్పటికే 525 ఎకరాల్లో నూతనంగా సాగు ప్రారంభమైందని, మిగిలిన లక్ష్యాన్ని నిర్ణీత గడువులోగా చేరుకోవాలని సూచించారు. 10 ఎకరాలకు పైబడి భూమి ఉన్న రైతులపై ప్రత్యేక దృష్టి సారించి, వారిని ఈ పంట వైపు ప్రోత్సహించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ప్రతి వ్యవసాయ విస్తరణ అధికారి, ఉద్యాన విస్తరణ అధికారి, ఆయిల్ పామ్ ఫీల్డ్ ఆఫీసర్లు తమకు కేటాయించిన లక్ష్యాలను బాధ్యతాయుతంగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ముఖ్యంగా ఆయిల్ పామ్ మొక్కలు నాటిన తర్వాత డ్రిప్ వ్యవస్థ ఏర్పాటులో జాప్యం జరగకూడదని, యుద్ధ ప్రాతిపదికన డ్రిప్ సౌకర్యం కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు. రైతుల నుంచి మొక్కలు మరియు డ్రిప్ పరికరాల కోసం ముందస్తుగా డీడీలు తీసుకోవాలని, సాగు వల్ల కలిగే ఆర్థిక లాభాలపై రైతులకు అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. ప్లాంటేషన్ మరియు డ్రిప్ ఏర్పాటు ప్రక్రియలు సమాంతరంగా వేగంగా జరగాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో జిల్లా ఉద్యానవన శాఖ అధికారి జగన్మోహన్ రెడ్డి, హార్టికల్చర్ అధికారి మహేష్ మరియు ఇతర అధికారులున్నారు.

## మరిమడ్లలో బస్సు షెల్టర్ లేక ప్రయాణికుల ఇక్కట్లు

-ఎండ-వానల్లో తాత్కాలిక ఏర్పాట్లతో

బస్సు కోసం ఎదురుచూపులు

ప్రభాతవార్త కోనరావుపేట:

కొనరావుపేట మండలం మరిమడ్ల గ్రామంలో బస్సు షెల్టర్ లేకపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. జిల్లా మారుమూల గ్రామంగా ఉన్న మరిమడ్ల నుంచి నిజామాబాద్ జిల్లాకు నిత్యం బస్సు రాకపోకలు కొనసాగుతున్నాయి. అలాగే రెండు మండలాల నుంచి వచ్చే ప్రయాణికులు ఈ బస్టాండ్ ఆవరణను వినియోగిస్తున్నారు. బస్సు షెల్టర్ లేకపోవడంతో ప్రయాణికులే తాత్కాలికంగా షీట్లు, ప్లాస్టిక్ కవర్లతో ఆశ్రయం ఏర్పాటుచేసుకుని ఎండలో, వానలో బస్సు కోసం వేచి చూస్తున్నారు. ముఖ్యంగా వృద్ధులు, మహిళలు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని గ్రామస్తులు వాపోతున్నారు. పాలకులు మారినా, ప్రభుత్వాలు మారినా మరిమడ్ల గ్రామానికి బస్సు షెల్టర్ ఏర్పాటు కాలేదని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కనీస మౌలిక సదుపాయం కల్పించడంలో సంబంధిత అధికారులు నిరక్ష్యం వహిస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వెంటనే బస్సు షెల్టర్ లేదా శాశ్వత బస్టాండ్‌ను నిర్మించాలని గ్రామస్తులు, మండల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.



